తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 10+2 వెల : 6.50





సోమవారం కూచ్‌బేహార్ జిల్లాలో పర్యటించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# రాష్ట్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే

>> నాన్ని బిజెపి ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని విమర్శించారు.2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రత్యేక హోదా తేవాలని ధర్నాలు నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు 31 మంది ఎంపీలు ఉన్నా కూడా కేంద్రం మెడలు వంచి ప్రతే ్యక హోదా సాధించలేక పోయారని, ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు,జగన్‌మోహన్‌రెడ్డి ఒకటే విధానాన్ని పాటించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఎక్కడ అని ప్రశ్నలు సంధించారు.కర్నూలు న్యాయ రాజధానిని చేస్తానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని చంద్రబాబు,జగన్ ఇద్దరు కూడా ప్రధాన మంత్రి మోడీ దగ్గర రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారని అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన నీటి ప్రాజెక్టుల మినహా ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు గాని,జగన్‌మోహన్‌రెడ్డి గాని తేలేదని రాష్ట్రంలో కల్తీ మద్యంతో అత ్యధిక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్య మని కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలవరం, ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని కాబట్టి రానున్న ఈ 70 రోజులు ప్రతి కార్యకర్త కూడా ఒక యుద్ధ సైనికుడిగా పనిచేయాలని భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదేనని కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడుతాయని దీని కోసం ప్రతిఒక్క కార్యకర్త శయశక్తుల కృషి చేయాలని వైఎస్ షర్మిల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవిపి రామచంద్ర రావు, గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలి,కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబురావు,నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్,పలువురు ముఖ్య కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజకీయాలు చేస్తారా?

>> ర్తిలో టిడిపి సానుభూతిపరులైన మత్స్యకారులను వైఎస్సార్సీలో చేరాలి లేదా రూ.2లక్షలు కప్పం కట్టాలని ఎస్ఐ శ్రీహరి వేధించటంతో బెస్తసోదరుడు దుర్గారావు బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు.. వైఎస్సార్సీ నేతలకు తొత్తుగా మారి దుర్గారావుపై తప్పుడు కేసు బనాయించటమే కాకుండా పార్టీ మారాలని వత్తిడి చేయటం, ఆత్మహత్యకు పురిగొల్పడం యావత్ పోలీసుశాఖకే మాయనిమచ్చ అని పేర్కొన్నారు.. ఖాకీ దుస్తులు వేసుకుని వైఎస్సార్సీ నేతలకు ఊడిగం చేయటం దారుణమన్నారు.. దేశంలో మరెక్కడైనా ఇలాంటి విపరీత పోకడలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. బిసి సోదరుడి మరణానికి కారకుడైన ఎస్ఐ శ్రీహరి వంటి పోలీసులు మరికొద్దిరోజుల్లోల రాబోయే ప్రజాప్రభుత్వంలో కఠినచర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.. ఎస్ఐ వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# ఆచితూచి ఎంపికలు!

>>న్నారట. నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ టికెట్ల విషయంలో దాదాపు క్లారిటీ ఉంది. కానీ ఒక్క స్థానానికి తాజాగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఖాళీ ఏర్పడింది. ఆ సీటు కోసం ఇప్పుడు తీవ్రమైన ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆశావహులు. కానీ అధిష్టానం దృష్టిలో ఉన్నది మాత్రం ఆ ఇద్దరేనట. నిన్నటి దాకా మరో అభ్యర్థి ప్రస్తావన కూడా లేని ఇక్కడ నుంచి ఈ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే అభ్యర్థులుగా ఉండగా. రెండు సార్లు బీసీ సామాజికవర్గానికి చెందిన అనిల్ పోటీ చేశారు. ఈ సారి కూడా అతనే అభ్యర్థిగా ఉండగా అనూహ్య పరిణామంతో కొత్తవారిని బదిలో దింపాల్సిన పరిస్థితి అవకాశం కోసం ఆశావహుల జాబితా పెద్దదే ఉంది. నూడా చైర్మన్ ముక్కాల ద్వారాకనాథ్, వైసీపీ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి మరో నాయకులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ప్రయత్నాల్లో ఉన్నారు. కానీ ఇద్దరి పేర్లు అధిష్టానం వద్ద అప్షన్లుగా ఉన్నట్లు సమాచారం. ఒకరు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి, టిటిడి ఉత్తరాది ఆలయాల ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అలాగే ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయట. ఈ ఇద్దరిలోనే ఒకరిని నెల్లూరు సిటి నుంచి బదిలో దింపే ఆలోచనలో ఉందట అధిష్టానం. అధినేత జగన్ ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేయనున్నారట. నారాయణతో తలపండాలంటే ఆర్థికంగా బలమైన నేత అభ్యర్థి ఉండడం మంచిదన్న ఆలోచనలో ఉందట వైఎస్సార్సీ అధిష్టానం. రానున్న ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో కసరత్తులు చాలా దృష్టిపెట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తోంది.

# ప్రభుత్వ ప్రోత్సాహం

>> వేత్తలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రంగానికి నైపుణ్యం కలిగిన మానవనరుల అవసరం ఎంతో ఉందన్నారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ అభివృద్ధికి నిధుల కొరత లేదని, కేవలం పరిశోధన కోసమే రూ.1000 కోట్లు కేటాయించామని వివరించారు. అతి తక్కువ వ్యవయంతో యంత్ర సామాగ్రి అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. మార్కెట్ అభివృద్ధి ఎగుమతుల ప్రోత్సాహం, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ రంగంలోకి యువతను ఆకర్షించేలా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో యుజి పిజి కోర్సుల రూపకల్పన జరుగుతుందన్నారు. చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ వ్యవసాయ టెక్నికల్ టెక్స్ టైల్ రంగం ద్వారా వ్యవసాయ వ్యర్థాల సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతామన్నారు. అక్వారంగం టెక్నికల్ టెక్స టైల్ కు పెద్ద వినియోదారునిగా ఉందని. ఈ రంగం నుండి డిమాండ్ గణనియంగా ఉండనుందని తెలిపారు. ఆగ్రోటెక్ టెక్స్ టైల్స సుస్థిర వ్యవసాయం వనరుల సామర్థ్యం వ్యర్థాల తగ్గింపునకు దోహదం చేస్తాయన్నారు. ఎపి ప్రధానంగా వ్యవసాయ ఆధారితం కాగా, నికర విస్తీర్ణం (చేలప పెంపకంతో సహా) 60.88 లక్షల ఎకరాలలో 37.35 శాతం భూమిని కలిగి ఉందన్నారు. హార్టికల్చర్‌లో ఆగ్రో టెక్స్ టైల్స్ వల్ల పంట ఉత్పత్తి పెరుగుతుందని, నీటి వినియోగం 30 నుంచి 45 శాతం తగ్గుతుందని, ఎరువుల వాడకం 25 నుంచి 30 శాతం తగ్గుతుందని, అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్ అరటి ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండగా, జనపనార ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని, వ్యవసాయ వ్యర్థాలను టెక్స్‌టైల్ విలువ జోడింపు గొలుసులోకి తీసుకురావడానికిఎన్నో అవకాశాలు ఉన్నాయని సునీత పేర్కొన్నారు. సాంకేతిక వస్త్రాల భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోందని, ప్రపంచ మార్కెట్ 2022 లో 195 బిలియన్ డాలర్ల నుండి 2032 నాటికి 351 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనాలు ఉన్నాయన్నారు. ఇది 2023నుండి 2032వరకు 6.5 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) కు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. గత ఐదేళ్లలో మార్కెట్ ఏడాదికి 8-10 శాతం చొప్పున వృద్ధి చెందగా, వచ్చే ఐదేళ్లలో 15-20 శతం లక్ష్యం కలిగి ఉన్నామన్నారు.

## హైకోర్టు తిరస్కృతి

>>వాదులు వాదించారు.ఈ అంశాన్ని విచారించిన ఏపీ హైకోర్టు ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం హైకోర్టు చేసింది.మరో వైపు వైకాంగ్రెస్ రేబల్స్ స్పీకరు నిర్వహించిన విచారణకు హాజరయ్యారు. అంశంపై వైకాంగ్రెస్ రేబల్ ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ స్పీకరు తమపై ఫిర్యాదు చేసిన ప్రభుత్వవిప్ ప్రసాద్‌రాజును విచారణకు పిలవకపోవడాన్ని తప్పుపట్టామన్నారు.



సోమవారం బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో రాహుల్ గాంధీ జోడో న్యాయ్‌యాత్ర దృశ్యం

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు

>> తయారుచేస్తున్న శిల్పుల కళానైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా,వారి వేతనాలు పెంచేందుకు బోర్డు ఆమోదించింది. టిటిడిఅనుబంధ, విలీన ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అర్చకులు, సంభావన అర్చకుల వేతనాలను 26వేల రూపాయల నుండి 31వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు. 1,400 మంది వేదపారాయణ దారులకు ప్రస్తుతం ఇస్తున్న ఫెన్షన్ 10వేల రూపాయల నుండి 12వేలకు పెంచారు. హైందవసనాతన ధర్మప్రచారంలో భాగంగా వేద విద్యను వ్యాప్తిచేసేందుకు టిటిడి ఆధ్వర్యంలో ఆరు వేదపాఠశాలలు నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లోని 51మంది సంభావన అధ్యాపకుల వేతనాలను 35వేల రూపాయల నుండి 54వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదం తెలిపారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తుం డటంతో మెరుగైన వసతికోసం సప్తగిరిసత్రాలు, -6,7 బ్లాకులు అభివృద్ధికోసం టెండర్ ఆమోదించారు. తిరుమలలో శ్రీవేంకటేశ్వర, ఆదిశేషు,శంకుమిట్ట అతిధి గృహాల అభివృద్ధి,రంగులు వేయడం పనులకు 10.90 కోట్లు రూపాయలు మంజూరుకు పరిపాలన అనుమతికి ఆమోదం తెలిపారు. టిటిడి పాలనా వ్యవహారాలు మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఐదేళ్ల కాలపరిమితికి ఒరాకిల్ ఫ్యూజన్ క్లౌడ్ ఇఆర్‌పి ప్రవేశపెట్టేందుకు బోర్డు ఆమోదించింది. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో చిన్నపిల్లలకు ప్రత్యేకించి వైద్యసేవలు అందించాలన్న సిఎం వైఎస్ జగన్ సూచనల మేరకు దేవుని పాదాలచెంత పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఇకపై "పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్‌గా"వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్ధవటం యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం ఇక ఆపండి

>> హిక వివాదానికి సంబంధించిన కేసును రాజస్తాన్ ఫ్యామిలీ కోర్టు నుంచి పంజాబ్ కోర్టుకు బదలీ చేయాలని బాధిత మహిళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా పిటిషనర్, ప్రతివాది పేర్లతో పాటు వారి కులం, మతం వివరాలను ప్రస్తావించడం జస్టిస్ హిమాకోహ్లీ గమనించారు. తన అభ్యంతరాన్ని ధర్మాసనంలో ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు ఏకీభవించి పిటిషన్‌లో కులం, మతం పేర్లు ఎందుకు ప్రస్తావించారో చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. రిజిస్ట్రీ పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఉన్నది ఉన్నట్లుగానే రాశామని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ధర్మాసనం ఇకపై పిటిషన్లు, సూట్‌లు ఇతర కేసుల్లో కులాలు, మతాలకు సంబంధించిన పేర్లను రాయవద్దని సూచించింది. అంతేగాక అన్ని రాష్ట్రాల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్‌కు ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాదులు అనికేత్ జైన్, విద్యుత్ కాయర్కర్, ఉమాంగ్ శంకర్ వాదనలు వినిపించారు. ప్రతివాది తరపున న్యాయవాది హాజరుకాలేదు. ఇదిలా ఉండగా రాజస్తాన్‌కు సంబంధించిన మరొక కేసులో కూడా కులం, మతం వివరాలను పిటిషన్లో ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం.

# వచ్చే 27న పోలింగ్

>> కోసం వచ్చేనెల 8వ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. 15వ తేదీవరకూ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అని ఇసి వెల్లడించింది. వచ్చేనెల 16వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగనుండగా నామినేషన్‌పత్రాల ఉపసంహరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరితేదీ అని పేర్కొంది. చివరికి వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుంది. ఓటింగ్‌పూర్తయిన వెంటనే అదేరోజు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు వెల్లడిస్తారు. ఇక ఈఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎక్కువస్థానాలున్న రాష్ట్రంగా పదిస్థానాలతో ఉత్తరప్రదేవ్ తొలిస్థానంలో ఉంది. బీహార్‌లో ఆరు,మహారాష్ట్రలో ఆరు, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, మధ్యప్రదేశ్ ఐదు, గుజరాత్ నాలుగు, కర్ణాటక నాలుగు ఒడిశామూడు, రాజస్థాన్ మూడు, తెలంగాణ మూడు, ఆంధ్రప్రదేశ్‌లో మూడుస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఒక్కోరాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తుంది. వీటిని భర్తీచేసేందుకే ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.తెలుగురాష్ట్రాల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఎపినుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడినడప్రభాకర్‌రెడ్డిలపదవీకాలం ముగియనుంది. దీనితో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

>> వైఎస్సార్సీ పేటిఎం బ్యాచ్‌కు ఏమైనా అనుమానం ఉంటే మీ పిల్లలను అడగండి. వారు కూడా నా లబ్ధిదారులే అని చంద్రబాబు అన్నారు.

**'ఖబడ్దార్ వైఎస్సార్సీ నేతలారా ?.. ఆడబిడ్డల జోలికొస్తే తోలుతీస్తా '**

నిన్ననే మాచర్లలో దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు వేధించారు కొట్టారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. ఆ బాధలు తాళలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సైకో పాలనలో బలవంతపు మరణాలు లెక్కలేనన్ని జరిగాయి. నీ దగ్గర అధికారం ఉందని తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నావ్. ఇలాంటి వారిని చాలా మందిని చూశాను. కాలగర్భంలో కలిసిపోవడం గ్యారంటీ.అనంతపురంలో ఒక మహిళను వైఎస్సార్సీ నేత నటరాజ్ కోరిక తీర్చమని వేధించాడు. అందుకు ఒప్పుకోలేదని నడిరోడ్డుపై కొట్టాడు. మరో వైఎస్సార్సీ నేత సంక్షేమ పథకాలు ఇవ్వమంటే పడుకుంటావా అని అడిగాడు. ఆంబోతుల మాదిరిగా వైఎస్సార్సీ నేతలు ఊరిమీద పడ్డారు. నా ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ జగన్ రెడ్డి అని హెచ్చరించారు.

**' తెలుగుదేం గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ ..!**

వైఎస్సార్సీలో తిరుగుబాటు మొదలైంది. ఆ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా నేతలు భయపడి పారిపోతున్నారు. 68 మందిని తీసేశారు. అందులో 29 మందికి సీట్లు గల్లంతు. బదిలీలు చేసేస్తున్నారు నేతలను. నా రాజకీయ జీవితంలో నేతల బదిలీ ఎప్పుడూ చూడలేదు. ఒక ఊరి చెత్త ఇంకో ఊరిలో వేస్తే బంగారం అవుతుందా 49 మంది బడుగు, బలహీన వర్గాల నేతలను, 11 మంది దళితులు, నలుగురు బిసిలను దూరం పెట్టారు. మీ సీటుకో దండమని 4గురు ఎంపీలు పారిపోయారు. మనం గేట్లు ఓపెన్ చేస్తే వైఎస్సార్సీ ఖాళీ. ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు.తానేటి వనిత, చెల్లని వేణుగోపాల్, ఆదిమూలపు, మేరుగ, గుమ్మనూరు, జోగి, ఉషశ్రీ చరణ్ సహా 10 మంది మంత్రులు అవుటయ్యారు. గేమ్ ఈజ్ ఓవర్ తమ్ముళ్లూ గుడివాడ 10 మంది మంత్రులు అవుట్.

**'వచ్చేది మన ప్రభుత్వమే'**

మన ప్రభుత్వం వచ్చాక రాజమండ్రిని టూరిజనం హబ్‌గా తయారు చేస్తాను. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటాం. రోడ్లు బాగుచేస్తాం. ఉచిత ఇసుక తెస్తా. పంట కాలువలు ఆధునీకరిస్తా. కలియుగ భస్మాసురుణ్ణి తరిమికొడదాం. ఎంపీ జయదేవ్.. రాజకీయ విరామం కోరాడంటే అర్థం చేసుకోండి. సైకో దెబ్బకు అందరూ పారిపోతున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిద్దాం. 72 రోజుల్లో జరిగే ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి మీ ఓటుతో భస్మాసురుడిని తుదముట్టించండి. నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు. సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి. అన్నదాతల సంక్షేమం కోసం, మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి - స్వర్ణయుగం రావాలి. తెలుగుదేశం - జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని చంద్రబాబు నాయుడు రా కదలిరా సభలో పిలుపునిచ్చారు.

SINGAM RUIL YELLOW MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:224 | DAY - RUIL SERIES Dr No:224 |
| 1st Prize Rs.100000/- 185948 | 1st Prize Rs.100000/- 568176 |
| 2nd Prize Rs.7000/- 87402 | 2nd Prize Rs.7000/- 22547 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |

ROSA DHAN ROYAL MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:224 | DAY - DHAN SERIES Dr No:224 |
| 1st Prize Rs.100000/- 855624 | 1st Prize Rs.100000/- 235837 |
| 2nd Prize Rs.7000/- 32556 | 2nd Prize Rs.7000/- 29105 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |

THANGAM VAIGAM LUCK MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:224 | DAY - VAIGAM SERIES Dr No:224 |
| [illegible] | [illegible] |

MALLAMPRAM MAHI LUCK MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - MALLAMPRAM SERIES Dr No:224 | DAY - MAHI SERIES Dr No:224 |
| [illegible] | [illegible] |

KUBERAN VIJETHA SUN MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - KUBERAN SERIES Dr No:224 | DAY - VIJETHA SERIES Dr No:224 |
| [illegible] | [illegible] |

SHANMALAKSHMI LUCK PEARL MONDAY — Drawdate on:29/01/24

| | |
|---|---|
| DAY - SHANMALAKSHMI SERIES Dr No:224 | DAY - LUCK SERIES Dr No:224 |
| [illegible] | [illegible] |

## వారం - వర్జ్యం

తేది : 30-01-2024,మంగళవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయణం హేమంత ఋతువు, బహుళపక్షం చవితి ఉ.8.55, ఉత్తర రా.08.05 వ.ఉ.07.33-09.21, దు.ఉ.9.04-9.49 2) రా.10.41-11.26, శ్రావణ కార్తె శుభసమయం ఉ.7.30-8.10 రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వారఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో గల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**వృషభం :** శత్రువులను బాధించడానికి పరోక్షంగా మీ పరపతిని ఉపయోగిస్తారు.

**మిథునం :** సెల్ఫ్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం చెప్పదగినది. ధనం అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం :** స్నేహితులు లోపాలను సరిదిద్దుతారు. వ్యక్తిగత విషయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం :** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కన్య :** [illegible]

**తుల :** అనుకూలమైన వాతావరణం నూతనోత్సాహాన్ని ఇస్తుంది. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కుటుంబంలో ఐకమత్యత మానసిక ప్రశాంతతను ఇస్తుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** యోగాభ్యాసం ప్రవృత్తి వైద్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మకరం :** వ్యాపారంలో కొటేషన్ లాభాలు వస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం :** ప్రజాసంబంధాలను అభివృద్ధి చేసుకోవడానికి మరింత శ్రమిస్తారు. పెద్ద లాభాలు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-1-2024 మంగళవారం సంపుటి: 29 సంచిక: 360 పేజీలు: 10+4 వెల: 6.50

చిన్నారులపై 96% పెరిగిన లైంగిక హింస కేసులు

పిల్లల రిపోర్ట్ కార్డు.. మీ విజిటింగ్ కార్డు కాదు: పిఎం 5




# ఆచితూచి ఎంపికలు!

## ఎంపీలు, ఎమ్మెల్యేలతో చర్చల్లో సిఎం జగన్ బిజీబిజీ

## సిఎం కార్యాలయానికి క్యూకడుతున్న నేతలు

## అందరితో ఆంతరంగికంగా మాట్లాడుతున్న సిఎం




**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో సిఎం జగన్ సోమవార పూర్తి బీజీ,బీజీగా ఉన్నారు.వివిధ ప్రాంతాల నుంచి పిలుపులందకుని, గతంలో మరో నియోజకవర్గ ఇన్‌చార్జీలు బాధ్యత అప్పగించిన వారు,తమ విషయంలో పునరాలోచన చేయాలంటూ స్వచ్ఛందంగా సిఎం జగన్ కార్యాలయానికి తరలిచ్చారు.క్యూలు కట్టి వరుసగా ఆయనను కలుసుకున్నారు.గతంలో వచ్చిన విమర్శలకు భిన్నంగా సిఎం జగన్ వచ్చిన వారందరితో మాట్లాడుతున్నారు.ఈ రోజు ఉదయం నుంచి సిఎం క్యాంపు కార్యాలయం వద్ద రద్దీ కన్పించింది.సీఎంవో వచ్చిన వారిలో ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్,సుచరిత, అన్నా బత్తుని శివకుమార్, రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, ఎంపి మోపీదేవి వెంకట రమణ, మంత్రి జోగి రమేష్,అవనిగడ్డ ఎంఎల్‌ఏ సింహాద్రి రమేష్ తదితరులు వచ్చారు. సిఎం జగన్ అందరితో అత్యంత అంతరంగిక మాట్లాడినట్లు చెబుతున్నారు.

ఒక దశలో సిఎం జగన్ మంత్రి జోగి రమేష్‌ను తీవ్రంగా మందలించినట్లు సమాచారం. తరచు పిల్లచేష్టలు మానుకోవాలని ఆయన గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంటున్నారు.నీకు పెనమలూరు బాధ్యతను అప్పగిస్తే మళ్లీ మైలవరం కావాలని అనుచరులతో లొల్లి పెట్టడమేమిటని అడిగినట్లు చెబుతున్నారు.నేను అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకుంటానన్నట్లు చెబుతున్నారు,నెల్లూరు జిల్లా కీలకంగా వ్యవహరించే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఎంఎల్‌ఏ సీటుకు బదులు నరసరావుపేట ఎంపి అభ్యర్థిగా నిలుపుతారని సమాచారం.అనిల్ కుమార్ యాదవ్ మాత్రం జగన్మోహన్ రెడ్డికి అత్యంత విశ్వాస పాత్రుడిగా జగన్ సైనికుడిగా నిలుస్తారన్న పేరుంది. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. 2019లో మాజీమంత్రి నారాయణను ఓడించిన అనిల్‌కు మంత్రి పదవి కూడా దక్కింది. మరోసారి నారాయణ టిడిపి నుంచి బరిలోకి దిగనున్నారు. రెండోసారి నారాయణపై విజయం సాధించడంతో పాటు హ్యాట్రిక్ కొట్టాలన్న కసితో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. అలాంటి సమయంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. గుంటూరు జిల్లా నరసరావుపేట ఎంపీగా బిసిని నిలబెట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో అక్కడ అన్ని విధాల సరిపోయే అభ్యర్థిగా మాజీమంత్రి అనిల్ కుమార్‌ను అభ్యర్థిగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిచయం ఉన్న నేతగా అనిల్ అక్కడ పోటీచేస్తే లోక్‌సభతో పాటు ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలపై కూడా అనుకూలంగా ఉంటుందన్న వ్యూహంతో ఈ నిర్ణయం తీసుకుంది.మూడోసారి గెలుపు కోసం మొత్తం వర్కవుట్ చేసుకున్న అనిల్ అధినేత జగన్ కోరడంతో కాదనలేక నర్సారావుపేట నుంచి పోటీకి ఒప్పుకు >>2



### పిటిషన్లలో
## కులం, మతం ఇక ఆపండి
### హైకోర్టులకు సుప్రీం ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానాల్లో దాఖలు చేస్తున్న పిటిషన్లలో కులం, మతం వివరాలను ప్రస్తావించడం పట్ల అసహనం వ్యక్తంచేసింది. పిటిషన్లలో వాటి ప్రస్తావనను కోరటం నిలిపివేయాలని రాష్ట్రాల హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసి కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ ఆదేశాలతో కులం, మతంపేర జరుగుతున్న అరాచకాలకు కొంతైనా బ్రేక్ పడే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అహ్మద్ డివిజన్ బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక వైవా >>2



# 56 'పెద్దల' సీట్లకు వచ్చే 27న పోలింగ్

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన ఇసి

## రెండు తెలుగు రాష్ట్రాలలో 6 స్థానాలకు ఎన్నికలు

**న్యూఢిల్లీ / హైదరాబాద్ జనవరి 29:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు ముందురాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఖాళీఅవుతున్న రాజ్యసభ స్థానాలను భర్తీచేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్‌తో గడువుముగియనున్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. 15 రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 56 స్థానాలకు సంబంధించి ఎన్నికలతేదీలను ప్రకటించింది. వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఈ షెడ్యూలులో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరుస్థానాలకుకూడా ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణనుంచి మూడు, ఎపినుంచి మూడు స్థానాలున్నాయి. ఏప్రిల్ నెలతో రాజ్యసభలో 56 స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూలు విడుదల చేసింది. ఫిబ్రవరి 27వ తేదీ 56 స్థానాలకు పోలింగ్ జరుగుతుందని ఇందు >>2

### రాష్ట్రంలో ఉన్నది
# బిజెపి ప్రభుత్వమే

## మోడీ, జగన్ లోపాయికారీ ఒప్పందం

### ప్రత్యేక హోదాను బిజెపికి అప్పగించిన చంద్రబాబు, జగన్

### - పిసిసి చీఫ్ షర్మిల



సోమవారం కర్నూలులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

**కర్నూలు కలెక్టరేట్, జనవరి29, ప్రభాతవార్త:** నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ చివరిగా సోమవారం కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని కర్నూలులో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా సాయంత్రం స్థానిక కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు, బిజెపి ప్రభుత్వాలపై భారీగా విమర్శలు చేశారు.

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తింపుతో వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి తాకట్టుపెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది వైఎస్సార్సీ ప్రభుత్వం కాదని బిజెపి ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు.కేవలం జగన్‌మోహన్‌రెడ్డి వారి కేసుల నిమిత్తం ఎపి ప్రజల ఆత్మాభిమా >>2

# ఇక వైఎస్సార్సీ ఖాళీ

## జగన్ పాలనా బాధితులంతా నా స్టార్ క్యాంపెయినర్లు

### కోడికత్తి శ్రీను జైల్లో, బాబాయి హంతకులు బయట.. సామాజిక న్యాయమా?

### రాజమండ్రి 'రా కదలిరా' సభలో చంద్రబాబు



సోమవారం రాజమండ్రిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ గేమ్ ఓవర్.. టిడిపి గేట్లు తెరిస్తే వైఎస్సార్సీ ఖాళీ అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ పాలనలో నష్టపోయిన బాధితులే నాకు స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ప్రకటించారు. జగన్ సామాజిక న్యాయం అంటాడు.. మళ్లీ రాష్ట్రం అంతా తన వర్గానికి చెందిన సామంతులతో పాలన చేస్తాడు అని ముఖ్యమంత్రిపై చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. 10వ తరగతి విద్యార్థి బిసి బిడ్డ అమర్నాథ్‌ను చంపిన వాళ్ల బయట తిరగడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. కోడికత్తి శ్రీను జైల్లో .. బాబాయి హంతకులు బయట ఉండడమే సామాజిక న్యాయమా అని జగన్‌ను ప్రశ్నించారు.

రాజమండ్రి రూరల్‌లో జరిగిన రా కదలి రా సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చంద్రబాబు మండిపడ్డారు. పలు ప్రశ్నలతో జగన్‌ను నిలదీశారు. ఈ రోజు రాజమండ్రి రంకేసింది. రాజమహేంద్రవరం దద్దరిల్లింది. త్వరలో మంచి రోజులు వస్తాయి. టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు. రాజమండ్రికి రాజమహేంద్రవరం అని పేరు పెట్టింది నేనే. కందుకూరి వీరేశలింగం ఈ గడ్డపై నుంచే సంస్కరణలు ప్రారంభించారు. సైకో జగన్‌రెడ్డి నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఆనాడు నేను దూరదృష్టితో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందంటే అందుకు తెలుగుదేశం పార్టీ వేసిన పునాదులే కారణం. నేనిచ్చిన ఐటీ ఆయుధంతో తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండగా స్థిరపడ్డారు. ఈ >>2

## వైఎస్సార్సీ ఎమ్మెల్యేల పిటిషన్‌పై స్టేకు హైకోర్టు తిరస్కృతి

### విచారణ వచ్చే 26కు వాయిదా


**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్పీకరు తమ్మినేని సీతారామ్ తమకు జారీ చేసిన అనర్హత అంశానికి సంబంధించి నోటీసులను సవాల్‌చేస్తూ వైకాంగ్రెస్ రెబల్ ఎంఎల్‌ఏ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది,తదుపరి విచారణను 26కు వాయిదా వేసింది.ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ఈ పిటిషన్ వేసారు. శాసనమండలిలో రెబల్ అభ్యర్థి అనర్హత పిటిషన్‌పై మండలి చైర్మన్ విచారణకు హాజరు కానని ప్రకటించిన సి.రామచంద్రయ్యకు ఈ అంశంపై హైకోర్టు ఆశ్రయించారు.నలుగురు ఎంఎల్‌ఏలు,ఎమ్మెల్సీ లంచ్‌మోషన్ పిటిషన్లపై విచారించింది.తమను ఉద్దేశపూర్వకంగా అనర్హత నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్సీలు తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.తమ వాదన వినడానికి సమయం ఇవ్వలేదని ఎమ్మెల్యేలు న్యాయవాదులద్వారా హైకోర్టు తెలిపారు. నోటీసులు ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ఎంఎల్‌ఏల న్యాయ >>2



### ఖాకీ దుస్తులు వేసుకుని
# రాజకీయాలు చేస్తారా?
### - లోకేష్ సూటి ప్రశ్న

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఆటవిక రాజ్యం నడుస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. మాచర్ల నియోజకవర్గంలో కొందరు పోలీసులు, ఎమె మ్మెల్యే పిన్నెల్లిరామకృష్ణారెడి ప్రైవేటు సైన్యంలా మారిపోయి బలహీనవర్గాలపై మారణహోమం సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.. మాచర్ల నియోజకవర్గం వెల్లు >>2

# మంగళ సూత్రాలు, లక్ష్మీ కాసులు



### భక్తులకోసం తయారు చేయాలని టిటిడి నిర్ణయం

### ఒరాకిల్‌ఫ్యూజన్‌క్లౌడ్‌తో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం

### సంభావన వేద అధ్యాపకుల వేతనాలు భారీగా పెంపు

### పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్‌గా పద్మావతి హృదయాలయం

### టిటిడి పాలక మండలి నిర్ణయాలు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి, స్వామి వారి పాదాల చెంత ఉంచి వెంకన్న ఆశీస్సులు పొందిన తరువాత భక్తులకు విక్రయించాలని టిటిడి పాలక మండలి నిర్ణయించింది. 5గ్రాములు, 10గ్రాములు బరువుతో తయారుచేయనున్న ఈ మంగళసూత్రాలను నాలుగైదు నమూనాల్లో(డిజైన్లలో) సిద్ధం చేయాలని చూస్తున్నారు. వీటితో బాటు బంగారు లక్ష్మీకాసులను కూడా తయారుచేసి భక్తులకు విక్రయించాలని తీర్మానించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా విక్రయించేందుకు చూడాలని ధర్మకర్తలమండలి పేర్కొంది. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించిన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,బోర్డు సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సమావేశంలో చర్చించి తీర్మానించిన అంశాలను మీడియాప్రతినిధులకు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.టిటిడి హిందూ ధర్మప్రచారంలో భాగంగా మహిళలకు ఐదునమూనాల్లో బంగారు మంగళ సూత్రాలను తయారుచేసి విక్రయించేందుకు నిర్ణయించారు. గతంలో 32వేలమందికి సామూహిక వివాహాలు జరిపించినపుడు మంగళ సూత్రాలు అందిస్తే ఏ ఒక్కరూ మతం మారలేదని, మహిళలకు ఇది స్వామివారికానుక అన్నారు. తిరుమలలో దేవుని లడ్డూప్రసాదం తయారీలో కీలకమైనపోటు కాంట్రాక్టుకార్మికులు 70మంది లడ్డూ ట్రేలు మోసే సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను స్కిల్డ్ కార్మికులుగా మార్చు చేశారు. వీరి వేతనాలను 12,523రూపాయల నుండి 15వేల రూపాయలకు పెంచేందుకు ఆమోదించారు.

అన్నప్రసాదం విభాగంలో 138మంది క్లీనర్లు, 79మంది వంటమనుషులను స్కిల్డ్ కేటగిరిలోకి మార్చి వారి వేతనాలను 17వేల రూపాయల నుండి 22వేల రూపాయలకు పెంచారు. తిరుపతి అలిపిరిలోని శిల్పకళాశాలలో వివిధ దేవతా మూర్తుల శిల్పాలను >>2

### టెక్నికల్ టెక్స్‌టైల్స్‌కు
# ప్రభుత్వ ప్రోత్సాహం
### - మంత్రి గుడివాడ అమర్నాథ్

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన పరిధిని కలిగిన టెక్నికల్ టెక్స్‌టైల్ ప్రోత్సాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమచారా సాంకేతిక శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్‌స మిషన్ లో భాగంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సోమవారం జాతీయ స్థాయిలో సాంకేతిక వస్త్రాల అభివృద్ధి కోసం విధాన మార్గాల రూపకల్పన ప్రధాన అంశంగా విజయవాడ వేదికగా ఒక రోజు సదస్సు నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమర్‌నాథ్ మాట్లాడుతూ పారిశ్రామికరంగ అభివృద్ధికి దేశంలోని మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు పారిశ్రామిక కారిడార్లు, సరిపడ సహజ వనరులు మరియు త్వరితగతంగా పరిశ్రమల ఏర్పాటు చేయుటకు క్లియరెన్స కోసం సింగిల్ విండో పోర్టల్ ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో నూ కొరత లేదన్నారు.

టెక్నికల్ టెక్స్‌టైల్‌స రంగం రాష్ట్రంలో అభివృద్ధి సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసారు. అయితే పారిశ్రామిక అభివృద్ధికి విదేశి పెట్టుబడులు అత్యావశ్యకమని, ఈ విషయంలో కేంద్రం మరింత సరళీకృతంగా వ్యవహరించాలన్నారు. ఎగుమతుల పాలసీల విషయంలోనూ మార్పులు అవసరమని అమరనాథ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర జౌళిశాఖ సంయుక్త కార్యదర్శి రాజీవ్ సక్సేనా మాట్లాడుతూ రానున్న కాలంలో దేశాభివృద్ధిలో టెక్నికల్ టైల్స్ రంగం కీలక భూమిక పోషించనుందన్నారు. అయితే ఈ రంగంపై మరింత అవగాహన కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక >>2

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

-ప్రాచీన సూక్తి

# దోషం ప్రకృతిది కాదు.. మనిషిదే!

జలం జీవనాధారం. నీరుఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడు ఎడతెగక పారుఏరు ఉన్నచోటనే ఎంపికచేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్య్రం వచ్చిన ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశ ప్రజలందరికీ అందించలేక పోతున్నారు. సాగునీటి సంగతిచెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రా లకు సంబంధించి గోదావరి, కృష్ణాలాంటి జీవనదులతో పాటు ఉపనదులు, చిన్న, చితక నదులు దాదాపు నలభై వరకు ఉన్నాయి. ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాలసాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. వర్షపునీరు కొన్ని ప్రాంతాల్లో నగరాలను, గ్రామాలను ముంపునకు గురిచేసి ప్రాణాల మీదకుతెస్తున్నది. ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు అనేక ప్రాంతాలకు పొంచిఉండడమే కాక భారీ నష్టాలను చేకూరుస్తున్నది. ఇంకా వేసవి ప్రారంభంకాకముందే శీతాకాలం చివరిదశలోనే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు లాంటి పట్టణాల్లో నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చే దుర్భర పరిస్థితులు జనవరి నుండే ఆరంభమయ్యాయి. శ్రీశైలం నాగార్జున సాగర్‌లలో నీరు అడుగంటుతున్నాయి. ఇక తెలంగాణలో కూడా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం తదితర జిల్లాల్లో సాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణాబేసిన్‌లో ఈ యేడాది ఇరవైఎనిమిది రోజులపాటు మాత్రమే వర్షాలు నమోదయ్యాయి. కృష్ణా బేసిన్‌లో తాగునీటి అవసరాలు తీర్చడానికి పదిటిఎంసిల నీటిని విడుదల చేయించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నేతలను అభ్యర్థించే ప్రయత్నంలో ఉంది. ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చిన్న నీటివనరులు అన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాలచరిత్రను పరిశీలించినా కాకతీయులుకానీ, విజయ నగరాధీశుడు శ్రీకృష్ణ దేవరాయల కాలం నుంచి సాగు నీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాము ఖ్యత ఇచ్చారు. వాన నీటిని వృధాపోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని ఒక క్రమబద్ధీకరణద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసినీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవినిండితే అలుగుద్వారా వీటినిమరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్‌జిల్లాలోని రామప్ప, పాకాల, లక్కవరం అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలోని కంభం, ఖమ్మం జిల్లాలోని పాలేరు తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న రైతులను భాగస్వాములనుచేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తం మీద నాటి పాలకులకు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవసాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్న నీటివనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కొంతమేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. తెలుగురాష్ట్రాల్లో దాదాపు 15వేలకుపైగా చెరువులు ఉన్నట్లురికార్డులు చెప్తున్నాయి. పంచాయతీరాజ్ పరిధిలోను మరో లక్షాఅరవైఐదు వేల వరకు చిన్ననీటి వనరులు ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నారు. వీటివల్ల సాగయ్యే భూమితక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్ చేసే ఊటచెరువులుగాఇవిఎంతో ఉపయోగపడేవి. ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు తేడా కన్పిస్తున్నది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది అందరికి తెలిసిందే. కుంటలు, చెరువులు, లోతట్టుభూములు, నిరుపేదలకు సాగుకు అనుమతిఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనా విధానానికి అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలిచ్చినట్టు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనవాసాలు విస్తరించే కొద్దీ కుంటలస్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్న నీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొకపక్క భూగర్భజలాల వాడకం పెరగడం, ఈ కుంటలు కనుమరుగుకావడంతో నీటి కొరత తీవ్రమైంది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. అది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. తెలంగాణలో మిషన్ కాకతీయ ద్వారా కొంతమేరకు కుంటలు మరమ్మత్తులు చేయించినా ఆ ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగాయనే చెప్పొచ్చు. కానీ చిన్ననీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కమిటీలతో, ప్రకటనలతో సరిపెట్టకుండా ఆచరణలో చూపించాలి. తరతమ భేదం లేకుండా ఎంతటి పెద్ద వారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. చిన్న నీటి వనరుల పరిరక్షణలో ఆయా పరిధిలోని రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఆనాడు ప్రజల భాగస్వా మ్యంతోనే విజయం సాధిస్తే నేడు అదిలోపించడంతో ప్రకృతిది పైచేయి అవుతుంది.

# 'కూటమి'లో బీటలుతో ఏదీ గెలుపుదారి?

**బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతో పాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచిచూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

గత రెండు లోక్‌సభ ఎన్నికలలో గెలిచి మూడోసారి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న భారతీయ జనతాపార్టీ గెలుపుని అడ్డుకొని 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేయాలని కాంగ్రెస్‌పార్టీ యూపిఎలోని తన భాగస్వామ్యపక్షాలతో కలిసి బిజెపిని వ్యతిరేకిస్తున్న మరి కొన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కూటమిలో వామపక్షాలు జనతాదళ్ యునైటెడ్ టిఎంసి ఆమ్‌ఆద్మీపార్టీ సమాజ్ వాదిపార్టీ, ఆర్‌ఎల్‌డి లాంటి పార్టీల చేరికతో కూటమి బలం పెరగడమే కాదు భారతీయ జనతాపార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమైనాయి. భారతీయ జనతాపార్టీని ఓడించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ కూటమిని ముందుండి నడిపించడంలో కూటమిలోని పార్టీను సమన్వయం చేసుకుని గెలుపు వ్యూహాలను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ విఫలమైనట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ సహజ నాన్చుడు ధోరణి మిత్ర ధర్మం పొత్తు ధర్మం పాటించడంలో వైఫల్యం తాను బలపడుతూ మిత్రపక్షాలను బలోపేతం చేసే రాజకీయవ్యూహం కొరవడటం వలన విసుగు చెందిన కీలక భాగస్వామ్య పక్షాలైన సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో పాటు నితీష్‌కుమార్ కూడా ఇండియా కూటమి నుండి వైదొలిగి భారతీయ జనతాపార్టీతో జతకట్టాలనే ఆలోచన చేస్తుండటంతో కూటమిలో బీటలు ఏర్పడటమే కాదు కూటమి బలహీనపడే అవకాశాలు కూడా కనపడుతున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలు17వ లోక్‌సభలో దరిదాపు 142 మంది లోక్‌సభ సభ్యుల బలాన్ని కలిగి ఉంది. ఈ బలాన్ని సరిగ్గా రెట్టింపు చేసుకోగలిగితే ఇండియా కూటమి కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకోగలుగుతుంది. దక్షిణాదిలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణలోని 105లోక్‌సభ స్థానాలలో కూటమి బలంగా కనిపించడమే కాదు. మెజార్టీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోగలుగుతుంది. బీహార్, జార్ఖండ్ లో ఉన్న 54 లోక్‌సభ స్థానాలలో కూడా కూటమి తన బలాన్ని పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగాల్, మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న 49లోక్‌సభ స్థానాల్లో తన బలాన్ని నిలుపుకోగలిగి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే పంజాబ్, ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా తన లోక్‌సభ స్థానాలను మెరుగుపరచుకోగలిగితే ఇండియా కూటమి బలమైన కూటమిగా ఆవిర్భవించే అవకాశాలున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్యపార్టీలు కలిసికట్టుగా నాలుగు వందలకు పైగా లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీతో పోటీ పడగలుగుతాయి. రాజకీయంగా నాయకత్వపరంగా చూస్తే ఇండియా కూటమి బలంగానే కనిపిస్తుంది. దరిదాపు 16 రాష్ట్రాల్లోకూటమికి బలమైన నాయకులు నాయకత్వంఉంది. పదిరాష్ట్రాలలో అధికారంలో ఉన్నది కూటమి అధికారంలో ఉన్న ఈ పదిరాష్ట్రాలలో 223లోక్‌సభ స్థానాలున్నాయి. కానీ కూటమిని ఐక్యంగా సమన్వయంతో నడిపేనాయకత్వం మాత్రం కనబడటంలేదు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటివరకు కూటమికి ఛైర్మన్‌ని కానీ కన్వీనర్‌నీ కానీ నియమించుకోలేని స్థితిలో కూటమిఉంది. ఛైర్మన్‌గా మల్లిఖార్జున ఖర్గేని నియమించాలనే ప్రతిపాదన ప్రతిపాదనగానే మిగిలిపోయింది. కన్వీనర్‌గా ఉండటానికి నితీష్ కుమార్ ఇష్టపడలేదు. మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి నచ్చక మిత్రులతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుతో ప్రధాన పార్టీలైన సమాజ్‌వాది పార్టీ తృణమూల్



కాంగ్రెస్‌పార్టీ ఆమ్ ఆద్మీపార్టీ దాదాపు కూటమి నుండి వైదొలిగి ఒంటరిగా పోటీచేయడానికి సిద్ధపడినాయి. నితీష్‌కుమార్ కూడా కూటమి నుండి వైదొలగాలనే నిర్ణయానికి వచ్చినట్లుగానే కనపడుతుంది. అదేజరిగితే లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఓడించి అధికారంలోకి రావాలనే కాంగ్రెస్ ఆశలకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతుంది. మధ్యప్రదేశ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అఖిలేష్ యాదవ్‌తో వ్యవహరించిన తీరుతో బెంగాల్‌లో మమతా బెనర్జీతో సమన్వయం చేసుకోలేకపోవడం, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హర్యానాలలో ఆమ్ ఆద్మీతో అవగాహనకు రాలేకపోవడంతోపాటు కేరళలో కూడా వామపక్షాలతో సమన్వయం చేసుకోవడం కాంగ్రెస్‌కి కత్తిమీద సామే. దీనికితోడు నితీష్‌కుమార్ వ్యవహారశైలి బీహార్‌లో గందరగోళ పరిస్థితికి దారితీస్తుంది. ఇండియా కూటమిలో కొత్తగా చేరిన తృణమూల్ కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీసమాజ్‌వాది పార్టీ జేడియులతో సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నవేళఇండియా కూటమి ఐక్యంగా బిజెపిని ఎదుర్కోగలదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బిజెపిని ఓడించాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం నెరవేరాలంటే కాంగ్రెస్‌పార్టీకి గతంలో అలవాటులేని తన డిఎన్‌ఏలో లేని త్యాగాలకు సిద్ధపడాలి. లేకపోతే బిజెపిని ఓడించాలనే మాట అటుఉంచి కనీసం పోటీ ఇచ్చేస్థాయిలో కూడా ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతోపాటు బీహార్‌లో ఆర్‌జెడి కూటమి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ కూటమి, మహారాష్ట్రలో అఘాడికూటమి, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ, జార్ఖండ్‌లో జేయంయం కూటమి, తమిళనాడులో డిఎంకే కూటమి, కేరళలో వామపక్షాలతోకలిసి గెలవడానికి కాంగ్రెస్ సహకరించకపోతే బిజెపిని గెలిపించడానికి కాంగ్రెస్ సహకరించినట్లుగానే భావించాలి. గతం నుండి గుణపాఠాలు నేర్చుకొని కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధం కాకపోతే రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే అవకాశాలే కనపడుతున్నాయి. 1984 తర్వాత కాంగ్రెస్ ఏ ఎన్నికలలోనూ ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేదు. 1994లో రాజీవ్ గాంధీ మరణం వలన వచ్చిన సానుభూతితో మైనార్టీ ప్రభుత్వాన్ని 2004, 2009లో భాగస్వామ్యపక్షాలతో మాత్రమే కాంగ్రెస్‌సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగింది. కీలక రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, బెంగాల్, మహారాష్ట్రలలో కాంగ్రెస్ తనబలాన్ని పెంచుకోకుండా అధికారాన్ని ఆశించడం పగటి కలగానే భావించాలి. కాబట్టి ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలు బలంగా ఉన్న కాంగ్రెస్ పెద్దన్నపాత్రను పోషిస్తూ పట్టువిడుపులతో వ్యవహరించకపోతే కాంగ్రెస్ అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి బిజెపికి అప్పగించాల్సి వస్తుంది. ఈ దశాబ్దకాలంలో కాంగ్రెస్ సాధించిన చెప్పుకోదగ్గ విజయం ఏమిటంటే 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటుచేయడమే కాబట్టి భేషజాలకి పోకుండా వ్యూహాత్మకంగా రాజకీయ అవసరాల కోసం అవకాశాల కోసం ప్రత్యర్థిపై పైచేయిసాధించడం కోసం కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధపడాలి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ముఖ్యంగా నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లకి బిజెపిని ఓడించేవిషయంలో కాంగ్రెస్‌పై నమ్మకంపోయినట్లుగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన కర్పూరి ఠాకూర్‌కి భారతరత్న ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ బిజెపిని ఓడించలేదనే అభిప్రాయంతో నితీష్‌కుమార్ ఉన్నట్లుగా కనిపిస్తుంది. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటికివెళ్లిపోతే కూటమికి పెద్ద దెబ్బగానే భావించాలి. కలహాల కాపురంగా మారిన ఇండియా కూటమి బలమైన బిజెపిని ఎలా ఎదుర్కొంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమిలో పరిణామాలపై బిజెపి స్పందిస్తూ పెళ్లికి ముందే విడాకులు అని విమర్శించడం చూస్తుంటే యుద్ధానికి ముందే ఇండియా కూటమి చేతులెత్తేసినట్లుగా కనిపిస్తుంది. బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతోపాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచి చూద్దాం. ●

> వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.
>
> 
>
> డబ్ల్యు.ఎమర్సన్

> అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.
>
> 
>
> రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### రక్షణ కల్పించాలి

**హైదరాబాద్‌లోని** ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ క్యాంపస్ అయినటువంటి సికింద్రాబాద్ పిజి కళాశాలలో అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండేవారిని భయభ్రాంతులకు గురిచేసిన ఘటన ప్రభుత్వ వసతి గృహాల్లో కొరవడిన రక్షణ చర్యల నిర్లక్ష్యానికి ఇది నిలువుట్టదం. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితే కానీ ప్రభుత్వంసమస్య పరిష్కారానికి సరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి. రాత్రి సమయాల్లో కూడా తగినసెక్యూరిటీ సిబ్బందిని నియమించి భద్రత చర్యలను కట్టుదిట్టం చేయాలి. అలాగే హాస్టల్స్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. రాత్రివేళ్లలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ చేస్తూఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### వృద్ధిరేటు పెరిగితే ఉపాధి పెరుగుతుందా?

**నిజమే** గత బడ్జెట్‌లో ప్రభుత్వం కేపిటల్‌ని పెంచినంత మాత్రాన ఉపాధి అవకాశాలు పెరగలేదు అని గణాంకాలు చెబుతున్న తరుణంలో నిరుద్యోగం తొమ్మిది శాతానికిపైన తచ్చాడుతున్న సమయంలో ప్రభుత్వం పెట్టుబడిగా పది లక్షలకోట్లు పెట్టడంవల్ల వచ్చిన మార్పేమీలేదు. ఒకవేళ పెట్టుబడి మాత్రంఫలిస్తే దేశంలో ఉపాధి పెరిగి నిరుద్యోగం తగ్గాలి. కానీ అదేమీ జరగడంలేదు. యూపిఏ పాలనలో 8 శాతంగాఉన్న వృద్ధిరేటు ఇప్పుడు బిజెపి పాలనలో ఆరు శాతానికి మించడం లేదు అంటే ఏమైనట్టు. గత కొద్దిరోజులుగా సజావుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు ఎందుకు వెనుకబడిపోతోంది అంటే యుద్ధాల వల్ల కూడా కావొచ్చు.

-భారత అవినాష్, జనగామ

### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

**గ్రామస్వరాజ్యమని,** సర్వమానవ సమానత్వమని వింటూ నేఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకుంది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### అందరికి ఫ్రీ కరెంట్

**తెలంగాణ** రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. విద్యుత్‌శాఖ దగ్గర నెలకు 200 యూనిట్లు లోపువాడే సర్వీస్‌ల వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఆ సమాచారం ఆధారంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం పెల్లుబికి గత ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ఇజ్రాయెల్‌కు టెడ్రోస్ విజ్ఞప్తి

**ఐక్యరాజ్యసమితి** అనుబంధ సంస్థ అయిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గాజ పరిస్థితి చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. అతను పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని నిరసిస్తున్నారు. యుద్ధం ఎటువంటి సమస్యలు పరిష్కరించదు సరికదా అది ఇంకా ఆజ్యం పోస్తుంది. సమస్య సమసిపోవాలంటే కాల్పుల విరమణ శ్రేయస్కరం. యుద్ధాలు, కాల్పులు అనేవి అతి భయంకర స్థితికి పౌరులను తీసుకుపోతాయి. నిత్యావసరాలు దొరకవు. పసిపిల్లలు ఆకలితో అల్లాడుతారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పరిస్థితి చూడలేం. అంటూ ఆయన స్వయంగా తను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. చర్చలు ఫలవంతం కాకపోతే ఏదేశమైనా విపత్కర పరిణామాలకు లోనుకాక తప్పదు.

-కనుక ఎల్లారెడ్డి, అమెరికా

### బిటి రోడ్లు వేయాలి

**జోగుళాంబ** గద్వాల జిల్లా వితలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టిరోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ప్రజలు ఎక్కువగా ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చుటకు అధిక నిధులు విడుదల చేయాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

# సూడాన్‌లో తక్షణ కాల్పుల విరమణ అవసరం

డి.జె.మోహన్‌రావు

ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు, సూడానీస్ ఆర్మ్ ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి, తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పని చేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాలవైపు వెళ్లడానికి అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సూడాన్, పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికిపైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది. కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుయన్ హై కమిషన్ నియమించిన మానవ హక్కుల నిపుణులు నొయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు, అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరు పక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శిం చడం చాలా కీలకం అన్నారు. జాతిపరంగా ప్రేరేపించబడిన హింస, ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, అనుబంధ అరబ్‌మిలీషియా ఆఫ్రికన్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకుపైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతోసహా మానవతా సహాయం రక్షణ అవసరం. సూడాన్ అత్యంత సారవంతమైన భూమి. లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్నశత్రుత్వాలు, నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు, బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉందని నొయిసర్ పేర్కొన్నారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45మంది సహాయ కార్మికులు చంపబడ్డారు. లేదా నిర్బంధించబడ్డారు. దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత, మానవతా సిబ్బంది సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది. పౌరులను రక్షించే ప్రాథమికబాధ్యత కలిగిన సూడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా చూడాలి. ●

# అయోమయంలో ప్రజాపాలన దరఖాస్తుదారులు!

కైలసాని శివప్రసాద్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీల లబ్ధిదారుల ఎంపికకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇటీవల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అభయహస్తం గ్యారంటీలకు ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులలో కోటీ పది లక్షల మంది అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోగా మిగిలిన వారు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం చేసుకోవడం గమనార్హం. అభయహస్తం గ్యారంటీలలో మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న కోటిమందికి పైగా మహిళలు ఆపథకాల అమలుకు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలోఈ పథకాలను అమలుచేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిపై దరఖాస్తు దారులలో అనేక అనుమానాలు ఉన్నాయి. స్పష్టత లోపించిన దరఖాస్తుఫారం దరఖాస్తుదారుల డేటా ఎంట్రీలో అధికారులు అనుసరించిన నిర్లక్ష్యవైఖరి, దరఖాస్తు పరిస్థితి తెలుసుకునేందుకు హడావుడిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని చేయని వెబ్‌సైట్ దానికి ప్రధాన కారణం. దరఖాస్తు ఫారంలో పూర్తిగా స్పష్టత లోపించింది. ప్రజాపాలన దరఖాస్తు ఫారంచూడగానే సామాన్యమానవునికి సైతం అనేక అనుమానాలు తలెత్తుతాయి. అందుకు తగ్గట్టుగానే దరఖాస్తుఫారంలో ప్రభుత్వం వారు అడిగిన వివరాలలో మొదటి దాంట్లోనే దరఖాస్తుదారులకు అనేక అనుమానాలు కలిగాయి. మొదటి వివరంలో దరఖాస్తుదారుని పేరు అడుగుతూ బ్రాకెట్లోఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దాని కింద ఇచ్చిన ఐచ్చికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని దానిఅర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని మహిళ వివరాలు అడుగుతూ బ్రాకెట్లో ఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దానికింద ఇచ్చినఐచ్చికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని అర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని వివరాలు అడుగుతూ అదనపు కాలం ఉండాలి. ఆ కాలం లేదు. కనుక రాష్ట్రవ్యాప్తంగా వేలాది పురుషులు వారి పేరుమీద దరఖాస్తు నింపుకుని గంటల తరబడి క్యూలో నిల్చొని దరఖాస్తు సమర్పించారు. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళకు ఇచ్చే 2500 రూపాయలు అవసరమైన వారు టిక్కుకొట్టమని దరఖాస్తులో ఐచ్చికంలో ఇచ్చారు. మహిళల బ్యాంకు ఖాతా వివరాలు అడగలేదు. దాంతో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేసే ఆర్థిక సాయం. బ్యాంకుల ద్వారా చేస్తారా? ఎలా చేస్తారు అనే అనుమానాలు మహిళల్లో బలంగాఉన్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంకొరకు గ్యాస్ నంబర్, గ్యాస్ డీలర్ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలిండర్‌లు వాడుతారు. అనే వివరాలు అడిగారు. సంబంధిత గ్యాస్ బిల్ మాత్రం అడుగలేదు. సంవత్సరానికి కుటుంబానికి అవసరమైన సిలిండర్‌లు 500 రూపాయలకు ఇస్తారా? లేక పరిమితి సంఖ్యలోఇస్తారా? పరిమిత సంఖ్యలో ఇస్తేఎన్ని సిలిండర్‌లు ఇస్తారు? అనేటువంటి ఈ పథకంలో ఉన్న అనేక అనుమానాలకు ఇంతవరకు స్పష్టతలేదు. రైతు భరోసా పథకం కింద ఇచ్చే పదిహేను వేల రూపాయ ఆర్థికసహాయం కొరకు రైతు, కౌలుదారులు, పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సర్వేనంబర్, విస్తీర్ణం వివరాలు అడిగారు. సంబంధిత పత్రాలుమాత్రం అడగలేదు. కొత్తవారు మాత్రమే చేసుకోవాలా ?అనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రస్తుతం రైతుబంధు పొందే రైతులు కూడా వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం రైతుబంధు పొందేవారు తిరిగి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన మూడు రోజుల తరువాత స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అప్పటికే ప్రస్తుతం రైతుబంధు పొందుతున్న వేలాదిమంది రైతులు క్యూలోనిల్చొని రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పింఛను పొందుతున్నవారు మళ్లీ చేయూత పథకానికి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని పొందుపరచిన వారు రైతు భరోసా పథకానికి స్పష్టత ఇవ్వడం విస్మరించడం ఆశ్చర్యకరం. అదే విధంగా వ్యవసాయ కూలీలకు చేసే ఆర్థిక సహాయం కొరకు ఉపాధి హామీ కార్డు నంబర్ అడిగారు కానీ సంబంధిత పత్రం మాత్రం అడగలేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికిఆర్థిక సహాయం కొరకు టిక్కు కొట్టమని దరఖాస్తులో పొందుపరిచారు. దీని ప్రకారం ఇంటి స్థలం ఉన్నవారికే అయిదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అర్థమవుతుంది. ఇంటిస్థలం లేనివారి ప్రస్తావన దరఖాస్తులో ఎక్కడా ప్రస్తావించిన దాఖలాలులేవు. తెలంగాణ రాష్ట్రసాధన కొరకు ఉద్యమాలుచేసిన, అమరులైనవారికి 250గజాల ఇళ్లస్థలం ఉచితంగా ఇచ్చేందుకు వారి యఫ్.ఐ.ఆర్ నంబర్, సంవత్సరం, డెత్ సర్టిఫికెట్ నంబర్‌లు అడిగారు. దానిపై కూడా సంబంధిత కుటుంబాల నుంచి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహజ్యోతి ద్వారా ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి కేవలం విద్యుత్ సర్వీస్‌నంబర్ మాత్రమే అడిగారు. సంబంధిత బిల్లు మాత్రంఅడగలేదు. అభయహస్తం దరఖాస్తు ఫారంకు కేవలం ఆధారకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మాత్రమే జతపరచమని నిబంధన పెట్టారు. కేవలం ఆధార కార్డు, రేషన్‌కార్డులతో అభయహస్తం గ్యారంటీలకు అన్నింటికీ లబ్ధిదారులను ఎలాఎంపిక చేస్తారో మేధావులకుసైతంఅంతు చిక్కడం లేదు. దరఖాస్తుదారుల డేటాఎంట్రీనిజనవరి 17వ తేదీ పూర్తిచేయమని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కేవలం పది రోజులలో కోటికి పైగా దరఖాస్తుల డేటాను ఎంట్రీచేయడం కష్టంగా భావించిన అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటువ్యక్తులకు అప్పగించారు. ప్రైవేటువ్యక్తులచేతిలోని అభయహస్తం దరఖాస్తులుబ్రిడ్జిలపై, రోడ్లపై ద్విచక్రవాహనాలలో తీసుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తెగచెక్కర్లు కొట్టాయి. ఇకనైనా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న తప్పులను సరిదిద్ది, విధి విధానాలపై స్పషత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన అర్హులైన దరఖాస్తు దారులందరికీ అభయహస్తం గ్యారంటీలు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చిలకలూరిపేట వైకాపా అభ్యర్థి రాజేష్

## -వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి వెల్లడి

చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా మల్లెల రాజేష్‌నాయుడు పోటీ చేస్తారని వైసిపి ఎంపి, రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సామాజిక సాధికార బస్‌యాత్ర కార్యక్రమం సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. 175 అసెంబ్లీ స్థానాలలో బస్‌యాత్ర చేసి వైసిపి అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆశీస్సులతో చిలకలూరిపేట అసెంబ్లీ నుండి మల్లెల రాజేష్‌నాయుడు పోటీచేస్తున్నారని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.



# విజయవాడ వార్త

## స్పందన.కు 116 ఫిర్యాదులు

విజయవాడ క్రైం, జనవరి 29, ప్రభాతవార్త: సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డిసిపి వేజెండ్ల అజిత 116 ఫిర్యాదులను స్వీకరించారు. దివ్యాంగులు, వృద్ధుల వద్దకు ఆమె స్వయంగా వెళ్ళి వారి నుండి ఫిరా ్యదులను స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మహిళల ఆర్థిక సాధికారితకు చేయూత

విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త :గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో రుతుక్రమ సమస్యల పరిష్కారానికి దాల్మియా భారత్ ఫౌండేషన్ (డిబిఎఫ్) నాబార్డ్, ఎన్ఏబి ఫౌండేషన్ సహకారంతో మై ప్యాడ్ ప్రాజెక్ట్ కడప జిల్లాలో ప్రారంభించినట్లు దాల్మియా సిమెంట్ భారత్ లిమిటెడ్ యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్‌సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. రుతుస్రావం సమయంలో మహిళల పరిశుభ్రత అవసరాలకు సంబంధించిన ఈ క్లిష్టసమస్యను పరిష్కరిస్తూ న్యాప్‌కిన్‌లను రూపొందించడం తమ ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామంలో శానిటరీ న్యాప్‌కిన్ తయారీ యూనిట్ స్థాపించామన్నారు.



## గ్రామ స్వరాజ్యానికే సచివాలయాలు

వత్సవాయి జనవరి 29 ప్రభాత వార్త : ప్రభుత్వ పాలనను పల్లెలోని ప్రజల వద్దకు చేర్చేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గారు అన్నారు. జగ్గయ్యపేట నియోజవర్గం, వత్సవాయి మండలం ఇందుగుపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందుతుందన్నారు. గత తెలుగుదేశం పాలనలో ఎటువంటి సంక్షేమ కార్యక్రమం అందేది కాదని జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టేవారిని అన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాన్ని స్థాపించి ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లారన్నారు. స్థానిక తెలుగుదేశం నాయకులు ఇందుగుపల్లి గ్రామ ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వనికుండా కోర్టులో కేసులు వేస్తున్నారని చెప్పారు. సొంత ఇల్లు లేనివారికితప్పకుండా స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్పందన.కు 8 అర్జీలు దాఖలు

నందిగామ, జనవరి 29 ప్రభాత వార్త : సోమవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో జరిగిని స్పందన కార్యక్రమంలో మొత్తం ఎనిమిది అర్జీలు దాకనినట్లు ఆర్డీవో పి సాయిబాబు మీడియాకు తెలిపారు. దాఖలాలైనార్టీలు వివరాలు. 6 రెవెన్యూ డిపార్ట్మెంట్ సంబంధించిన అర్జీలు, 1 పోలీస్ డిపార్ట్మెంట్ సంబందించిన మున్సిపల్ డిపార్ట్మెంట్ చెందిన అర్జీలు అందినట్లు వారు తెలిపారు.

## శివరాత్రి ఆలయ పనులకు బహిరంగ వేలం

నందిగామ ,జనవరి 29 ప్రభాత వార్త : నందిగామ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సుఖ శ్యామలాంబ సహితరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి, శివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకొని 1 పూల దండలు, పువ్వులు అలంకరణ, 2 విద్యుత్ దీపాల అలంకరణ, 3 షామియానా కుర్చీలు వగైరాలు, 4 పూజా సామాగ్రి ప్రొవిజన్స్,5 దేవాలయానికి పెయింటింగ్ వర్క్సుకు, 6 మైకు సౌండ్ సిస్టంకు ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి ఒకటో తేదీన సీల్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్చార్జిఈవో గంగాధర్ తెలిపారు. ఫిబ్రవరి 19 తేదీ నుండి 28వ తేదీ వరకు స్వామివారి కల్యాణానికి, మార్చి 8తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి 1 తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా జరిగే సీల్ టెండర్ కం బహిరంగ వేలం లో ఆసక్తి గలవారు పాల్గొనాలని ఈవో తెలిపారు.

## పేట నియోజకవర్గంలో రూ.1100 కోట్లతో ప్రజలకు సంక్షేమ పథకాలు

చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:చిలకలూరిపేట నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలోని ప్రజలకు తాను శాసనసభ్యురాలిగా, మంత్రిగా ఉన్న ఈ కాలంలో 1100 కోట్ల రూపాయిలతో సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం ద్వారా అందచేశామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. సోమవారం సాయంత్రం సామాజిక సాధికార యాత్రలో భాగంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద నిర్వహించిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. సభ ప్రారంభంలో జిల్లా వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి మల్లెల రాజేష్ నాయుడును సభకు పరిచయం చేశారు. అనంతరం వేదికపైనుంచి శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌తో కలిసి వేదికముందు ఆశీనులయ్యారు. వేదికపై కేవలం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు సంబందించిన నాయకులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కూర్చున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రానున్న కాలంలో తన వంతు కృషిచేస్తానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, రానున్న ఎన్నికలలో వైసిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు, పాల్గొన్న అతిధులందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణానికి 900 కోట్ల రూపాయిలతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేసుకుంటున్నామని, త్వరలో దానిని ముఖ్యమంత్రి జగన్‌చేత ప్రారంభింపచేస్తామని తెలిపారు. 150 కోట్ల రూపాయిలతో పట్టణంలో అమృతపథకం చేపట్టినట్లు వివరించారు. అదేవిదంగా పట్టణంలో ఎస్‌సి, బిసి, కాపులకు భవననిర్మాణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు కబరస్థాన్ ఏర్పాటుచేయడం కోసం తన స్వంత నిధులు కోటి రూపాయిలు వెచ్చించి రెండెకరాలు పొలం కొనడం జరిగిందన్నారు.



## భూగర్భ డ్రైనేజి సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త: స్పందనలో ఎక్కువ శాతం భూగర్భ డ్రైనేజి సమస్యలున్నాయని, యుజిడి వర్కర్స్ చేసిన సమ్మె కారణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి వాహనాలు నిలిచిపోవడం ముఖ్య కారణమని, దీనికి పరిష్కారదిశగా స్పెషల్ టీంలతో అన్ని డ్రైనేజి ట్రంక్ లైన్స్‌తో



పాటు సర్వీస్ లైన్స్‌లను కూడ క్లీన్ చేస్తున్నామన్నారు. ప్రజలకు భూగర్భ డ్రైనేజి సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందనలో 19 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరికొన్ని ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ నుండి వచ్చాయన్నారు. విజయవాడ నగరపాలక సంస్థకే కాక ప్రతి మున్సిపాలిటీకి ఎదురవుతున్న ప్రధాన సమస్య దోమలని, దీనికి ముఖ్య కారణం గత 20 రోజులుగా కాలువలను శుభ్రపర్చకపోవడమన్నారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి తగిన చర్యలు తీసుకొని కాలువలను క్లీన్ చేయించి దోమల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా పారిశుధ్య కార్మికులు రోడ్లను ఊడ్చిన తర్వాత కాలువలను శుభ్రపర్చేలా కాక ముందుగా కాలువలను శుభ్రపర్చి ఆ తర్వాత రోడ్లను ఊడవాల్సిందిగా ఆదేశాలిచ్చారు. మలేరియా శాఖకు యాంటీ లార్వా ఆపరేషన్స్ కోసం అదనంగా ఆయిల్‌ని ఇవ్వడం ఫాగింగ్‌ను పెంచడం లాంటి ఆదేశాలు ఇచ్చామన్నారు.

## పేదల పెన్నిధి సీఎం : జగన్

వత్సవాయి జనవరి 29 ప్రభాత వార్త : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిసూనత వారికి అండగా ఉంటుంటె చంద్రబాబు మాత్రం తన కొడుకును సీఎం చేసేందుకు కష్టపడుతున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఎద్దేవా చేశారు. జగ్గయ్యపేట నియోజికవర్గం, వత్సవాయిలో గాంధీ సెంటర్ నందు మండల సమాఖ్య ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, వారి సతీమణి విమాలభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కర్యాక్రమంలో ఎంపీ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెత్తందారుల కోసమే పనిచేస్తాడని విమర్శించారు. జన్మభూమి కమిటీల ద్వారా పచ్చ చొక్కల వారికే పథకాలు



అందిచేవారిని అన్నారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికి పారదర్శకంగా పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. సామినేని ఉదయభాను లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడం జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. ఆయన చేస్తున్న ఎనలేని అభివృద్ధికిప్రజలందరూ మరోకసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఉదయభాను ఎంతో సమర్ధతం కలిగిన నాయకులను కొనియాడారు. మరోసారి జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉదయభాను ఎమ్మెల్యేగా ఎంపీగా తాను ఎంపీగా ఉంటే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లామని తెలిపారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్కా చెల్లెమ్మలను మోసం చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగు దఫాలలో రుణమాఫీ చేసి మహిళల పక్షపాతి నిలిచారని కొనియాడారు. ఈసారి ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి తన మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్లోకి వస్తున్నారని ఆయిన మాటలు నమ్మి మహిళలు మోసపోవద్దని అన్నారు. వత్సవాయి గ్రామానికి 70 కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చామన్నారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ మహిళల పక్షపాతిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోకసారి ఆదరించాలని కోరారు. డ్వాక్రా మహిళల కష్టాలు తీర్చిన వ్యకినత జగన్మోహన్ రెడినడ మాత్రమేనని అన్నారు. జగ్గయ్యపేట నియోజవకర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉదయభాను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రానున్న ఎన్నికలకు ఎన్నో కుయుక్తులు పన్నుతారని అవి ప్రజలందరూ నమ్మకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మస్తానయ్య దర్గా వద్ద భక్తుల సందడి

గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త : హాజరత్ కాలే మసా ్తన్ ఫా అవులియా 132వ ఉరుసు మహోత్సవాలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి, 5రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం గంధాన్ని భక్తులకు పంపిపెట్టారు. సాయంత్రం దీపారాధనలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. దర్గాను సందర్శించిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. ధర్మకర్త రావి రామ్మోహనరావు, దూండేశ్వరీలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఏబివిపి నూతన కమిటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 29, ప్రభాతవార్త : ఏబివిపి నూతన కమిటీ ఎంపిక జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా సోద్ కో కన్వీనర్ రమాకాంత్ హాజరై నూతన కమిటిని ప్రకటించారు. విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీగా చింతల మోహనరావు, అధ్యక్షురాలిగి దావులూరి హర్షిత, పిజి 2వ సంవత్సరం, విశ్వవిద్యాలయం కార్యదర్శి కె.మణికంఠ పిజి 1వ



సంవత్సరం, ఉపాధ్యాక్షుడిగా పి. హేమంత్‌రామ్, కే. వి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దేదిప్య, యుగంధర్, మహిళా ఇన్‌చార్జీగా దువ్వ త్రివేణి, సోషల్ మీడియా కన్వీనర్‌గా హారీష్, హాస్టల్ ఇన్‌చార్జీగా జి. ఓబుల్‌రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జీగా వాసు, కేశవ, దుర్గాప్రసాద్‌లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు పవన్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన కళాపరిషత్ నాటకోత్సవాలు

గుంటూరు కల్చరల్, జనవరి 29, ప్రభాతవార్త : గుంటూరు కళాపరిషత్ శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన నాటకోత్సవాలు సోమవారంతో



ముగిశాయి. ఇంద్రధనస్సు, డిమాన్‌క్రసీ, కౌశల్య సుప్రజారామ, నాటికలు జనరంజకంగా ప్రదర్శితమయ్యాయి. ఆలోకం పెద్దబ్బయ్య, రాజామోహన్, రవీంద్రరెడ్డి, పూర్ణ, శివరామకృష ్ణ, సైదా తదితరులు ముగింపు సభలో పాల్గొన్నారు.

## కీలకవృద్ధి రంగాలపై ఐఐటి కాన్పూర్ సంసిద్ధం

విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త బి ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను కలిగి వున్న కీలకవృద్ధి రంగాలపై దృష్టిపెట్టడానికి ఐదేళ్ళ కాలానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కాన్పూర్‌తో శాంసంగం ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశోధన ప్రాజెక్టులు ఆరోగ్యం, విజువల్, ఫ్రేమ్‌వర్క్, బి2బి భద్రత, జనరేటివ్, ఎఐ, క్లౌడ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల వంటి ప్రాంతాలను విస్తరించి వుంటాయన్నారు. శాంసంగ్ ఇంజనీర్లకు క్లౌడ్ టెక్నాలజి వంటి అధునాతన సాంకేతికతలో నైపుణ్యాలాభివృద్ధికి ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందన్నారు.

## పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

విజయవాడ(గవర్నర్‌పేట), జనవరి 29, ప్రభాతవార్తఫ విద్యార్థుల పోటీ పరీక్షలకు కావల్సిన రీజనింగ్, అర్థమేటిక్, ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ తదితర పుస్తకాలను అర్థమయ్యే రీతిలో ప్రత్యేక యాప్‌ను తయారుచేసి విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని, బ్రహ్మాస్ అకాడమీ చేసే ఈ సామాజిక సేవను ప్రతి పేద విద్యార్థి ఉపయోగించుకోవాలని అకాడమీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి కోరారు. బందరు రోడ్ లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సోమవారం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను



బ్రహ్మాస్ అకాడమీ వారు బహూకరించారు. సుమారు రూ.10వేల విలువ గల పుస్తకాలను ఉచితంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యంవిడిటి నగేష్‌కు అందచేశారు. అనంతరం పోటీ పరీక్షలను ఎదుర్కోడానికి పరీక్షల్లో నెగ్గడం కోసం సలహాలు, సూచనలు అందచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ, కార్యదర్శి ఎంవిడిటి నగేష్, గ్రేడ్-1 అధికారిణి రమాదేవి, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంతర బడ్జెట్‌లో దిగుమతి సుంకం తగ్గించాలి

విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త: ఈ మధ్యంతర బడ్జెట్‌లో విలువైన లోహాల దిగుమతి సుంకాన్ని తగ్గించాలని కోరుతున్నట్లు బీమాగోల్డ్ ప్రై. లి ఎండి విష్ణుశరణ్‌భట్ ఒక ప్రకటనలో తెలిపారు. రత్నాలు, ఆభరణాల రంగంలోని కళాకారులకు నైపుణ్యకారులకు ఈ సుంకం తగ్గింపు వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## గ్రూప్ 2 అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 29, ప్రభాతవార్త : యూనివర్సిటీ ఎస్‌ఎఫ్ఐ కమిటి ఆధ్వర్యంలో గ్రూప్ 2 పోటీ పరీక్షల అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ సోమవారం వర్సిటీలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈనెల 31న యూనివర్సిటీలో గ్రూప్ 2 అభ్యర్థులు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు కావలసిన అవగాహన కలిగించేలా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సులో ప్రధానవక్తగా ప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో అభ్యరు ్ధల సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ సంతోష్, సెక్రటరీ ఆదిశేషు, కమిటి మెంబర్ నవిత తదితరులు పాల్గొన్నారు.



## నేటినుంచి వాలీబాల్ టోర్నీ

వీర్లపాడు జనవరి 29 ప్రభాత వార్త : వీరులపాడు గ్రామానికి చెందిన కామ్రేడ్ వట్టి కొండ నాగేశ్వరరావు (జగన్నాధం) 29వ వర్ధంతి సందర్భంగా మండల స్థాయిలో వాలిబాల్ టోర్నమెంట్సానికవాసిరెడ్డి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం, గురువారాలలో క్రీడా పోటీలు జరుగుతాయని మాజీ ఎంపీటీసీ సభ్యులు నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వట్టికొండ చంద్రమోహన్ ప్రభాతవార్తకు సోమవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ టీము పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రీ ఫీజు 300 రూపాయలు సోమవారం సాయంత్రానికి చెల్లించాలని క్రీడాకారులు తమ టీము పేర్లను నమోదు చేయించుకోగలరిన. వారు సూచించారు.

## ముగిసిన ఐదు జిల్లాల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్, జనవరి 29, ప్రభాతవార్త : గుమ్మడి పవన్‌కుమార్ స్మారక ఐదు జిల్లాల స్థాయి ద్వితీయ షటిల్‌బ్యాడ్మింటన్ పోటీలు స్థానిక గుంటూరు క్లబ్‌లో ఘనంగా ముగిశాయి. సుదూర ప్రాంతాల నుండి అనేకమంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 50జట్లు పోటీల్లో పాలొ ్గనడం విశేషం. మొత్తం మూడు విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. ఓపెన్ క్యాటగిరిలో రేపల్లెకు చెందిన మునీ ర్, ధనుష్‌లు ప్రధమస్థానం, గుంటూరు కు చెందిన విజయసాయిరెడ్డి, హేమంత్ ద్వితీయస్థానం, నాన్ మెడలిస్ట్ విభాగంలో ఖాదర్ మస్తాన్, నవీన్ లు ప్రధమస్థానం, జితేంద్ర, భాషా లు ద్వితీయసా ్థనం సాధించారు. బిగినర్స్ విభాగంలో సూర్యతేజ, మనోజ్‌లు ప్రధమస్థానం, రిశ్వంత్, శివాలు ద్వితీయ స్థానంలో గెలుపొందారు. నగదు, మెమోంటో లను క్లబ్ సభ్యులు గోలి శ్రీనివాసరావు, పెప్సీ రమేష్, బాలకృష్ణారెడ్డి, డాక్టర్ నేహా, వైష్ణవి, సతీష్, రవి, అంకయ్యలు విజేతలకు అందజేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులకు కూడా అందజేయడం విశేషం, ఇలాగే ప్రతిఏడాది ఈ పోటీలు నిర్వహిస్తామని పవన్‌కుమార్ మిత్రమండలి సభ్యులైన సతీష్‌చంద్ర, రాము, ఖాదర్, కిరణ్, జితేంద్ర, హేమంత్, వివేక్‌లు తెలిపారు.

## అమెజాన్ నూతన ఆవిష్కరణలు

విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త : కొత్తసంవత్సరం ముంగిట నిలిచిన తరుణంలో, జీవితంలోనూ అమెజాన్ ఫ్యాషన్ పై లేటెస్ట్ ట్రెండ్లను అందుబాటులోకి తెచ్చినట్లు అమెజాన్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

## వైకాపా సత్తా ఎలాంటిదో రాజ్యసభ ఎన్నికల్లోనే తేలనుంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి29,(ప్రభాతవార్త): రాష్ట్రంలో వైసిపి సత్తా ఏమిటో ఫిబ్రవరి నెలాఖరున జరుగనున్న రాజ్యసభ ఎన్నికల్లో మరోసారి తేలిపోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం రాజమండ్రిలో నిర్వహించిన రా కదలిరా బహిరంగసభలో



ప్రత్తిపాటి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సొంత పార్టీ శాసనసభ్యులను కాపాడుకోవడానికి అపసోపాలు పడుతున్న జగన్‌పార్టీ పరిస్థితి రాజ్యసభ ఎన్నికల పోలింగ్ నాటికి అందరి కళ్లకు కట్టే అవకాశం ఉందన్నారు. అది గమనించే పార్టీ వీడిన శాసనసభ్యులను బెదిరించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ అవేవీ ఫలించే అవకాశమే లేదని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యేల కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి చావుతప్పి కన్ను లొట్టబోయిందని, రాజ్యసభ ఎన్నికల్లోనూ అదేవిధంగా పునరావృతం అవుతుందన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గ కాతేరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభ ఏర్పాట్లను జోన్2 ఇన్‌చార్జి గా ఉన్న ప్రత్తిపాటి రెండు రోజులముందే అక్కడికి చేరుకొని బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా బహిరంగసభకు టిడిపి అభిమానులు, కార్యకర్తలు పోటెత్తడంతో రాకదలిరా సభా ప్రాంగణం నిండిపోయింది. ప్రజలు పెద్దసంఖ్యలో విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల షెడ్యూలు వివరాలు వెల్లడవటంతో వైకాపా అధిష్ఠానం గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఇంటినే చక్కదిద్దుకోలేని వారికి మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి ఓటేయమని అడిగే నైతిక హక్కు ఏక్కడిదని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

## కన్నా ప్రచారసభలో రాళ్లదాడికి ప్రత్తిపాటి ఖండన

చిలకలూరిపేట,జనవరి29,(ప్రభాతవార్త): వైకాపా అంటేనే రౌడీలు, గంజాయి బ్యాచ్ పార్టీ అని మరోసారి నిరూపితమైందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు ప్రోద్బలంతో వైకాపా గూండాలు, గంజాయి ముఠా, అధికార మదంతో తొండపి గ్రామంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణపై చేసిన హత్యాయత్నమే అందుకు నిదర్శనం అని ప్రత్తిపాటి అన్నారు. పోలీసుల సమక్షంలోనేదాడి జరగటం, వారు కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం రాష్ట్రంలో వైకాపా అరాచకపు పాలనకు అద్దం పడుతుందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంపై రాళ్ల వర్షం కురిపించడమంటే ప్రజాస్వామ్య ప్రక్రియను కూడా హత్యచేయాలనే దురుద్దేశంతోనే ఈ దాడి చేసినట్లు స్పష్టం అవుతుందన్నారు. తొండెపి ఘటనకు మంత్రి అంబటి, వైకాపా నాయకత్వంతోపాటు స్థానిక పోలీసులదే పూర్తిబాధ్యత అని ప్రత్తిపాటి తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి దాడిచేయడం చూస్తూంటే అంతా పథకం ప్రకారమే జరిగిందని, ఈ ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. రాజకీయ ప్రక్రియనే ప్రమాదంలో పడేస్తున్న ఇలాంటి వరుస ఘటనల నేపథ్యంలో ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోవాలని, కోడ్ వచ్చేవరకు ఆగకుండా ముందే కనీసం పోలీస్ వ్యవస్థనూ వారి నియంత్రణలోకి తీసుకురావాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. లేదంటే ప్రతిపక్షాలు లేని ఎన్నికల ప్రక్రియకు అర్థం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వైకాపాకు ఓటమి భయంతో, తెలుగుదేశానికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూడలేక వైకాపా వాళ్లు తెలిసిన హింసా మార్గాన్ని ఎంచుకున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, జగన్ పాదయాత్ర చేసినప్పుడు నాడు అధికారంలో ఉన్న తేదేపా ఇదే పని చేసిఉంటే నేడు వైకాపా మిగిలిఉండేదా అని ఆయన ప్రశ్నించారు. ఇలా ఎన్నిదాడులు చేసినా,వాళ్లు తల్లక్రిందులుగా తపస్సు చేసినా, సత్తెనపల్లిలో గాని, రాష్ట్రంలోకాని వైకాపా గెలిచే ప్రసక్తేలేదని ప్రత్తిపాటి ఘంటాపథంగా చెప్పారు.

## సమ్మైఖ్య సంఘాలకు గ్రామ అంతర్గత పనుల అప్పగింతపై అవగాహన

యడ్లపాడు, జనవరి 29, ప్రభాతవార్త : కమ్యూనిటీ సిస్టమ్ ద్వారా గ్రామ సంఘాలచే ఏర్పాటు చేయబడిన గ్రామ జల సంఘం కమీటీలతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో జల్ జీవన్ మిషన్



కార్యక్రమం క్రింద అప్పగించని జెజెఎమ్ పనులలో మిగిలిఉన్న పనులలో కొంత భాగాన్ని అప్పగించడం అంటే పార్టు ఏ క్రింద అంతర్గత పంపిణీ మరియు ఫంక్షనల్ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్‌లు వంటి వాటి సంబంధించి స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు గ్రామ సంఘాలకు అవగాహన కలుగజేసారు. ఈ సందర్భంగా గ్రామాలలో మిగిలిన అంతర్గత పనులను సంఘాల ద్వారా కమిటీలు ఏర్పాటుచేసి వాటిని పూర్తిచేయు నిమిత్తం అవగాహన కలుజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి వరూధిని, అర్‌డబ్ల్యూఎస్ ఎఇ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుతో అయోమయంలో రైతులు


యడ్లపాడు, జనవరి 29, ప్రభాతవార్త : ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకారణంగా మబ్బులు కమ్మి వర్షం వస్తుందేమోన్న అయోమయంలో పడిపోయారు రైతులు. ఇప్పటివరకు కోసిన మిర్చి అరబోయటం జరిగిందని, అవి ఎండుతాయిలే అనుకుంటే ఒక్కసారిగా వాతావరణంలోని మార్పులతో మబ్బులు కమ్మటం అంతలోనే ఎండరావటం జరుగుతుందని, రాత్రిపూట పడుతున్న



మంచు కారణంగా కాయలు తడవకుండా పట్టలు కప్పుదాము అనుకొనక తప్పటం లేదని అయితే ఇంకా కాయ కోయటానికి సిద్దంగా పొలంలో ఉన్నదని, కొంత కోసి కళ్ళాలలో అరబెట్టి ఉన్న మిరపకాయలను తడవ కుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వర్షాం పడితే మాత్రం తడవకుండా ఉండటం లేదంటున్నారు. మండల పరిధిలోని జగ్గాపురం, జాలాది, తుర్లపాడు, సందెపూడి, యడ్లపాడు ప్రాంతాలలో శన పంట సాగులో ఉన్నది. అదేవిధంగా మిర్చి పంటను మిగిలిన గ్రామాలలో సాగు అవుతుందని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. శనగ పైరు కొన్ని గ్రామాలలో తుది దశకు చేరుకున్నదని, కొన్ని గ్రామాలలో పీకి నూర్పిడికి పొలంలో సిద్దంగా ఉన్న సమయంలో ఈ మబ్బులు చూసి బెంబేలు ఎత్తుతున్నారు. పంట తడిచేస్తేమాత్రం క్రమేణా గింజ నాని బూజు పట్టి పూర్తిగా దెబ్బతినే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దీనివలన పంట చివరి దశలో వర్షం పడితే పూర్తినష్టాన్ని చవిచూడక తప్పదంటున్నారు. మరి కొందరు మాత్రం వర్షం పడితే ఎంత ఉపయోగం ఉంటుందని వారి వాదన. ఈ ఏడాది రైతుల పరిస్తితి పూర్తిగా దయనీయమైన పరిస్తితులు నెలకొని వారికి దెబ్బమీద దెబ్బతగులుతుండటంతో కొలుకోలేని స్తితిలో ఉన్నామని, తెచ్చిన అప్పులు పరిస్తితిని తలుచుకుంటే బాధకలుగుతుందని పలువురు రైతులు చెపుతున్నారు.

## రాజకీయ లబ్ధి కోసం దాడి డ్రామా : మంత్రి అంబటి

సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : కేవలం రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశంపార్టీ నాయకులు రాళ్ళ దాడి డ్రామా ఆడుతున్నారని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం రాళ్ళ దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న అధికారపార్టీ నాయకులను ప్రభుత్వ



ఆసుపత్రిలో ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తన ఆధ్వర్యంలో దాడి జరిగిందని అబద్దాలు చెప్పడం ఘోరంగా ఉందన్నారు. తొండపి గ్రామం ప్రారంభం నుండి ఉద్రిక్తతగా ఉండేదన్నారు. గత ఎన్నికల్లో తమ పార్టీ ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు ఆ గ్రామానికి వెళ్తే అక్కడ తమపై టిడిపి రాళ్ళ దాడి చేసిందన్నారు. రాజకీయంగా ఇటువంటి సంఘటనలు జరిగిన సమయంలో అందరూ సంయమనం పాటించాలన్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కల్పించినా చట్టపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక



సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మైనార్టీ నాయకులు పలువురు సోమవారం టిడిపిలో చేరారు. షేక్.షరీఫ్, ఎస్.ఎం.సైదాలు పొన్నూరులో జరిగిన రా కదలిరా బహిరంగ సభలో మాజీమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. పార్టీ ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకొని ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారికి చంద్రబాబునాయుడు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత

మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్తః మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు తన తండ్రి బాల వెంకయ్య జ్ఞాపకార్థం మంగళవారం మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన పట్టణంలోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అల్లి సురేష్, సేవా సమితి అధ్యక్షుడు గాదె కిరీటిరెడ్డి, జక్కిరెడ్డి మర్రెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి అరుణ, పాపిరెడ్డి, అందుగుల చంద్రయ్య, సర్పంచ్ నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి, శౌరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సెబ్ అధికారులు దాడులు

మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్తః పట్టణంలోని రింగు రోడ్డు ప్రాంతంలో మంగళవారం సెబ్ అధికారులు దాడులు జరిపారు. పట్టణానికి చెందిన దేవళ్ల భూలక్ష్మి అనే మహిళ 10 లీటర్ల నాటుసారా కలిగి ఉండడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. భూలక్ష్మిని న్యాయాధికారి ఎదుట హాజరుపరుచగా రిమాండ్ విధించినట్లు సెబ్ అధికారులు తెలిపారు.

## మునిసిపల్ కమిషనర్ రమణబాబుకు సన్మానం



మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్తః మున్సిపలన రమణబాబును మంగళవారం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రమణబాబు ఉత్తమ సేవా అధికారిగా అవార్డును అందుకున్నారు. పట్టణాభివృద్ధికి కమిషనర్ చేస్తున్న కృషిని స్కూల్ యాజమాన్యం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, శ్రీధర్ గుప్తా, హరీష్ చంద్ర, డాక్టర్ సదాశివరాజు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పాలనలతోనే బీసీలకు న్యాయం

దుర్గి, జనవరి 29, ప్రభాతవార్త : బీసి వర్గాలకు న్యాయం జరగాలంటే టిడిపితోనే సాధ్యమని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం దుర్గి సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగిన దుర్గి, కారంపూడి మండలాల జయహో బీసి కార్యక్రమంలో ఆయన



పాల్గొని మాట్లాడారు. బీసిల అభ్యున్నతికే తెలుగుదేశం పార్టీ పాటుపడుతుందన్నారు. చంద్రబాబునాయుడు బీసిలకు పెద్దపీట వేస్తున్నారని, బీసిలను అక్కున చేర్చుకున్న పార్టీ టిడిపి పార్టీ అన్నారు. బీసిలను హతమార్చిన ప్రభుత్వం వైసిపిదేనన్నారు. నాలుగు సంవత్సరాలలో మాచర్ల నియోజకవర్గం జరిగిన అభివృద్ధి ఏమిటో ఎక్కడా కనిపించటం లేదన్నారు. ఒక సారిగా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తానన్నారు. కలసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసి నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, మద్దాల గంగాధర్, మేకల సాంబశివరావు, పుల్లయ్య, వేణు, దేవరగట్టు బ్రహ్మయ్య, దుర్గ రామాంజనేయులు, మాచర్ల హనుమంతురావు, ఒర్సు కోటేశ్వరరావు, సింగు నాగేశ్వరరావు, సురేష్, నాగేశ్వరరావు, మున్నా రాంబాబు, బాలకృష్ణ, కృష్ణవేణి, సాంబశివరావు, బొమ్మనబోయిన రాంబాబు, కొమెర దుర్గారావు, గుండాల శ్రీనివాసరావు, చింతకాయల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నా లక్ష్మీనారాయణపై దాడికి ఖండన

రాజుపాలెం, జనవరి 29 ప్రభాతవార్త : మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణపై దాడిని మండల టిడిపి ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి సోమవారం ఖండించారు. 1980 నుంచి లక్ష్మీనారాయణ రాజకీయాల్లో ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీలు స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందన్నారు. కన్నా లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని ఉన్మాద చర్యగా అభివర్ణించారు. జిల్లా అధికార ప్రతినిధి టి.భవన్నారాయణ మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులే దాడి చేసి మళ్ళీ వారే నాటకాలు ఆడుతున్నారని తెలిపారు. సంయుక్త కార్యదర్శి తిరుమలశెట్టి మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రత్యర్థులను బయపెట్టే సంస్కృతి మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు అంచుల అనేష్‌కుమార్, బత్తిని శ్రీనివాసరావు, మణికంఠ, పున్నారావు, సాంబశివరావు, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## మార్కెట్‌యార్డు కార్యదర్శి ఇస్మాయిల్‌కు సత్కారం




సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా వ్యవసాయ మార్కెట్ డిపార్ట్ మెంట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎస్.ఎం.ఇస్మాయిల్‌కు ఉత్తమ అధికారి అవార్డు రావడాన్ని పలువురు అభినందించారు. ఆయనకు ఈ సందర్భంగా ఘనం గా సత్కారం చేశారు. మండల వ్యవసాయశాఖ అధికారులు, సభ్యులు, యార్డు ఛైర్మన్ పెండెం బాబురావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ అందరి సహకారంతో అవార్డును సాధించానని తెలిపారు.

## కన్నా లక్ష్మీనారాయణపై దాడికి ఖండన

సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని పిరికిపంద చర్యగా పార్టీ ఎస్.సి.సెల్ నాయకులు బందారు నాగరాజు, బలిజేపల్లి సురేష్‌కుమార్, మార్క్, ఆశీర్వాదం, కాంతారావు, వెంకట్రావు, గిప్సన్, చింతపల్లి అజయ్,





ప్రభుదాసు, లాజర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఖచ్చితంగా జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామన్నారు.

**టిడిపి లీగల్ సెల్ ఖండన...** ప్రజాక్షేత్రంలో కన్నా లక్ష్మీనారాయణను ఎదుర్కొనలేక రాళ్ళ దాడికి పాల్పడ్డారని టిడిపి లీగల్ సెల్ నాయకులు అన్నారు. సమావేశంలో నాయకులు పూజల వెంకటకోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, సంగీతరావు, ఆదినారాయణ, జయరాం, వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మహిళలకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం

నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళకు అండగా వారి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టౌన్‌హాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా జరుగుతున్న ఆసరా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజర య్యారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు అనేక పథకాల ద్వారా ప్రభుత వ్ం ఆర్థిక చేయూతను ఇస్తుందన్నారు. నూటికి 90 శాతం మందికి పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వై.ఎస్.జగన్‌దేనని అన్నారు. నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో 1205 స్వయం సహాయక సంఘాలు వైఎస్సార్ ఆసరా పథకంలో లబ్ది పొందాయన్నారు. 11,185 మంది డ్వాక్రా మహిళలకు రూ.9.4 కోట్లు ఈ పథకంలో అందజేశామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ జనాల వద్దకు వస్తారని తెలిపారు. 2019 వరకు చంద్రబాబు డ్వాక్రా మహిళలకు ఇవ్వవలసినవి ఎగగొట్టి పోతే సిఎం జగన్ రూ.25,570.80 కోట్లను డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా అందజేశారని తెలిపారు. రుణమాఫీ పేరుతో టిడిపి మోసం గతంలోనే ప్రజలకు అర్థమైందన్నారు. నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటివరకు డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రూ.35.90 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మాడుగులలో దళిత యువకునిపై జరిగిన దాడిపై కేసు నమోదు చేయాలి : ఎమ్మార్పీయస్

నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త : గురజాల మండలం మాడుగుల గ్రామంలో దళిత యువకునిపై జరిగిన దాడిపై ప్రభుత్వం స్పందించాలని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసును నమోదు చేయాలని ఎమ్మార్పీయస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో



తోటి విద్యార్థులతో కలిసి జామకాయలు కోసేందుకు వెళ్ళిన కుర్రాడిపై అదే గ్రామంలోని అగ్రవర్ణానికి చెందిన రైతు దాడి చేయడం జరిగిందన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దెబ్బలుతిన్న బాధితుడు చికిత్స పొందుతున్నా పట్టించుకునేవారు లేరన్నారు. బాధితుడు పేరుపోగు ప్రసాదరావు గురజాల పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘటన జరిగి 40 రోజులు కావస్తున్నా చర్యలు తీసుకోలేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని మీరయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.ప్రసాదరావు, మార్క్, కోటయ్య, యోహాను, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : టిడిపి

నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త : ప్రభుత్వ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో



ఆయన అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారపార్టీ అండతోనే నియోజకవర్గంలో అక్రమ రేషన్, గంజాయి, మట్టి, గుట్కా వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. అధికారపార్టీ అవినీతిపై ఇప్పటికే తాము అనేకమార్లు సాక్ష్యాలతో తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. 2024 ఎన్నికల్లో అధికారపార్టీకి ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. అధికారపార్టీ నాయకుల ఆస్తులకు సైతం రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు నాయకులు పులిమి రామిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**వి.రెడ్డిపాలెంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ ...**

మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ అరవింద్‌బాబు నిర్వహించారు. ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సంపూర్ణ మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను మత్తులోనే ఉంచుతున్నారన్నారు. ధర్మయుద్ధం మొదలైందన్నారు. ప్రభుత్వానికి 74 రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. మాటల ముఖ్యమంత్రేనని చేతల ముఖ్యమంత్రి కాదని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి కన్నాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త : మాజీమంత్రి కన్నాపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అక్రమంగా దాడి చేయడాన్ని ఖండించి మంత్రి అంబటి రాంబాబు ప్రోత్సాహంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి వెళ్తుండగా



తొండపి గ్రామంలో వైకాపా ఈ దాడికి పాల్పడిందన్నారు. అధికారపార్టీ నుండి తెలుగుదేశంపార్టీలోకి నాయకులు మారుతుండటంతో తట్టుకోలేక వైకాపా మూకలు ఇటువంటి దాడికి తెగబడ్డాయన్నారు. పథకం ప్రకారం లైట్లు ఆపివేసి భవనాలపై నుండి రాళ్ళ వర్షం కురిపించారన్నారు. ఈ దాడిలో కన్నా లక్ష్మీనారాయణ పిఏ స్వామి తలకు గాయమైందన్నారు. శ్రీధర్, నాగేశ్వరరావు తదితరులకు గాయాలైనట్లు తెలిపారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.

## ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో ఆహ్వాన వేడుకలు

నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో సోమవారం బిఫార్మసీ నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కె.వరలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాలలో భారతదేశం ఫార్మా రంగంలో ప్రథమస్థానంలో రాణిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి



ఫార్మా రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అన్ని రకాల సదుపాయాలతో అందిస్తున్నామన్నారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.లక్ష్మిసురేఖ, డాక్టర్ కిరణ్, డాక్టర్ ఫిరోజ్, ఆర్.సునీత తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా పోలీస్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

నరసరావుపేట టౌన్, జనవరి 29 ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యడ్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సొలస గ్రామానికి చెందిన మహిళ కోటేశ్వరరావు అనే వ్యక్తి దగ్గర ఆరు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశారు.




అయితే ఆ స్థలాన్ని మరొకరికి కూడా కోటేశ్వరరావు విక్రయించాడని తెలిపారు. మాచర్ల మండలం లచ్చమ్మ బావి గ్రామానికి చెందిన అంకయ్య మిర్చిని బత్తుల నాగేశ్వరరావుకు విక్రయించగా సదరు వ్యాపారి మోసం చేసినట్లు తెలిపారు. ఆయా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు.

# తాజాగా వండాలంటే..



**వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి తెచ్చుకుంటాం. కొనేటప్పుడు ఒక్కోదాన్నీ ఏరికోరి తాజాగా కొంటాం కానీ, వాటిని సరిగా నిల్వ చేయకపోవడం వల్ల రెండు రోజులకే వడలిపోతుంటాయి. అలా కాకూడదంటే...**

- మారిన జీవనశైలితో కూరగాయల్ని ముందే తరిగి పెట్టుకోవాల్సిన పరిస్థితి అందరిదీ. అయితే,. అవి రంగూ, రుచీ పోకుండా ఉండాలంటే.. కాస్త నిమ్మరసాన్ని వాటిపై చల్లి డీప్ ఫ్రిజ్‌లో పెట్టండి. అంతేకాదు, వీటిని ఎయిర్‌టైట్ కంటైనర్లలో పెట్టాలి. లేదంటే వెంటనే పాడవుతాయి.
- . అన్ని రకాల కూరగాయ ముక్కల్ని కలిపి ఒకే బాక్సులో పెట్టొద్దు. ఎందుకంటే అవి ఒక్కోటీ ఒక్కో తత్వాన్ని కలిగి ఉండి త్వరగా చెడిపోతాయి. అలానే, ఉల్లిపాయ, వెల్లుల్లిలను వేటికవే విడిగా భద్రపరచాలి. వీటిని ఫ్రిజ్‌లో పెట్టేకంటే.. పొడిగా, గాలి ధారళంగా తగిలే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది.
- ఇతర కూరగాయలతో పాటు బంగాళాదుంపలను నిల్వ చేస్తే త్వరగా కుళ్లిపోతాయి. బదులుగా వాటిని వెల్లుల్లితో కలిపి పెట్టండి. ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.
- క్యారెట్ పై భాగాన్ని తీసేసి, గాలి చొరని డబ్బాల్లో వేసి ఫ్రిజ్‌లో పెట్టాలి. టొమాటోలు కుళ్లిపోకుండా ఉండాలంటే. జిప్‌లాక్‌కవర్‌కి చిన్న చిన్న రంధ్రాలు చేసి లోపల పెడితే చాలు. చాలా రోజులు వాడుకోవచ్చు.
- అల్లాన్ని ఫ్రిజ్‌లో పెడితే బూజు వచ్చేస్తుంది. బదులుగా చిన్న కుండలో మట్టిని వేసి అందులో వేయండి.
- కరివేపాకు, కొత్తిమీరలను కలిపి దాయకండి. వాటిని కడిగి పొడి వస్త్రంపై ఆరనిచ్చి ఆ తర్వాత గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో పెడితే సరి. సువాసననీ తాజాదనాన్నీ కోల్పోవు. ❑

# శ్రీరాముని కథను చిత్రాల ద్వారా..



**ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవాలన్నది ఆమె చిన్ననాటి కల. పెళ్లై భర్తతో అడుగు పెట్టిందేమో మట్టి ఇంట్లో ! పెద్దగా చదువుకుందీ లేదు. అలాంటావిడ ప్రభుత్వం తరఫున ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులెన్నో చేపట్టే స్థాయికి చేరుకున్నారు. దేశమంతా ఆసక్తిగా చూస్తోన్న అయోధ్య రామమందిర ప్రారంభ క్రతువులో భాగమవ్వడమే కాదు.. శ్రీరాముని కథను ఈ తరానికి చిత్రాల ద్వారా అందిస్తున్నారు. మసూమా రిజ్వీ.. మన తెలుగు ఆడపడుచు ప్రయాణమిది !**

ప్రవాసీ భారతీయ కేంద్ర భవనం.. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులను ఒక తాటిపైకి తేవడం, వారి ప్రయాణం, విజయాలను అందరితో పంచుకునేలా ఏర్పాటు చేసిన వేదిక. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తీర్చిదిద్దడానికి ప్రపంచవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించారు. చివరగా ఇద్దరు ఎంపికయ్యారు. రెండు నెలల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యం.. విదేశీ నిపుణుడు అసంభవం అంటే.. ఆయనతోపాటు ఎంపికైన తెలుగమ్మాయి మసూమా రిజ్వీ ఆ సవాలుని స్వీకరించడమే కాదు. విజయవంతంగా తీర్చిదిద్ది, ప్రధాన మోదీ సహా అందరి అభినందనలూ అందుకున్నారు. మసూమ పుట్టింది తూర్పుగోదావరి జిల్లా. మధ్య తరగతి కుటుంబం.. 19 ఏళ్లకే పెళ్లి అయ్యింది. భర్త సైనికుడు. చిన్నప్పటి నుంచీ ఇళ్లను తీర్చిదిద్దడమంటే ఇష్టమామెకు. ఎన్నో కలలతో భర్త వెంట దేశ సరిహద్దుకు వెళ్తే.. మట్టి గోడలు, గడ్డి పైకప్పున్న ఇల్లు చూపించారు. నిరాశపడ్డా తప్పని పరిస్థితి అందమైన ఇంటి కల మాత్రం బలంగా నాటుకుపోవడంతో తిరిగి చదువుకోవాలనుకున్నారు. అందుకే ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సులు చేశారు. సహజ ఆసక్తి వల్లేమో తన ఆలోచనలతో ఇట్టే మెప్పించేవారీమె.

అంతేకాదు. సంప్రదాయాలకు విలువనిస్తూనే తక్కువ బడ్జెట్‌లో అందంగా తీర్చిదిద్దుతారన్న పేరును తెచ్చుకున్నారు. అయితే ఓ సంఘటన మాత్రం ఆవిడ దారిని మార్చింది. మసూమకి పురాతన కట్టడాలంటే ఇష్టం. ఓసారి వాటికి గోడలకు వేసినట్టుగా రంగులు వేయడం చూసి తట్టుకోలేకపోయారు. ఆపబోతే చేదు అనుభవం ఎదురైంది. అది ఆవిడను పురాతన వస్తువులు, కట్టడాలను భద్రపరిచే, ఎగ్జిబిషన్లు వగైరా నిర్వహించే క్యూరేటింగ్ వైపు నడిపింది. దానిలో దానితోపాటు పిహెచ్‌డి. మ్యూజియాలజీ కోర్సులూ చదివారు.

**చరిత్ర చదివి....** ఆర్ట్ మనసుకు సంబంధించింది. దీనికి నిర్ణీత వేళల్లో పనిచేయడం తగదని నమ్మిన ఆమె 2007లో బెలిటాను ప్రారంభించారు. పురాతన కట్టడాల పునరుద్ధరణ ప్రాజెక్టులెన్నో చేపట్టారు. రాష్ట్రపతి భవన్, మానిక్‌షా సెంటర్, దీన్‌దయాళ్ మ్యూజియం, ఆర్ట్ ప్రాజెక్టులు వంటి ప్రభుత్వ ప్రాజెక్టులు ఆమెకు పేరు తెచ్చిపెట్టాయి. స్పేస్ డిజైనింగ్ అంటే అందంగా కనిపించేలా ఖరీదైన ఫర్నిచర్, పెయింటింగ్‌లపై దృష్టిపెట్టడమే కాదు. మనసుపైనా ముద్ర వేయాలనుకుంటా. అందుకే దానికి సంబంధించిన చరిత్ర చదువుతాననే మసూమ దేశంలోని ప్రముఖ డిజైనర్లలో ఒకరిగానేకాదు. ఆసియాలోనే ఉత్తమ క్యూరేటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు.





**మహిళల కోసం....** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడి విమానాశ్రయాన్ని తీర్చిదిద్దారు మసూమ. బాల్యం నుంచి అయోధ్య చేరేవరకూ రాముని జీవిత ప్రయాణాన్ని కలంకారీ, పటచిత్ర, రాజారవివర్మ చిత్రాల్లో తీసుకొస్తున్నారీమె. దేశవ్యాప్తంగా 100 మంది కళాకారులతో పనిచేస్తోన్న మసూమ మొదటి ప్రాధాన్యం మహిళలకే. వారిని ప్రోత్సహించడం తన కర్తవ్యమనే ఆవిడ. గ్రామీణ మహిళా కళాకారులకు మెంటారింగ్ చేయడమే కాదు. ఉపాధినీ చూపిస్తున్నారు. పలు ఎన్‌జిఒలతోనూ కలసి పనిచేస్తున్నారు. ఖాళీ సమయాల్లో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుంటారు. ఉన్నది ఒకటే జీవితం ఏదైనా ఇప్పుడే చేయాలనుకుంటా. కాబట్టే 50 ఏళ్ల వయసులో పిహెచ్‌డి చేశా. మిమ్మల్ని మీరు నమ్మండి. కలలు కనే ధైర్యం చేయండి చాలు. కోరుకున్నది సాధిస్తారంటారీమె. ❑

# అమ్మాయి ఎదుగుతోందా ?



కొంతమంది అమ్మాయి చిన్నప్పుడు వాగుడుకాయలా ఉండే వారు ఒక్కసారి మాట్లాడటమే మానేస్తారు. పిల్లలెదుగుతున్నప్పుడు వచ్చే ఈ మార్పులను గుర్తించాలంటున్నారు నిపుణులు. ఎంత ఎదిగినా తల్లికి పిల్లలెప్పుడూ చిన్నపిల్లలానే కనిపిస్తారు. అది సహజం. పిల్లలకు ఏం తెలియదు. నేను చెప్పే కానీ చేసుకోలేరు అనుకుంటారు అది మన అమాయకత్వం. అందుబాటులో ఉన్న సాంకేతికత, విద్యావిధానం, మారుతున్న సంస్కృతి వంటివన్నీ పిల్లను ప్రభావితం చేస్తున్నాయి. దాంతో వారి ఆలోచనా విధానం, విశ్లేషణ విస్తృతమవుతోంది. ఇవన్నీ వాళ్లని మానసికంగా బిజీ చేస్తుంటాయి. దాంతో వాళ్లు కాస్త మౌనంగా ఉండొచ్చు. ఆ సమయంలో వారిని అర్థం చేసుకోవాలి. అంతేకానీ నిందించొద్దు. పిల్లలు నెమ్మదిగా సర్దుకుని జరిగింది చెబుతారు.

**నిర్లక్ష్యం వద్దు ..** పిల్లలకేం సమస్యలుంటాయని అనుకోవద్దు. ఆ వయసుకు సంబంధించినవెన్నో ఉంటాయి. మనకు తేలికగా అనిపించొచ్చు కానీ.. వాటి నుంచి బయటకు రావడం తెలియక అయోమయానికి గురవుతారు. అలాంటప్పుడు వాళ్ల కోసంలోంచి అర్థం చేసుకుని సలహాలు, సూచనలివ్వండి. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూనే, ఎలా ముందడుగు వేస్తే అనుకున్న లక్ష్యాలను సాధంచగలరో మృదువుగా వివరించండి. బదులుగా.. తిట్టడం మొదలుపెట్టారనుకోండి. మరోసారి మీవరకూ రాకుండా.. సొంత నిర్ణయాలు తీసుకుంటారు. అలాగని వాళ్ల ప్రతిచిన్న విషయంలోనూ తలపెట్టకుండా.. వాళ్లకు కొద్దిగా స్పేస్ ఇవ్వడం మంచిది. మొత్తానికి ఒక స్నేహితురాలిలా వ్యవహరిస్తే మంచిది. ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సివస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు. ❑

# తియ్యటి బిర్యానీ

ఒడిశా ప్రసిద్ధ వంటల్లో 'కనికా స్వీట్' ఒకటి. దీన్నే 'స్వీట్ పులావ్' అని కూడా అంటారు. ఎలా చేయాలంటే ఓ కప్పు బాస్మతి బియ్యాన్ని అరగంట సేపు నానబెట్టి, వడకట్టి పక్కనుంచుకోవాలి. కడాయిలో రెండు టేబుల్‌స్పూన్ల నేతిలో.. చారెడు జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లను వేయించి, పక్కకు తీయాలి. అదే కడాయిలో బిర్యానీ ఆకులు2, యాలకులు 5, లవంగాలు 4, స్టార్ మొగ్గలు 2, అంగుళం దాల్చిన చెక్క ముక్క, ఒక చెంచా మిరియాలు. చారెడు ఎండుకొబ్బరి ముక్కలు వేసి వేయించాలి. దానికి నానబెట్టిన బియ్యం జత చేసి.. కొద్దిసేపు వేయించాలి. అందులో పసుపు, తగినంత ఉప్పు, నాలుగు టేబుల్ స్పూన్ల పంచదార, జీడిపప్పు, పిస్తా, కిస్మిస్‌లు, ఇంకో చెంచా నెయ్యి వేసి కలియతిప్పాలి. రెండు కప్పుల నీళ్లు పోసి



మూత పెట్టి, సన్నసెగ మీద ఉడికించాలి. అంతే ఘుమఘుమలాడే తియ్యటి కనికా లేదా స్వీట్ పులావ్ సిద్ధమైపోతుంది. మరీ తీపి, మరి కారం కాకుండా మధ్యస్తమైన రుచి కోరుకునేవారికి ఇది చాలా నచ్చుతుంది. ముఖ్యంగా చలికాలం నోటికి హితవుగా ఉంటుంది. జలుబును నిరోధిస్తుంది. ఈ ఒడిశా వంటకాన్ని ఇతర రాష్ట్రాల వారు కూడా ఇష్టంగా తింటారు. ❑

# లావెండర్ ఆకులతో..

సువాసనభరితమైన లావెండర్‌ను పరిమళాల తయారీలో వాడుతారన్నది తెలిసిందే వీటిని ఇండోర్ ప్లాంట్స్‌గా కూడా పెంచరుతారు. అయితే పువ్వులకే కాదు లావెండర్ ఆకుల్లో కూడా అనేక ఔషధగుణాలున్నాయట. అవేంటో తెలుసుకుందాం.

**ఒత్తిడి తగ్గిస్తుంది...** లావెండర్ ఆకులతో కషాయం చేసి తాగితే ఒత్తిడి తగ్గుతుంది. తాజా ఆకులను కొన్నింటిని తీసుకుని సన్నగా కట్‌చేసి వేడినీటిలో వేసి ఐదునిమిషాలుంచి వడకట్టాలి. ఈ కషాయాన్ని తీసుకోవడం వల్ల ఒత్తిడి దరిచేరదు. అంతేకాదు డెజర్ట్‌లు, సలాడ్‌లలో సన్నగా తరిగిన లావెండర్ ఆకులను చేర్చుకుంటే ఆహారానికి కొత్తరుచిని తేవడమే కాదు, మంచి సువాసననూ జోడిస్తుంది.



**. సహజ క్లీనర్ :** గ్లాస్ టేబుళ్లనూ తలుపుల్ని శుభ్రం చేయడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి. ఈ ఆకుల్లోని యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఫంగల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయవు. దీనికోసం ఒకగాజు సీసాలో వెనిగర్, తాజా, లేదా ఎండిన లావెండర్ ఆకులను వేసి వారం రోజులు ఉంచాలి. తర్వాత వడకట్టి ఈ మిశ్రమంతో గృహోపకరణ వస్తువుల్నీ శుభ్రం చేయవచ్చు. అంతేకాదు, కొన్ని ఆకులను పొడి చేసి కారు, రూమ్‌లలో ఎయిర్‌ఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు.

**నిద్రపుచ్చే దిండ్లు :** దీని సుమాసన ఒత్తిడి తగ్గించి సుఖనిద్రకు దోహదపడుతుంది. ఎండిన లాండెండర్ ఆకులను తీసుకుని చిన్న చిన్న దిండ్ల మాదిరిగా కుట్టి వాటిని తలగడలుగా ఉపయోగించవచ్చు. ఇది ఆరోమాథెరపీగా పనిచేస్తుంది.

**కండరాలకు ఉపశమనం :** మీరు మీ ఇంట్లోనే స్పా అనుభూతిని పొందాలంటే మాత్రం ఇది ఓ సారి తప్పక పాటించాలి. ఇంట్లో దొరికే ఎప్సమ్‌సాల్ట్‌కి కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్‌ని, ఎండిన ఆకులని కలిపి కొన్ని నిమిషాలుంచి తర్వాత వినియోగించాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి తగ్గ కండరాలకు ఉపశమనం లభిస్తుంది. ❑

# ఇంట్లోనే జిమ్ కావాలంటే..

**ఫిట్‌నెస్ సాధించాలంటే జిమ్‌కే వెళ్లాలా? వేల కొద్దీ డబ్బు ఖర్చు పెట్టి శిక్షణలో చేరాలా? అంటే.. ఆ అవసరం లేదంటున్నారు నిపుణులు. తక్కువ ఖర్చుతోనే ఇంట్లోనే ఓ మినీ జిమ్‌ను ఏర్పాటుచేసుకోవచ్చంటున్నారు. తద్వారా జిమ్ తరహా అనుభూతిని పొందడంతో పాటు ఖర్చునూ అదుపు చేసుకోవచ్చంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాంరండి..**

- ఇంట్లోనే జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలంటే ముందుగా గుర్తుంచకోవాల్సి విషయం. ఇంట్లో ఎంత ఖాళీ ప్రదేశం ఉందని! దీనికోసం ప్రత్యేకంగా ఓ గదిని కేటాయించగలరా? లేదంటే బాల్కనీలో ఏర్పాటుచేసుకుంటారా? అనేది నిర్ణమించుకోవాలి. అప్పుడే ఆ ప్రదేశాన్ని బట్టి జిమ్‌ను ఏర్పాటుచేసుకోవడం సులువవుతుంది.
- జిమ్ సెంటర్లో మాదిరిగా ఇంట్లోనూ అన్ని రకాల ఫిట్‌నెస్ మెషినరీ ఉండాల్సిన అవసరం లేదు.



దానివల్ల ఇంట్లో ప్రదేశం, డబ్బు.. రెండూ వృథా! కాబట్టి మీరు చేరుకోవాల్సిన ఫిట్‌నెస్ లక్ష్యమేంటోముందు నిర్ణయించుకోండి. అందుకు ఉపయోగపడే జిమ్ మెషినరీ గురించి నిపుణుల్ని అడిగి తెలుసుకుంటే. దాన్నే ఇంట్లో ఏర్పాటుచేసుకోవచ్చు. దీంతో పాటు ఒక యోగా మ్యాట్ తీసుకుంటే.. పులప్స్, పుషప్స్.. వంటి నెలపై చేసే వ్యాయామాలకు అనువుగా ఉంటుంది.

- జిమ్ మెషినరీపై డబ్బు వృథా ఎందుకు అనుకునే వారు.. ఇంట్లో ఉండే కొన్ని రకాల వస్తువుల్నీ వ్యాయామాల కోసం ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు.. బరువైన వస్తువుల్ని వెయిట్ లిఫ్టింగ్ కోసం, పుషప్స్ కోసం బాస్కెట్ బాల్, జంపింగ్ కోసం స్కిప్పింగ్ రోప్, కార్డియో వ్యాయామాల కోసం మెట్లనూ ఉపయోగించచ్చు.
- ఫిట్‌నెస్ మెషినరీని ఎంచుకునే వారు. ఒకే మెషీన్‌తో విభిన్న రకాల వ్యాయామాలు చేయగలిగేలా మల్టీపర్పస్ మెషీన్స్‌ని ఎంచుకుంటే డబ్బు. ఇంట్లో స్థలం.. రెండూ ఆదా అవుతాయి. ఉదాహరణకు.. స్టెబిలిటీ బాల్‌తో కోర్ వ్యాయామాలు, యోగా.. వంటివి సాధన చేయచ్చు.
- ఇంట్లో జిమ్‌ను ఏర్పాటుచేసుకోవాలనుకునే వారు.. ఆ ప్రదేశంలో గాలి, వెలుతురు, ధారాళంగా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే. వ్యాయామం చేసే క్రమంలో శరీరం చెమటలు కక్కుతుంది. ఇలాంటప్పుడు గాలి తగలకపోయినా చిరాగ్గా అనిపిస్తుంటుంది. అలాగే సహజసిద్ధంగా బయటి నుంచి వచ్చే వెలుతురు మనసును ఉత్తేజితం చేస్తుంది.
- . సొంతంగా చేసే వ్యాయామాలే కాదు.. నిపుణుల ఆధ్వర్యంలో చేసే వర్కవుట్లు . వాటి కోసం నిపుణులు నిర్వహించే ఆన్‌లైన్ తరగతుల్ని ఫాలో అయితే ఖర్చు తగ్గుతుంది. ఈ క్రమంలో సంబంధిత జిమ్ మెషినరీని ఇంట్లో ఏర్పాటుచేసు కోవడం తప్పనిసరి.
- . కొంతమంది ఇంట్లో గార్డెన్ ఉంటుంది. అలాంటి వారు తమ జిమ్ మెషినరీని ఆ పచ్చటి చెట్ల మధ్యలో ఏర్పాటుచేసుకోగలిగితే.. ఇటు మానసికోల్లాసం, అటు ఇంట్లో స్థలం కూడా ఆదా అవుతుంది. ఇక ఈ సదుపాయం లేని వారు తాము ఏర్పాటుచేసుకున్న జిమ్ ప్రదేశంలో ఇండోర్ ప్లాంట్స్ అమర్చుకోవచ్చు. మానసికోల్లాసం కోసం ఆ ప్రదేశాన్ని తమకు నచ్చినట్లుగా అలంకరించుకోవచ్చు.❑

# పర్ణశాల



**పర్ణశాల పేరు వింటేనే** అడవుల్లో ఉండే ప్రకృతి సౌందర్యం అక్కడ సంచరించే జంతు జాలం. కొలనులు, కొండల కోనల జలపాతాలు, కళ్ళముందు కనిపిస్తాయి. అటువంటి పరిసరాల్లో వెదుళ్ళు తాటాకులతో నిర్మించబడే కుటీరమే పర్ణశాల. సాధారణంగా మహా మునులందరూ తమ తపోభంగం కాని ప్రదేశంగా, అరణ్యాలలో నివాసాలు ఏర్పరుచుకుని అక్కడ లభించే కందమూలాలను ఆహారంగా గ్రహిస్తూ, ప్రశాంత జీవనం గడుపుతూ ఉంటారు. రాజకుమారులైన సావిత్రి సత్యవంతులు, దమయంతి నలుడిని. సీత రాముడవని వివాహామాడి, వైభవంగా బ్రతికే అవకాశాలున్నా, అందమైన పర్ణశాలలలో, ఆనందంగా ముంగిట ముగ్గులు, లతలు రకరకాల పూవులు, కుందేళ్ళు, లేళ్ల మధ్య సంచరిస్తూ ,పతి



పరిచర్యలతో రాచరిక భోగాలు మరిచారు. అలాగే అత్రిమహాముని అనసూయ, గౌతముడి అహల్య, భర ద్వాజుడు వంటి మహానీయులు వనవాసంతో తపోనిష్ఠలతో భగవంతుడి కృపకు పాత్రులు అయితరించారు. వీరి మనుగడ పర్ణశాలే. ఒక, రామాయణ కాలంలో త్రేతాయుగ పురుషోత్తముడు శ్రీరాముడు, తల్లి కైకేయి కోరిక మేరకు, సతిసీత, సోదరుడు లక్ష్మణుడితో అయోధ్యను వీడిఅరణ్య వాసం పదునాలుగు సంవత్సరాలు పర్ణశాలలో కాలం గడపడం రామాయణకావ్యంలో ప్రధాన ఘట్టంగా ప్రసిద్ధి చెందడం పురాణాలకే పరాకాష్ట. సీతాపరహరణం, హనుమంతుడి మైత్రి సూర్పణఖ పరాభవం, వారి దుర్మరణం ఈ సంఘటనలన్నీ సీతా రాములకు పర్ణశాల పరిసరాలలో జరిగినట్లు, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నిరూపణగా ఎన్నో ఆనవాళ్ళు అక్కడ కనిపించడం విశేషం. అందుకే ఏడేటా భద్రాచలం పుణ్య క్షేత్రంలో సీతారామ కల్యాణాలు కనువిందు కలిగిస్తాయి. అగ్ని ప్రవేశ అనంతరం, పునీతమయిన సీత, అయోధ్యలో శ్రీరామపట్టాభిషేకం కాగానే మహారాణిగా, భోగ భాగ్యాల జీవితం లభించిన తరుణంలో, గర్భవతియైన ఆమెను రాముడు వరంకోరుకోమని అడిగినప్పుడు జానకీమాత తిరిగి వన వాసంలో ఉండాలని అభిలషించగా, రాజ్యంలో ఒక చాకలి నిందనుసాకుగా తీసుకుని సీతను అడవికి పంపగా, అక్కడ సీత వాల్మీకి ఆశ్రమంలో ఆశ్రయం పొంది లవకుశులకు జన్మ ఇవ్వడంతో పర్ణశాలలోనే, కవలలు, శ్రీరాముడి లీలలు వర్ణింస్తూ భక్తి గానం చేయడం కర్ణపేయం. శ్రవణానందం. ఇలా శ్రీరాముడు వివిధ ప్రదేశాలలో పర్ణశాలలు నిర్మించుకుని 14 సంవత్సరాలు గడుపగా అవి అన్నీ దేవాలయాలుగా, పుణ్యక్షేత్రాలుగా భక్తులకు దర్శనీయ స్థలాలుగా రూపొంది తరతరాలను అలరింపచేస్తున్నాయి. మన పూర్వీకులు సైతం, పేదవారిలా గుడిసెలలో ఆనందమయ జీవితం కుటుంబాలు వచ్చే పోయే బంధువులతో, గడిపిన కాలం కుటీరం వంటి, పర్ణశాలలను తలపించేలా ఉండేవి ఇంటి ముందు శుభ్రం చేసి, కళ్ళాపి చల్లి, ముగ్గులువేసి, పూలు కూరగాయల మొక్కలు పెంచి, ఒకరి కొకరు సాయాలతో సంతోషంగా ఉండేవారు. తదుపరి వాటి స్థానంలో మేడలు, మిద్దెలు, ఆ తరువాత ఆధునికంగా ఫ్లాట్స్ నిర్మించుకునే స్థాయికి రావడంతో పూరిపాకలు కనుమరుగై ఒకేచోట పలు కుటుంబాలు నెలకొని, పర్ణశాలలపేరే వినపడదు. అడవులకేగే తాపసులులేరు. ఇవన్నీ కాలానుగుణంగా జరిగే పరిణామాలు ఏది ఏమైనా అంతా మన మంచికే అన్నట్లుగా మార్పులు మనుషుల్లో ఏర్పడి అన్నీ దేవుడి కలికాలలీలలుగా భావించాలి. ❑

- యం.వి. రమణకుమారి

ఆధ్యాత్మికం

# నుదుటిపైకి జారేలా..



ముఖానికి అందం తెచ్చి పెట్టేవి శిరోజాలే. అందుకే యువతరం ఎప్పటికప్పుడు కొత్తరకాల హెయిర్‌కట్స్‌ని ప్రయత్నిస్తూ మరిసిపోతుంటుంది. అలాగన ఇతాజా ఫ్యాషన్లను అనుసరించడమే కాదు. ముఖాకృతికి తగ్గట్లుగా ఎంచుకోవడమూ ముఖ్యమే అంటారు ఫ్యాషన్ నిపుణులు. అందుకోసం కొన్ని సూచనలూ చేస్తున్నారు.

**బ్రో లెంగ్ బ్యాంగ్స్ :** గుండ్రటి, కోల, పలకల ముఖాకృతి కలవారికి ఈ స్టైల్ బాగుంటుంది. కనుబొమలపై వరకూ వచ్చేలా జుట్టుని ముందు భాగంలో కత్తిరిస్తారు. ఇవర్లన్నీ అసమానంగా ఉండటమే దీని ప్రత్యేకత. ఈ కట్‌తో జుట్టు, ఒత్తుగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

**మైక్రో బ్యాంగ్స్ :** కురచ జుట్టు, క్రాఫ్ స్టైల్ ఉన్నవారికి ఈ కత్తిరింపు బాగుండుంది. జుట్టుని తక్కువ ఎత్తులో కట్ చేయడం వల్ల నుదురు విశాలంగా కనిపిస్తుంది. ఎటువంటి ముఖాకృతి కలవారికైనా ఈ మైక్రో బ్యాంగ్స్ నప్పుతాయి.

**లాంగ్ కర్టెన్ బ్యాంగ్స్:** ఈ స్టైల్ కట్‌తో జుట్టు కెరటాల్లా తేలియాడుతున్నట్లే కనిపిస్తుంది. ముఖాకృతిలోని లోపాలనూ కనిపించనీయదు. రింగులు తిరిగే కురులున్నవారికి ఇది మరింత మంచి లుక్‌నిస్తుంది.

**ఫేస్ ఫ్రేమింగ్ లేయర్స్ :...** శిరోజాలను మందంగా కనిపించేలా చేస్తుందీ హెయిర్ కట్. ఫేస్‌కి ఇరువైపులా ఉన్న జుట్టుని లేయర్స్‌లా కత్తిరిస్తే ఈ లుక్ వస్తుం ది. కెరటాల్లా కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. గుండ్రటి ముఖాకృతి ఉన్నవారికి మరింత అందాన్ని తెచ్చిపెడుతుంది. ఆధునిక, సంప్రదాయ దుస్తులన్నింటి మీదకూ ఇది మెప్పిస్తుంది. ❑





## కౌంట్‌డౌన్: 200 రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా 'పుష్ప' రూల్స్ బిగిన్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్... ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవటంతోపాటు తనకు జాతీయ స్థాయి అవార్డు తెచ్చిపెట్టిన చిత్రగా పుష్ప నిలిచింది.. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ది రూల్ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. మేకర్స్ సోమవారం అభిమానులకు మరో అప్‌డేట్ ఇచ్చారు.. మరో రెండు వందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతోందని తెలిపారు.. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయ నున్నారు.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు.

# తెలుగు ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు

**'నా సామిరంగ' బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో అక్కినేని నాగార్జున**

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'.. విజయ్ బిన్ని దర్శకుడుగా పరిచయం అయ్యారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆదరణ అందుకుని బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ఈ నేపథ్యంలో యూనిట్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించింది.. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్ కండిషనల్ లవ్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు , అభిమానులకు ధన్య వాదా లు అని తెలిపారు.. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా మీరు ఎపుడూ ప్రేమను పంచుతూనే ఉన్నారని అన్నారు.. మీ చిరునవ్వే నాకు ధైర్యం, అన్నారు. ఎంతో పాజిటివ్‌గా ఉంటూ మాకు థియేటర్ , రిలీజ్ ఇచ్చిన డిస్ట్రిబ్యూటర్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు.. ఈసినిమా ప్రయాణం చాలా అద్భుతంగా జరిగిందని తెలిపారు. అందరూ ఎంతో ప్రేమతో పనిచేశారన్నారు. సెప్టెంబర్ 20న నాన్నగారి పుట్టినరోజున ఆయన విగ్రహావిష్కరణ చేసిన తర్వాత అదే రోజున ఈసినిమాను స్టార్ట్‌చేశామన్నారు.. అపుడే మా నమ్మకం నిజమైందన్నారు. విజయవంతంగా విడుదల చేశామని, అనుకున్న సమయానికి పూర్తిచేయ టానికి కారణం కీరవాణిగారే అని అన్నారు.. మా అందరినీ ప్రోత్సహిం చారని, అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని, ఆషికా రంగనాథ్ తదితరులు మాట్లాడారు.




# ఇండస్ట్రీ, వెబ్, మీడియా అంతా సమష్టిగా పనిచేయాలి

సంక్రాంతి సినిమాల విడుదలపై ఇప్పటికి కూడ కొనసాగుతున్న కొన్ని అంశాల గురించి అదేవిధంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, గిల్డ్ నుంచి కొంతమంది ప్రొడ్యూసర్స్ సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంగతి తెలిసిందే. ఈసంద్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు మాట్లాడుతూ, ముఖ్యమైన



విషయాలను మీడియాతో షేర్‌చేసుకోవటానికి ఏర్పాటు చేయటమైందన్నారు. సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ నుంచి టీజీ విశ్వప్రసాద్ గారు వివేక్‌గారు, హీరో రవితేజగారు ముందుకొచ్చి తమ రిలీజ్‌డేట్ను ఫిబ్రవరి 9కి మార్చుకోవటం జరిగిందన్నారు. ఇపుడు అదే ఫిబ్రవరి 9కి భైరవకోన తమ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసిందన్నారు.. ముందు ఈ విషయం చాంబర్ నోటీసుకు రాలేదని, వచ్చిన వెంటనే ఏ కంటైన్మెంట్స్ అనిల్ సుంకర, రాజేష్ గార్లతో మాట్లాడటం జరిగిందన్నారు. వారు కూడ ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్సును ఒక వారం రోజులు అంటే ఫిబ్రవరి 16కి మార్చుకోవటం జరిగిందని తెలిపారు. సమస్యలన్నింటిపైనా మరో రెండు రోజుల్లో ఈసి మీటింగ్ పెట్టుకుని సమస్యలు అన్నటికి పరిష్కారాలను తీసుకుని మళ్లీ అతి త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిగారిని కలిసి దీని గురించి చర్చించటం జరుగతుందన్నారు. సిఎంగారు స్పందించిన విధానానికి ధన్య వాదాలు తెలుపుతున్నా మన్నారు. కార్యక్రమంలో తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూ సర్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్న కుమార్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వివేక్ కూచిభొట్ల, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్ రాజేష్ మాట్లాడారు.

# టీనేజ్ డ్రామాగా 'మ్యాజిక్'

యువ ప్రతిభను ప్రోత్సహించటంతో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎపుడూ ముందు ఉంటుంది.. గత ఏడాది ఎందరో కొత్త వారిని పరిచయం చేసి మ్యాడ్ చిత్రానిన రూపొందించి విజయం అందుకుంది.. ఇపుడు మరోసారి అలాంటి మ్యాజిక్ చేయటానికి సిద్ధమైంది.. జెర్సీ వంటి క్లాసికల్ సినిమా తర్వాత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పలువురు కొత్తవారిని ప్రధాన పాత్రల్లో పరిచయం చేస్తూ మ్యాజిక్ అనే సెన్సిబుల్ టీనేజ్ డ్రామాతో ముందుకు రావాలని నిర్ణయించారు.. ఈ కథ, త్వరలో జరగబోయే తమ కాలేజీ ఫెస్ట్‌కోసం ఒక ఒరిజినల్ సాంగ్‌ను కంపోజ్ చేయటానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ తిరుగు



తుంటుంది.. ఈసినిమాలో ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే ఎన్నో అంశాలుంటాయి.. గౌతమ్ తిన్ననూరి తాజా చిత్రం కోసం జాతీయ అవార్డులు గెలుచెకున్న సాంకేతిక నిపుణులు పనిచేశారు.. చిత్ర నిర్మాణంలో పాల్గొన్న ప్రతి టెక్నీషియన్‌ను ఈచిత్ర కథాంశం అత్యంత ఆకర్షణీయమైన అంశంగా మారింది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు వారి బిజీషెడ్యూల్స్ మధ్య కూడ ఈచిత్రాన్ని అద్భుతంగా మలిచారు. అనిరుధ్ సంగీతం అందించారు. అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరిపారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సాయి సౌజన్యతో కలిసి సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. 2024 వేసవిలో తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

# థియటర్ నుంచి స్మైల్‌తో బయటకు వస్తారు..

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్ , సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. సిల్లీ మాంక్స్ అనేది కంటెంట్‌క్రియేటింగ్ కంపెనీ..మేం 24 కిస్సెస సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాం.. ఆ సినిమా యూత్‌ఫుల్ మూవీ అయినా మంచి మెసేజ్ ఉంటుంది.. అలాగే హ్యాపీ ఎండింగ్ సినిమా కూడ యూత్‌కు నచ్చేలా ఉంటుంది..



మెసేజ్ ఓరియెం టెడ్‌గా నిర్మించాం.. మేం పలు అంతర్జాతీయ ఫిలింఫెస్టివల్స్‌కు వెళ్తుంటాం.. అక్కడ సినిమాలను గమనిస్తుంటాం.. మేకింగ్, డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ ఎలా చేస్తున్నారనే అంశాలపై స్టడీ చేశాం... సినిమాలకు ప్రమో షనల్ యాక్టివిటీస్‌తోపాటు డిస్ట్రిబ్యూషన్ కూడ చేశాం.. మా వింతగాథ వినుమా, జార్జిరెడ్డి సినిమాలు చేశాం.. ఇపుడు హ్యాపీ ఎండింగ్ మూవీ ప్రాజెక్టు సెట్ చేసి అనుకున్న బడ్జెట్‌లో కంప్లీట్ చేశాం.. కొత్త హీరో కాబట్టి రిలీజ్ తర్వాత మూవీకి వచ్చే రెస్పాన్స్‌ను బట్టి బిజినెస్ చేయాలనుకుంటున్నాం. ఒక సినిమాకు కథ ఇంపార్టెంట్, ఇతర అంశాలు ఎలా ఉన్నా. కథ బలంగా ఉంటే ముందుకు వెళ్లొచ్చు.. హ్యాపీ ఎండింగ్ మూవీ కథలో పొటెన్షియాలిటీ ఉంది. ఈ కథ మీద నమ్మకం పెట్టుకున్నాం.. కొంత ఖర్చు అటూ ఇటూ అయినా రిస్క్‌చేశాం.. ఒక వర్త్‌ఫుల్ సినిమా చేశామని అనుకుంటున్నాం.. హ్యాపీ ఎండింగ్ మూవీ చూస్తే మీరు ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఒక ఆలోచనలో పడతారు.. యష్ మంచి ఆర్టిస్టుకాబట్టి బాగా పెర్ఫార్మ్ చేశాడు.. తన క్యారెక్టర్‌లో ఎమోషన్‌ను చూపించాడు.. హీరోయిన్ కూడ థియేటర్ నుంచి వచ్చిన ఆర్టిస్టే ఆమె నటనకూడ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ యంగ్ టీం కాబట్టి మీ ఎంకరేజ్‌మెంట్ కావాలని కోరుతున్నాను.. ఏషియన్ వారి ద్వారా మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి ఓటిటి తీసుకొచ్చే ఆలోచన ఇపుడు లేదు. రైటర్స్ టీం ఉంది.. వారితో మంచి స్క్రిప్టు చేసి అది సంతృప్తిగా ఉంటేనే కంటెంట్ మేకింగ్‌కు వెళ్తుంటాం, సినిమాల్లోనూ అదే ఫాలో అవుతుంటాం..



న్యూ ఫొటో షూట్ జాన్వీకపూర్

# 'గేమ్ ఆన్' బిగ్ టికెట్ లాంచ్

గీతానంద్, నేహాసోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్... సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా గేమ్ ఆన్ మూవీ బిగ్ టికెట్‌ను నిర్మాత దిల్‌రాజు, నటుడు శ్రీకాంత్ హీరోలు ఆదిసాయికుమార్, అశ్విన్, తరుణ్ లాంచ్ చేసి సినిమా సక్సెస్ కావాలంటూ విషెస్ తెలిపారు.. ఆస్ట్రేలియాలో జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్, కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది.. ఈకార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. మాజీ భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్ హాజరయ్యారు.. ఈసందర భ్ంగా చిత్ర దర్శక, నిర్మాతలు మాట్లాడారు.. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. గేమ్ థీమ్‌లో సాగుతూ యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ ప్రేక్షకులను అలరిస్తాయన్నారు.




# 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి'.. కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల కానుంది.. సోమవారం ఈచిత్రం నుంచి పన్నెండు గుంజల పందిర్ల కిందా.. అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కము ్మలచే విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. దర్శకుడు కుమారస్వామి నాకు చాలా కాలంగా తెలుసు అని అన్నారు. బాగా కష్టపడి పనిచేసే వ్యక్తి అన్నారు. ఈపాటను చూస్తుంటే తెలంగాణ మట్టివాసన కన్పిస్తోందన్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం, పెద్దింటి అశోక్‌కుమార్ సాహిత్యం ఆకట్టుకున్నాయన్నారు.. ప్రతి పెళ్లిలో ఈ పాట విన్పిస్తుందని అనుకుంటున్నానని అన్నారు.. చైతన్యరావు నటన చలా నాచురల్‌గాచేస్తున్నారని అన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, హీరో చైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ పెద్దింటి అశోక్‌కుమార్ తదితరులు మాట్లాడారు.



# ప్రేమికులు చూడాల్సిన సినిమా'

## 'ట్రూ లవర్' టీజర్ లాంచ్‌లో అతిథులు

మణికందన్, శ్రీ గౌరి ప్రియ , కన్న రవి లీడ్ రోల్స్‌లోనటిస్తున్న సినిమా ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ వసీలియన్,మగేష్ రాజ్ వసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్నమైన ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు.. ఈసినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీం ప్రొడక్షన్‌పై స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ ప్రజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర భ్ంగా ఫిబ్రవరి 14న సినిమా రిలీజ్ కానుంది.. సోమవారం



టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, సినిమాను చూపించేది కెమెరాకన్నుతో కాబట్టి మా మీడియా కెమెరామెన్, వీడియో గ్రాఫర్స్ ఫ్రెండ్స్ ద్వారా ట్రూలవర్ సినిమా టీజర్, రిలీజ్ చేయించామని అన్నారు. నేను, మారుతి డబ్బింగ్ సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేశామన్నారు. ట్రూలవర్ ఫస్ట్ కాపీ చూసి తెలుగులో మనమే చేద్దామని అనుకున్నామన్నారు. దర్శకుడు ప్రభురామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించారన్నారు. ఈసినిమా తమిళంతోపాటు తెలుగు, కన్నడ, అన్ని భాషల్లో హిట్ అవుతుందన్నారు.. శ్రీగౌరి ప్రియకు ఈసినిమా మంచి పేరు తీసుకురావాలన్నారు.. ఈసినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 9న విడుదల కానుందని తెలిపారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, దర్శకుడు తను చూసి లైఫ్‌నే తెరకెక్కించాడని అన్నారు. తమిళంలో ఫిబ్రవరి 9న రిలీజ్ అవుతున్న ట్రూ లవర్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైలాగ్స్, లిరిక్ రైటర్ రాకేందు మౌళి, దర్శకుడు ప్రభురామ్, హీరోయిన్ శ్రీగౌరి ప్రియ, హీరో మణికందన్ తదితరులు మాట్లాడారు.

**సుహాస్ హీరోగా నటిస్తున్న 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతోంది శివానీ నాగరం..ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకుడు.. ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ శివాని నాగరం మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే..**

## ఛాలెంజింగ్‌గా అన్పించింది

అంబాజీ పేట మ్యారేజి బ్యాండు లాంటి మంచి మూవీతో టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.. ఒక పెద్ద బ్యానర్‌లో మంచి టీం ఉన్న సినిమాతో పరిచయం కావటం హ్యాపీగా ఉంది.. ఈసినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నా.. టీం అంతా పూర్తి పాజిటివ్‌గా ఉంది.. మాది హైదరాబాద్,.. ఈసినిమా కోసం ఫస్ట్‌టైమ్ మరో ఊరికి వెళ్లాను.. షూటింగ్ అంతా హ్యాపీగా జరిగింది.. 75 రోజుల పాటు అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో ఉన్నాం.. అక్కడి వాతావరణ చాలా బాగుంది.. ఈ మూవీలో మామూలు తెలుగు భాషలోనే మాట్లాడాను.. ఆడిషన్ ద్వారానే ఈసినిమాలో అవకాశం నాకు లభించింది.. ఫస్ట్‌డే షూటింగ్ వరకు నేనే హీరోయిన్ అని నమ్మలేపోయా.. మంచి స్క్రిప్టుతో హీరోయిన్‌గా ఎంట్రీ కావటం నిజంగా లక్కీగా అన్పించింది.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ పేరు లక్ష్మి, ఇందులో కొన్ని ఎమోషనల్ సీన్స్ చేయటం ఛాలెం జింగ్‌గా అన్పించింది.. షూటింగ్‌కు ముందు నెలరోజుల పాటు ముందుగానే ప్రిపేర్ అయ్యా.. ప్రతి డైలాగ్ నేర్చుకున్నా.. ఇంకా పర్ఫెక్ట్‌గా చేయాలని ఉండేది.. ఈ ప్రిపరేషన్‌తో సెట్‌లో నటించటం కష్టంగా అన్పించ లేదు.. రియల్ లైఫ్‌లో నేను కూచిపూడి డ్యాన్సర్‌ని.. పిల్లలకు సంగీతం నేర్పిస్తూ ఉంటా.. అయితే ఈసినిమా పాట పాడటానికి, డ్యాన్స్ చేయటానికి అవకాశం రాలేదు.. యాక్టింగ్ గురించి మొదట్లో తెలియదు.. ట్రైనింగ్ తీసుకున్నా. సుహాస్‌తో వర్క్‌చేయటం హ్యాపీగా అన్పించింది.. కంఫర్ట్‌గా ఉండేది. తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్ అయితే షూటింగ్స్ త్వరగా చేసుకోవచ్చు.. డైరెక్టర్‌గా ఈచిత్రంలో ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉండేలా తీర్చిదిద్దారు.. ప్రతి క్యారెక్టర్ బ్యూటిఫుల్‌గా ఉం టుంది.. హీరోయిన్ గానే కాదు కథలో కీలకంగా ఉండే నటిగా ప్రతిభ చూపించే అవకాశం ఉండే క్యారెక్టర్స్ కూడ చేయాలను కుంటున్నాను.. అవి కథలో అలా వచ్చి వెళ్లేవి కాకుండా ఇంపాక్ట్ ఉండే రోల్స్ అయితే ఓకే చేస్తా.. ఎపిలో ప్రమోషనల్ టూర్ చేశాం.. ప్రజలు చూపించిన అభిమానం మర్చిపోలేను. ఎంతో ప్రేమ చూపించారు.. ట్రైలర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలో నేను చేసిన లక్ష్మి క్యారెక్టర్‌కు మంచి పేరువస్తుందని ఆశిస్తున్నా.. కొన్ని కొత్త ఆఫర్స్ వచ్చాయి. కానీ ఇప్పటిదాకా మరే మూవీ ఒప్పుకోలేదు.. సావిత్రి, శ్రీదేవి, కమల్‌హాసన్, రజనీకాంత్, అల్లు అర్జున్, నాని, సుహాస్, వీళ్లంతా నా ఫేవరేట్ యాక్టర్స్.



# పిల్లల రిపోర్ట్ కార్డ్..మీ విజిటింగ్ కార్డ్ కాదు



## 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోడీ సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. 'మీ పిల్లలను మరొకరితో పోల్చ కూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును తమ సొంత విజిటింగ్ కార్డుగా భావిస్తారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది కరెక్ట్ కాదు' అని తల్లిదండ్రులకు ప్రధాని సూచించారు.

'ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి' అని ఉపాధ్యాయులకు ప్రధాని సూచించారు. 'పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి. ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి' అని విద్యార్థులకు తెలిపారు.

'విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ నాక్కూడా పరీక్ష లాంటిదే' అని మోడీ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా ప్రధాని మోడీ ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొవిడ్ కారణంగా నాలుగో ఎడిషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. యేటా ఈ ప్రోగ్రామ్‌కు విద్యార్థులు, ఒక టీచర్‌తో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.



## ఎవరెస్టు ఎక్కిన రెండేళ్ల చిన్నోడు


**న్యూఢిల్లీ, జనవరి 29:** మాటలు నేర్చుకునే వయసులో బ్రిటీష్‌కు చెందిన రెండేళ్ల బుడ్డోడు టాట్ కార్టర్ అందరినీ ఆశ్చర్యపరిచే పనిచేశాడు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగా టైటిల్‌ను దక్కించుకుని అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకున్న అతి పిన్న వయస్కునిగా టాట్ కార్టర్ నిలిచాడు. గతంలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా టాట్ కార్టర్ సాధించిన విజయంపై అతని తల్లిదండ్రులు సంతోషంలో మునిగితేలుతున్నాడు. ఈ ఘనత సాధించేందుకు టాట్ కార్టర్‌కు శ్వాస సంబంధిత శిక్షణ అందించామన్నారు. దీనికి తోడు టాటన కార్టర్‌కు ఎవరెస్టు అధిరోహణ సమయంలో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందించామన్నారు. టాట్ కార్టర్ తన తల్లిదండ్రులతో పాటు ఎవరెస్ట్ బేస్ కాంప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా టాట్ కార్టర్ తండ్రి ఒక ప్రకటనలో తమ కుటుంబం యేడాదిగా ఆసియా పర్యటనలో ఉన్నదని, తన కుమారుడు టాట్ కార్టర్ 2023, అక్టోబరు 25న తమతో పాటు ఎవరెస్టును అధిరోహించాడని తెలిపారు. తాను స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో నివాసముంటున్నానని, ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని ఆయన తెలిపాడు. తాము శ్రీలంక, నేపాల్, మాల్దీవులతో సహా అనేక దేశాలను సందర్శించామని, ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఇడి ఎదుట హాజరైన లాలూప్రసాద్

**పాట్నా, జనవరి 29:** ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జెడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆయన ఇడి కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మిసా భారతి, ఆయనకుమార్తెకూడా ఇడి కార్యాలయానికి వచ్చారు. పెద్ద సంఖ్యలో ఆర్జెడీ కార్యకర్తలు కూడా ఇడి కార్యాలయం వెలుపల గుమిగూడారు. కార్యాలయం బయట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. జనవరి 19న లాలూయాదవ్ ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌లకు ఇడి సమన్లు జారీచేసింది. పాట్నాలోని లాలూ యాదవ్ భార్య రబ్రీ దేవి నివాసానికి ఇడి నోటీసును అందచేసింది. జనవరి 29, 30 తేదీల్లో తమ ఎదుట హాజరుకావాలని కోరింది. ఇడి చర్యను ఆర్జెడీ నాయకత్వం విమర్శించింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. 'ఇది కొత్త విషయం కాదు, తమతో సహకరించని పార్టీలకు కేంద్రం ఇడి సమన్లను పంపిస్తుంది. ఎక్కడికి వెళ్లైనా ఇడికి సహకరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాం' అని మిసా భారతి తెలిపారు.

## మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం: ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 29:** జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటిని దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. 'బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటు చేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది. ఉక్రెయిన్ యుద్ధం కూడా



జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నాం' అని సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్లడాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్, ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడంలేదు
### మాజీ సిఎం ఎం దిగ్విజయ్‌సింగ్

**రాజ్‌ఘర్(ఎంపి), జనవరి 29:** మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వృద్ధనేత మాజీముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. తాను ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిని అని అందువల్ల తాను తిరిగి లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తిరాద న్నారు. మరో రెండేళ్లపాటు తన పదవీకాలం ఉందని అందువల్ల లోక్‌సభకు పోటీచేయనని రాజ్‌ఘర్ జిల్లాలోని కిల్చిపూర్‌ప్రాంతంలో ఆయన మీడియాకు చెప్పారు. 2019లో భోపాల్‌స్థానం నుంచి ఆయన పోటీచేసారు. అయితే బిజెపికి చెందిన ప్రగ్యాసింగ్ టాకూర్ చేతిలో 3.65 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం దిగ్విజయ్‌సింగ్ స్వస్థలంలోనిదే కావడం గమనార్హం. గుణ జిల్లాలోని రాఘోఘర్ అసెంబ్లీస్థానంనుంచే ఆయన పోటీచేసేవారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్‌ఘర్ పార్లమెంటరీ స్థానంపరిధిలో ఉంది. రాజఘర్‌లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని దిగ్విజయ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోమొత్తం 29 లోక్‌షభ స్థానాలున్నాయి. బిజెపి వీటిలో 28 స్థానాల్లో కొనసాగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానంలో గెలిచింది.

## జార్ఖండ్ సిఎం ఆచూకీ తెలియడంలేదు: ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆచూకీ తెలియడంలేదని ఇడి అధికారులుప్రకటించారు. ఇడి అధికారుల బృందం సోమవారంఉదయం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ నివాసానికి వెళ్లారు. అయితే ఆయన తన నివాసంలో అందుబాటులో లేరు. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు సమన్లుజారీచేసిన ఇడి అధికారులు ఇక ఆయన ఆచూకీ తెలియడం లేదని ప్రకటించారు.

అర్థరాత్రి వేళలోనే ఆయన తన నివాసం నుంచి బయటికి వెళ్లిపోయారని, ఆయన ఎక్కడ ఉన్నదీ నిర్దిష్టమైన ప్రాంతం తెలి యడంలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోం దని ఇడి అధికారులు వెల్లడించారు. భూకుంభ కోణానికి సంబందించి దర్యాప్తుచేస్తున్న ఇడి అధి.కారులు సోరెన్ ఢిల్లీ నివాసంలో కూడా తనిఖీలు చేసారు. అక్కడ కూడా ఆయన ఆచూకీ తెలియ డంలేదని తేలింది. సోరెన్ ఈడీ అధికారులు జారీచేసిన సమన్లను తొమ్మిదిసార్లు తప్పించు కున్నారు. ఈసారి జనవరి 29 లేదా 31వ తేదీ అందుబాటులో ఉండేదీ లేనిదీ తెలియజేయాలని ఇడి ప్రకటించింది. ఈసారి ఇక విచారణకు రాకుంటే ఆయన అరెస్టు తప్పదనే దర్యాప్తు వర్గాలు చెపుతున్నాయి. జనవరి 31వ తేదీ తనను ప్రశ్నించవచ్చని సోరెన్ తన సమ్మతిని తెలియజేసారు. ఆరోజు దర్యాప్తు అధికారుల ముందుకు వస్తానని చెప్పారని సిఎంఒ కార్యాలయం చెపుతోంది. ఈలోపు సోరెన్ తనకు ఉన్న అన్ని లీగల్ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీలో ఒక సీనియర్ న్యాయవాదినికలుసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆయన కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సోరెన్ హాజరుకానిపక్షంలో ఇడి ఆయన వాంగ్మూలం నమోదుచేయలేదు. ఆ తర్వాత ఏడుగురు ఇడి అధికారులు జార్ఖండ్ భవన్‌కువెళ్లి సోరెన్ ఆచూకీకోసం వాకబుచేసారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సోరెన్ ఒంటి గంటకు బయలుదేరి తిరిగి రాత్రి మళ్లీ 8.30 గంటలకు వచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు ఇడి అధికారులు ఇప్పటికేసోరెన్‌నివాసంలో ఉన్నారు. ఆయన డ్రైవర్‌నుకూడా ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీనే ఈడీ అధికారులు మొదటిసారి సోరెన్ విచారణ నివేదికను నమోదుచేసారకు. రాంచిలోని అధికారిక నివాసంలోనే ఆయన నుంచి విచారణ నివేదిక తీసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద ఆయన్ను ఈడీ విచారణచేస్తోంది. మొదటిసారి ఇడి అధికారులు ఏడు గంటలపాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన సోరెన్‌కు జార్ఖండ్ హైకోర్టు ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. సోరెన్ ప్రెస్ సలహాదారు నివాసంపై ఈడీ అధికారులు దాడులుచేసారు. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటిని కూడా సోదాచేసారు. 2022 నుంచి ఈడీ అధికారులు వందకోట్ల విలువైన భూకుంభకోణంపై దర్యాప్తుచేస్తున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా సోరెన్ వందకోట్లమేర ఆర్జనచేసారన్నది అభియోగం. ఈకేసులో ఇప్పటివరకూ ఇడి 14 మందిని అరెస్టుచేసింది.

## అదే జరిగితే.. మూడో ప్రపంచ యుద్ధమే: జెలెన్‌స్కీ

**బెర్లిన్, జనవరి 29:** రష్యాతో జరుగుతున్న ఘర్షణ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. అమెరికాసహా అనేక దేశాలు తమకు మద్దతుగా నిలుస్తున్న నేప థ్యంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. ఈ విషయం జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు.

ఒకవేళ నాటో కూటమిలోని సభ్య దేశంపై రష్యా దాడి చేస్తే, అది మరో ప్రపంచ యుద్ధానికి నాందిగానే భావించాల్సి ఉంటుందన్నారు. జర్మనీ పర్యట నలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్ నుంచి టారస్ క్రూజ్ క్షిపణులు అందకపో వడంపై తాను పెద్దగా నిరాశ చెందలేదని జెలెన్‌స్కీ అన్నారు.

## భారత్‌తో మెక్రాన్ బిగ్ డీల్
### ఫ్రాన్స్‌తో బంధంపై చైనా కీలక నిర్ణయం



**బీజింగ్, జనవరి 29:** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరైన విషయం విదితమే. ఈ సందర్భంగా రక్షణ రంగంలో ఉమ్మడి సహకారంపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ పరిమాణాలు చైనాను ఆందోళనకు గురిచేసినట్లున్నాయి. వెంటనే ఫ్రాన్స్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు బీజింగ్ సిద్ధమైంది. స్వయంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దీనిపై ప్రకటన చేయడం విశేషం. చైనా, ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలకు 60 యేళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. "ప్రస్తుతం ప్రపంచం మరోసారి క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, మానవాళి భద్రత, అభివృద్ధి, శ్రేయస్సు, శాంతి కోసం ఇరు దేశాలు సంయుకనతంగా కొత్త మార్గాన్ని ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చైనా ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది. ఇరుదేశాల మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు, కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఈ వేడుక మంచి అవకాశంగా భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. అనంతరం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, 'ఫ్రాన్స్ నుంచి అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తుల దిగుమతులను పెంచుకుంటాం. ఆ దేశ సేవలను మరింత విస్తరించుకుంటాం. చైనా కంపెనీలకు మెక్రాన్ సర్కారు కూడా ఇలాంటి వ్యాపార అవకాశాలనే కల్పిస్తుందనే ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. న్యూఢిల్లీకి ఫ్రాన్స్ కీలకమైన రక్షణ భాగ స్వామిగా మారుతున్న వేళ, మెక్రాన్ పర్య టన బీజింగ్‌కు కంటగింపుగా మారింది. ఈ పర్యటన సందర్భంగా భారత్, ఫ్రాన్స్ మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. రక్షణ ఉత్ప త్తుల అభివృద్ధి, తయారీతో పాటు సైనిక అవసరాలకు సాంకేతిక సహకారం అందించుకో వడానికి ఓ రోడ్‌మ్యాప్ రూప కల్పనపై ఇరు దేశాలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో పాటు వ్యూహాత్మక హిందూ మహా సముద్రం, ఇండో- పసిఫిక్ ప్రాంతంలో పరస్పరసహకారంపైనా మెక్రాన్, మోడీ చర్చలు జరిపారు. ఇది డ్రాగన్‌ను కలవరపెడుతోంది.

## సాహసం మిగిల్చిన విషాదం

**బ్యాంకాంక్, జనవరి 29:** సమయానికి పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఓ స్కైడైవర్ ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌కు చెందిన నాథీ ఒడిన్సన్ (33) స్కైడైవింగ్ చేసేందుకు శనివారం పట్టాయాలోని ఓ రిసార్టుకువచ్చాడు. తనస్టంట్‌కోసం ముందస్తు అనుమతి తీసుకోలేదు. కిందనుంచిఅతడి స్నేహితుడు విడియో తీస్తుండగా ఓ భవనం 29వ అంతస్తు నుంచిదూకాడు. కానీసమయానికి పారాచూట్ తెరుచుకోలేదు. దాంతో అతడు వేగంగా ఓ చెట్టును తాకి, నేలపై పడిఅక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధారించారు.

## చిన్నారులపై లైంగిక హింసకేసులు 96% పెరుగుదల

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలో చిన్నారులపై లైంగిక హింస కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2016 నుంచి 2022 వరకూ ఉన్న గణాంకాలనుచూస్తే 96శాతం కేసులు పెరిగినట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. బాలలహక్కులపై అవగాహనపెరగాల్సి ఉందని, బాలల హక్కులసంస్థ ఎన్జీఓ క్రైం ప్రతినిధి సుబేందు భట్టాచార్జీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆన్‌లైన్ పోర్టల్లు, పటిష్టమైన హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసి వెంటనే ఫిర్యాదులు అందేటట్లు అవగాహన పెంచాలని ఈకేసుల విచారణకు ప్రత్యేక ఏజెన్సీలను నియ మించాల్సిన అవసరం ఎంతో ఉందని భట్టాచార్జీ తెలిపారు. 2016 నుంచి క్రై సంస్థ నిర్వహించిన సర్వేప్రకారం చూస్తే కేసులు భారీగాపెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లోకూడా 6.9శాతం



కేసులుపెరిగాయి. ఐపిసి, ఇతర స్థానిక చట్టాల ప్రకారంచూస్తే మొత్తంగా ఐదేళ్ల కాలంలో 96.8 శాతం కేసులు పెరిగినట్లు తేలింది. 2022లో 38,911 కేసులు నమోదయ్యాయి. 2021లో 36,381 కేసులు నమోదు అయినట్లు తేలింది. అదే 2020లో 30,705 కేసులు, 2019లో 31,132 కేసులు, 2018లో 30,917 కేసులు చొప్పున చిన్నారులపై లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2017లో 27,616 కేసులు నమోదుకాగా 2016లో 19,765 కేసులు నమోదయినట్లు ఎన్సీఆర్బీ గణాంకాలు చెపుతున్నాయి. గతంకంటే ఈనేరాలపై అవగాహన పెరిగిందని,ఫిర్యాదుల సంఖ్యపెరిగిందంటే బాధితుల్లో అవగాహన పెరుగుతున్నట్లు భావించాలని భట్టాచార్జీ అన్నారు.

అయితే హైప్రొఫైల్ కేసుల విచారణలో పౌరసంఘాలు, వివిధ మతా లకు చెందిన సంఘాలను కూడా భాగస్వాము లను చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యా దులు చేస్తే సమాజంలో పరువు పోతుందన్న భావననుంచి మరింతగా బయటకు రావాల్సి ఉంటుందని, అలాగే కులపంచాయతీలతో పరిష్కారాలను పక్కనపెట్టాలని, అటువంటి వాటిపై కఠిన శిక్షలు వేయాల్సి ఉంటుందన్నారు. ఐపిసితో పాటుప్రత్యేక చట్టాలు పోక్సో వంటి చట్టాలపైనా అవగాహన మరింతపెంచాలన్నారు.

## మాల్దీవుల అధ్యక్షుడి పదవీచ్యుతికి కసరత్తులు

**మాలే,జనవరి 29:** చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మోయిజ్జును పదవీచ్యుతుణ్ణిచేసేందుకు ప్రతిపక్షం బలంగా ప్రయత్నిస్తోంది. మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీకి పార్లమెంటులో మెజార్టీ ఉంది. ఈమేరకు సంతకాలసేకరణ ఇప్పటికే ప్రారంభించింది. అభిశంసన తీర్మానంప్రవేశ పెట్టేందుకు ఎండిపి గట్టిపట్టుదలతో ఉంది. మొయిజ్జు తనకు తానుగా ఏకపక్షంగా చైనా సానుకూలపోకడలుఅనుసరిస్తున్నారని, మాలేలో లంగరువేసేందుకు చైనా నిఘా నౌకకు అనుమతించడంపై ప్రతిపక్షం మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంటులో ఎంపిలు బాహాబాహీకి దిగి పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం పదవీచ్యుతి కార్యాచరణకు దిగివచ్చింది. పార్లమెంటు ఆమోదంక ఓసం ఇందుకు సంబంధించి ఆదివారం జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఎంపిలమధ్యనే హింసాత్మక ఘర్షణ ప్రారంబం అయింది. పిపిఎం, పిఎన్‌సి పార్టీల మధ్యనే భారీఎ త్తున ఘర్షణ చెలరేగిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా అధ్యక్షుడు మొయిజ్జు భారత్‌వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నారు. దీనితో అంతర్గతంగానే ఆయనకు బలమైన నిరసన ఎదురయింది. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్ పర్యటనపై ఆదేశ ఎంపిలు, మంత్రులుచేసిన వ్యాఖ్యలతో దౌత్యబంధాలు కూడా బెడిసికొట్టాయి. ముగ్గురు మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసి పదవులుపోగొట్టుకున్నారు.

దీనికితోడు అధ్యక్షుడు మొయిజ్జు కూడా ద్వీపంలో ఉన్న భారత సేనలు వెంటనే ఉపసంహరింప చేయాలని, మార్చి మధ్యస్తం కల్లాదిగిపోకపోతే అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 80 దళాలకుపైగా భారత్ సైన్యం మాలేలో మొహరించింది. గతకొన్నేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ మొయిజ్జు అనుసరిస్తున్న చైనా సానుకూలధోరణులవల్ల భారత దళాలను ఉపసంహరింపచేయాలని నిర్ణయించారు. దీనిపై మాలేలోని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేసాయి.

## యేడాదినుంచే నితీష్ ఘర్‌వాపసీకి బిజెపి ఎత్తులు!



**పాట్నా, జనవరి 29:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మళ్లీఎన్డీయేలోకి తెచ్చేందుకు ఏడాది క్రితంనుంచే మిషన్ బీహార్ 2024 ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్డీయే పరిధిలోకి వచ్చేందుకు అనువైన వాతావరణం సృష్టించడానికి బిజెపికి ఏడాదికాలం పట్టింది. సరిగ్గా మరో వారం రోజులకు ప్రధానిమోడీ బీహార్‌లో భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వం మారింది. మళ్లీ నితీష్‌కుమారే పాలనపగ్గాలు చేపట్టడం, బిజెపి చెందిన ఇద్దరికి డిప్యూటి సిఎంలుగా పదవులు లభించడంన చకచకా జరిగిపోయాయి. బిజెపి వర్గాలకథనం ప్రకారం నితీష్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సంజయ్‌ఝా ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ ప్రణాళిక వర్కౌట్ కావడానికి సుమారు 45రోజులు పట్టింది. బిజెపి కేంద్రనాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఇక పావులు చకచకా కదిలాయి. మిషన్ బీహార్‌ను ఐదునెలల కాలంలోనే అమలుచేసారు.

వాస్తవానికి నితీష్‌కుమార్ ఎన్డీయేను రాష్ట్రంలో ఎడారిచేసారు. నితీష్‌పైనా, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్‌పైనా ఎన్డీయే సంధించిన ఆరోపణాస్త్రాలతో నితీష్‌కూడా చకచకా పావులు కదిపి ఆర్జేడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసారు.బీహార్‌లోముఖ్యంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఓటుబ్యాంకు తూట్లుపడుతున్నదని గ్రహించిన బిజెపి వెనువెంటనే చికిత్సాకార్యాచరణ చేపట్టి ముందుగా నితీష్‌కే గేలం వేసింది. దీనికితోడు ఇడియా కూటమిలో కూడా ఆయనకు ఛీఫ్ పదవి ఇవ్వకపోవడం, ప్రధాని అభ్యర్థిగాప్రకటించకపోవడం వంటివి నితీష్‌కు సుతరాము నచ్చలేదు. ఇదే అదునుగా బిజెపి పావులు కదిపింది. జెడియు నాయకులతో సంప్రదింపుల వేగం పెంచింది. ఇందులో భాగంగానే ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిమండలి సమావేశం పాట్నాలో నిర్వహిస్తే అమిత్‌షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నితీష్‌కూడా హాజరయ్యారు. ఇక అప్పటినుంచి కసరత్తులు మరింత వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఇబిసి ఓటుబ్యాంకుపై నితీష్‌కుమార్‌కు మంచి పట్టు ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఈ ఓటుబ్యాంకు ఎంతో అవసరమని గుర్తించిన బిజెపి ముందుగా బీహార్ సిఎంనే టార్గెట్‌చేసింది. అన్ని చర్చలు సమగ్రంగా ముగిసిన తర్వాత వచ్చేనెల 4వ తేదీ పశ్చిమ చంపారన్ జిల్లాలో ప్రధానినిర్వహించే ర్యాలీలో నితీష్ పాల్గొంటారు. ఈ మొత్తం తతంగం ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్; మాజీ డిప్యూటీ తేజస్వియాదవ్‌లుపసిగట్టలేకపోయారు. జెడియు అధ్యక్షుడుగా రాజీవ్‌రంజన్‌సింగ్‌ను తప్పించి నితీష్‌కుమార్ పదవిని చేపట్టినపుడే గుర్తించాల్సిందిపోయి వారు మామూలేనని వదిలేసారు. ఇక మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడంతో లాలూ కుటుంబానికి మొత్తం కథ అర్థం అయింది. నితీష్‌కుమార్ బహిరంగంగానే మోడీని ప్రశంసించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జేడీ నేతలుకూడావెంటనే స్పందించి నితీష్‌కుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో అంటకాగారు. ఆర్జేడీ పట్ల విముఖతను నితీష్ క్రమేపీ పెంచుతూ వచ్చారు. ఆర్జేడీ కోటాలోని ముగ్గురు మంత్రులను తొలగించారు. వీరిలో రామ చరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కూడా ఉన్నారు. ఇదే నితీష్‌కుమార్ ఎన్డీయేలోకి వచ్చేందుకు తొలి అంకంగా ఇండియా కూటమి భావిస్తోంది. వాస్తవానికి జనవరి 15వ తేదీనే రావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చింది. తన నిర్ణయాన్ని ప్రత్యేక దూతద్వారా బిజెపికి చేరవేసారు. 2025లో అసెంబ్లీఎన్నికలనాటికి నితీష్‌కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారని చెపుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నరేంద్రమోడీతోకలిసి నితీష్‌కుమార్ ప్రచారంచేస్తారు. ఇప్పటికే ప్రచార ప్రణాళిక ఖరారుచేసారు.

## విజయ్‌చౌక్‌లో ముగిసిన రిపబ్లిక్‌డే వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** గణతంత్రవేడుకుల ముగింపును అధికారంగా సూచించే బీటింట్ రీట్రీట్ సెలెబ్రేషన్స్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున గల విజయ్ చౌక్‌లో ఘనంగా జరిగాయి. ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లతోపాటు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌కుచెందిన మ్యూజిక్ బ్యాండ్‌లు ఆకర్షణీయమైన, ఫూట్ టాపింగ్ ఇండియన్ ట్యూన్‌లను ప్లే చేశాయి. ఈ సారి సరి కొత్తగా మాస్ బ్యాండ్ 'శంఖనాథ్ ట్యూన్ 'తో బీటింగ్ రీట్రీట్ వేడుక ప్రారంభమైంది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని నరేంద్ర మోడీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాస్‌బ్యాండ్ శంఖ నాథ్ ట్యూన్ అనంతరం వీర్ భారత్,సంగమ్ దుర్, దేశోన్ కా సర్తాజ్ భారత్, భాగరథి, ఫైఫ్స్ అండ్ డ్రమ్స్ బ్యాండ్ ద్వారా అర్జున తదితన మనోహరమైన ట్యూన్‌లను ప్లేచేశారు. సిపిపిఎఫ్ బ్యాండ్‌లు భారత్‌కే జవాన్, విజయభారత్ ట్యూన్‌లను వినిపించాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాండ్ ప్లే చేసేట్యూన్‌లలో టైగర్ హిల్, రిజాయిస్, ఇన్‌రైసినా, స్వదేశీ ఉన్నాయి.

# రూ.5,141కోట్లతో వెంకన్న పద్దు

## 2024-25 టిటిడి వార్షిక బడ్జెట్ ఆమోదం



**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన తిరుమల తిరుపతిదేవస్థానం 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించింది. టిటిడి ఉన్నతాధికారులు రూపొందించి,తుదిమెరుగులు దిద్దిన ఈ బడ్జెట్‌ను సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునే రీతిలో రూపొందించారు. ఇందులో ప్రపంచం నలుమూలల నుండి ఇష్టదైవమ్ దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకిసమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్లరూపాయలు అంచనా వేశారు. స్వామి వారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు,ఆర్జితసేవలు,విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక ప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కల్యాణమండపాల అద్దె రూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో, ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునేలా అంచనావేశారు. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపుస్థాయిలో 5,122.80 కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరింది. గత ఏడాది బడ్జెట్‌లో అంచనాల కంటే హుండీ ద్వారా ఆదాయం, ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా గణనీయంగా ఆదాయం చేకూరింది. గత ఏడాది వార్షిక బడ్జెట్‌లో ప్రసాదాల ద్వారా 500 కోట్ల రూపాయలు అంచనా వేయగా 550కోట్లు గడించింది. దీంతో ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌లో 600కోట్ల రూపాయలు ఆదాయం చేకూరే అవకాశం ఉంటుందని అంచనావేశారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో బ్యాంకు ఖాతాల నిల్వలరూపంలో 347.10కోట్లుగా వెల్లడించారు. హుండీ కానుకల రూపంలో 1,611 కోట్లు చేకూరుతుందని భావిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా మరోసారి వడ్డీకాసుల వేంకన్న ఖ్యాతి చెందాడు. దేవునికి ఆదాయం రూపంలో వచ్చే కానుకలను భక్తుల సౌకర్యాలకు, భద్రతకు, వసతి కల్పనకు సద్వినియోగం చేసేలా బడ్జెట్‌లో ప్రతిపాదించారు. మానవవనరులకు 1,733కోట్లు, అవసరమైన పదార్థాలు, ముడిసరుకులు, వస్తువులు కొనుగోలుకు 751కోట్లు రూపాయలు, కార్పస్ ఫండ్‌కోసం 750కోట్లు రూపాయలు, తిరుపతిలో ఇప్పటికే పూర్తయిన శ్రీనివాససేతు వారధికి 53కోట్ల రూపాయలు, ఇంజనీరింగ్ పనులకు 350కోట్లు రూపాయలు,స్విమ్స్ ఆస్పత్రిలో అభివృద్ధిపనులు, రోగులకు,వారి సహాయకులకు అవసరమైన మెరుగైన వసతికోసం తదితర పనులకు 120కోట్లు రూపాయలు కేటాయించేలా రూపొందించారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్‌కు 108కోట్లు, టిటిడి విద్యాసంస్థల్లో ఉన్నతప్రమాణాలు, నాణ్యమైన విద్యాబోధనకు విద్యకు 173కోట్లు, ఆరోగ్యం, పారిశుధ్యం విభాగంకు 261కోట్లు రూపాయలు, ఆస్పత్రుల నిర్వహణ, మందుల కొనుగోలుకు 241 కోట్లు రూపాయలు ఇలా వ్యయం చేయడానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి.

ఈ బడ్జెట్ సమావేశంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి , ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్‌ఎసిఎఒ బాలాజీ, సివిఎస్ఒ డాక్టర్ తలారి రవి,బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు మార్పును ఆశిస్తున్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు మార్పును ఆశిస్తున్నారని, అభివృద్ధిపథంలో ఏపీని నడిపించగలిగే నాయకత్వాన్ని కోరుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రజా సంక్షేమం పేరుతో అధికార పార్టీ రాష్ట్రంలో అరాచక రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. విజయవాడలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పదాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కలిగిన వారి నుండి పార్టీ వల స్వీకరించిన దరఖాస్తులను గత రెండు రోజులుగా భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలు పరిశీలించారు.అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సుమారు రెండువేల మంది దరఖాస్తు చేసారు.ఒక్కో లోక్‌సభ నియోజకవర్గానికి 5 నుంచి 10 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు.పొత్తులపై పార్టీ అధిష్టానం త్వరలో స్పష్టత ఇస్తుందని ఆమె తెలిపారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గట్టి రాజకీయశక్తిగా రూపొందుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యుడు నరేంద్ర మోదీని తిరిగి ప్రధాని కావాలని అడుగుతున్నారు. ఏపీలో జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సోము వీర్రాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి సత్తా చూపుతుందన్నారు.

# నగరి నుంచే పోటీ: మంత్రి రోజా



**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి :** స్థానికేతరులు ఏపీకి వచ్చి సీఎం జగన్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని క్రీడా,పర్యాటక శాఖా మంత్రి ఆర్కె రోజా ఆరోపించారు.మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో ఆమె షర్మిల, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. టీడీపీ అధినేత చంద్రబాబు మతి తప్పి మాట్లాడుతున్నాడు. చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేడు. వైఎస్ షర్మిల నాలుగో కృష్ణుడు లాంటిది. రాష్ట్రాన్ని విభజించి, వైఎస్సార్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన పార్టీలో చేరింది అని ఆమె పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లో కాపురాలు చేసుకునే వారి ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారు. సంక్రాంతి అల్లుళ్ళు లాగా వస్తున్నారు. ఆవిడ వేషం కాంగ్రెస్, స్క్రిప్ట్ చంద్రబాబు ది. ఆమె మాటలకు విలువ లేదు అని మంత్రి రోజా వెల్లడించారు. ఇక తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు జాతి ఉండేది. ఇప్పుడు ఆమె మాటలకు అర్థం లేకుండా పోయింది అని మంత్రి రోజా పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన వాడు నా గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటు అని ఆమె మండిపడ్డారు. 10ఏళ్లలో నేను ఒక్క రూపాయి తీసుకోలేదు. ఒంగోలు నుంచి నేను పోటీ అంటూ తప్పుడు ప్రచారం గురించి ఆదిమూలం మాటలు బాధ పెట్టాయి. ఆయన్ను గెలిపించిది పెద్దిరెడ్డి. కక్ష సాధింపుగా ఆయన మాట్లాడారు అని ఆర్కె రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో మార్పులు - చేర్పులు అర్థం చేసుకోవాలన్నారు. సీట్లు కోల్పోయిన వారికి తప్పక న్యాయం జరుగుతుంది. జగన్ మళ్లీ సీఎం కావడం కోసం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంతో కష్టపడుతున్నారు. విశాఖ పట్నం మించిన సభ రాయలసీమలో జరుగు తుంది. ఇది జగన్ ప్రజాదరణకు నిలువుటద్దంగా నిలుస్తోంది.జగన్ ప్రజాదరణ చేసి విపక్షాలు మతి తప్పి మాట్లాడుతున్నాయన్నారు.



మీడియా సమావేశంలో తన పక్కన సీఎం జగన్ చిత్రపటాన్ని పెట్టుకుని మాట్లాడుతున్న నాదెండ్ల

# దమ్ముంటే సీఎం చర్చకు రావాలి

## సవాల్ చేసిన జనసేననేత నాదెండ్ల

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** నిజాలను నిగ్గదీస్తారనే సీఎం జగన్ మీడియా ముందుకు రావడంలేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. జవాబుదారీతనం లేనందు వలనే సీఎం జగన్ ఇలా చేస్తున్నారన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో వింతైన రీతిలో ఆయన మీడియా సమావేశం పెట్టారు.ఈ సమావేశంలో ఆయన తన పక్క కుర్చీలో సీఎం జగన్ చిత్రపటాన్ని పెట్టారు. మీడియా ముందుకు సీఎం జగన్ ఎప్పుడు రారని అందుకే తామే ఆయన బొమ్మను మీడియా ముందుకు తీసుకుని వచ్చామన్నారు. అవి చేసాం,ఇవి చేసామంటూ చెబుతున్న సీఎం జగన్‌లో పూర్తిగా పారదర్శకత లోపించిందన్నారు.సంక్షేమ కార్యక్రమాల గురించి.అభివృద్ధి గురించి ఆయన చెప్పేవి నిజాలు కాదన్నారు.తప్పుల తడక లెక్కలతో జనాన్ని మభ్యపెడుతున్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అవినీతి,తప్పుడు లెక్కలను తాము బయటపెడతామని ధైర్యంగా చర్చించేందుకు మీరు సిద్ధమా ?మేము సిద్ధం !దమ్ముంటే చర్చకు రావాలంటూ ముఖ్యమంత్రి చిత్రపటానికి నాదెండ్ల సవాల్ విసిరారు.అంతకు ముందు జనశతఘ్ని ఈ రోజు కార్యాలయంలో జరిగే ప్రెస్‌మీట్‌లో నాదెండ్ల పక్కన ఎవ్వరు కూర్చుంటారో చెప్పుకోండి అంటూ ట్వీట్ చేసారు.ఆసక్తిగా ఈ మీట్‌కు వచ్చిన వారికి సీఎం జగన్ చిత్రపటం కన్పించింది.ఈ కార్యక్రమాన్ని ఒక వీడియోగా జనసేన ప్రసారమాధ్యమాలకు విడుదల చేసింది.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి భూదందాపై సమగ్ర విచారణ చేపట్టాలి

## కలెక్టర్‌కు గోనుగుంట్ల ఫిర్యాదు


**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ధర్మవరం నియోజకవర్గం అక్రమాలకు, అధర్మానికి అడ్డగా మారిందని, గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో జరిగిన భూ కుంభకోణాలపై పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు చేయించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబును కోరారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరాచక పాలన సాగుతోందని, భూ కుంభకోణాలన్నీ ఆయన కనుసన్నల్లో నడుస్తున్నట్లు ఆరోపించారు. నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో 122.82 ఎకరాలలోని భూమిలో అక్రమ లేఔట్లు వేశారని, బత్తలపల్లి మండలంలో 92.10 ఎకరాలలో ఇదే తరహాలో లేఔట్లు వేశారని, అలాగే చిగిచెర్ల, రేగాటిపల్లి సొసైటీకి చెందిన 398.22 ఎకరాల భూమిని అనర్హులకు కట్టబెట్టారన్నారు. ఈ కుంభకోణాలకు సంబంధించి ఒక తహశీల్దార్, ఇద్దరు విఆర్‌ఓలు సైతం సస్పెండ్ కావడం జరిగిందని, ఎమ్మెల్యే కేతిరెడ్డి గతంలో ఇక్కడ పని చేసిన డిఎస్‌పి రమాకాంత్, సిఐ కరుణాకర్, చిన్నపెద్దయ్యల ద్వారా రైతులను బలవంతంగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు తీసుకువచ్చి అక్కడికే సబ్ రిజిస్ట్రార్‌ను పిలుచుకువచ్చి మరికోటి రూపాయల విలువ గల భూమికి రెండి నుండి మూడు లక్షలు ఇచ్చి దౌర్జన్యంగా భూములను లాక్కున్నారని, దాదాపు వెయ్యి ఎకరాల భూమి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పేదల నుండి లాక్కొని వాటిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ధనదాహానికి అధికారులు బలౌతున్నారన్నారు. పోతుల నాగేపల్లి,కునుతూరుతదితర ప్రాంతాలలో 745 ఎకరాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో సేకరించామని, ఆ నాడు రైతులకు ఎకరాలకు ఆరు లక్షల రూపాయల నగదు ఐదుసెంట్ల స్థలం ఇస్తామని చెప్పడం జరిగిందని, నేడు ఆ భూములలో స్థలాలను ప్రెస్‌క్లబ్‌లో తమ నాయకులపై దాడి చేసిన వారికి,రౌడీలకు ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రౌడీలను తరిమి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాటలు విని పని చేస్తే అధికారులు జైళ్ళకు వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్మవరం చెరువు అక్రమాలపై ఎన్‌జిటికి ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలు బయటపెడతామన్నారు. గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో ఎమ్మెల్యే దాదాపు 3 నుండి 4వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల

# బందరు నుంచే ఎంపిగా పోటీ

## అవనిగడ్డ ఎంఎల్‌ఏ సింహాద్రి రమేష్



**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం లోక్‌సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ సూచనప్రాయంగా ప్రకటించారు.సీఎం తనతో ఈ విషయాన్ని సూత్రప్రాయం తెలిపారన్నారు. ఇందుకు తాను చిన్నవాడినైనా సీఎం జగన్ ఆదేశిస్తే పోటీలో తప్పక ఉంటానన్నారు. తన కన్నా గట్టి అభ్యర్థులున్నారు, సోమవారం అవనిగడ్డలో మీడియాతో ఆయనమాట్లాడుతూ సీఎం జగన్‌నన్న ఎంపీగా పోటీ చేయమని చెప్పారు.పార్టీకి ఏది అవసరమైతే అది చేయడానికి సిద్ధంగా ఉన్నాను. జగన్ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తా. జగన్ ఏది చెప్తే అది చేస్తా. చివరి వరకూ జగన్ వెంటే నా ప్రయాణమన్నారు. కాగా సిట్టింగ్ ఎంపీగా ఉన్న వల్లభనేని బాలశౌరి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీవైపు మొగ్గుచూపిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బందరు లోక్‌సభ స్థానానికి అభ్యర్థిగా ఖరారైతే అవనిగడ్డ నుంచి సీనియర్ నాయకుడు మోపిదేవి వెంకటరమణను బరిలోకి దించాలని వైసీపీ అధిష్టానం భావిస్తోంది. బందరు పార్లమెంటు స్థానానికి ముందుగా మాజీ మంత్రి సిట్టింగ్ ఎమ్మెల్యే పేర్ని నాని పేరును వైసీపీ అధిష్టానం పరిశీలించింది.మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణను రంగంలోకి తీసుకుని రావాలని ప్రయత్నించింది. అయితే క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికే ఆయన మొగ్గు చూపడంతో సింహాద్రి రమేశ్ పేరును అధిష్టానం ఓకే చేసినట్టు సమాచారం.

# సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవరపల్లి పాసింజర్ రైళ్లు ఫిబ్రవరి వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త :** రాయలసీమ జిల్లాల మీదుగా రైల్వే శాఖ నడుపుతున్న తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను, ఫిబ్రవరి ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-చిత్రదుర్గ సెక్షన్లలోని సిద్దాపూర్, కారతగే, కదిరిదేవరపల్లి స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే యార్డు విస్తరణ, మరో రెండు అదనపు రైల్వే లైన్లనిర్మాణపు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి-కదిరిదేవరపల్లిల మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య ఫిబ్రవరి నెలంతా పాక్షికంగా రద్దు చేశారు. కాగా ప్రయాణికుల సౌకర్యార్థం ఫిబ్రవరి 01 నుంచి 29 వరకు తిరుపతి నుంచి గుంతకల్లు మధ్య నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్‌ను, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్‌ను ఫిబ్రవరి 02 నుంచి మార్చి 02 వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య మా త్రమే నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్‌రైలు సర్వీసులు, ఫిబ్రవరి ఆఖరు వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య మాత్రమే నడుపుతున్నామన్నారు.

# వైఎస్సార్సీ, టీడీపీ మధ్య పోటాపోటీగా వ్యూహ, ప్రతివ్యూహాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ముందు రాజ్యసభ ఎలక్షన్స్ రసవత్తరంగా మారాయి ఫిబ్రవరిలో ఏపీలో మూడు రాజ్యసభ స్ధానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వైకాంగ్రెస్- టీడీపీ మధ్య పోటాపోటీగా వ్యూహ, ప్రతివ్యూహాలు చేస్తున్నాయి.అసెంబ్లీ ఎంఎల్‌ఏల సంఖ్యాబలం రీత్యా ఏపీలో మూడు సీట్లుకు జరగనున్న ఎన్నికల్లో గెలిచే అవకాశాలు వైకాంగ్రెస్ పార్టీకి వున్నా,టీడీపీ కుడా అభ్యర్దిని నిలిపేదిశలో ఆలోచన చేస్తోంది.గత ఏడాది ఎంఎల్‌సీ ఎన్నికల్లో మాదిరిగా చివరి క్షణంలో ఛాన్స్ దొరుకుతుందనే ఆశాభావంతో ఆ పార్టీ ఉంది.టీడీపీ నుంచి బిజెపిలోకి మారిన సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పదవి కాలంలో ఏప్రిల్‌లో ముగియనుంది.ఈ మూడింటికి మూడును దక్కించుకోవాలని వైకాంగ్రెస్‌పార్టీ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.నలుగురు వైకాంగ్రెస్ రెబల్స్, మరో నలుగురు టీడీపీ రెబల్స్ అనర్హత పిటిషన్లు ఈ రోజు స్పీకరు విచారణ జరిపారు.వీరి విషయంలో స్పీకరు నిర్ణయాన్ని బట్టి సంఖ్యాబలం విషయంలో మార్పులు వస్తాయి.ఒక్క రాజ్యసభ సీటు గెలవాలంటే దాదాపు 44 మంది ఎంఎల్‌ఏల మద్దతు ఉండాలన్నారు.ఈ లెక్క ప్రకారం మూడు వైకాంగ్రెస్ ఖాతాలోనే పడతాయి. టీడీపీ పోటీ పెడితే ఆ పార్టీ అభ్యర్థికి వైకాంగ్రెస్ అసంతృప్తి ఎంఎల్‌ఏలు ఎవరైనా మద్దతిస్తే ఫలితాలు తారుమారు అవుతాయి.ఎంఎల్‌సీ ఎన్నికల అనుభవంతో వైకాంగ్రెస్ పకబ్బందిగా ఉందంటున్నారు. పాయకరావుపేట ఎంఎల్‌ఏ గొల్లబాబు రావు, చిత్తూరు ఎంఎల్‌ఏ అరణి శ్రీనివాస రావు,వైవీ సుబ్బారెడ్డి పేర్లను రాజ్యసభ అభ్యర్దులుగా ఖరారు చేసిందంటున్నారు. టీడీపీ తమకు వైకాంగ్రెస్‌నుంచి 50మంది టచ్‌లో ఉన్నారంటున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజ్యసభ ఎన్నికల్లో ప్రయోగం చేసి దెబ్బతినడం ఎందకని, ఇది ప్రజల్లో మరోకవిధమైన సందేశాన్ని ఇస్తుందని టీడీపీ సీనియర్స్ వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం.

# టిడిపి రెబల్స్‌ను విచారించిన స్పీకర్

## వాసుపల్లిగణేష్ ఒక్కరే హాజరు



**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పైన సోమవారం మధ్యాహ్నం తరువాత శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ విచారణ నిర్వహించారు.ఈ విచారణకు టీడీపీ రెబల్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌బాబు హాజరయ్యారు. అయితే స్పీకరు వద్ద కొద్దిసేపు మాత్రమే ఉండి బయటకు వచ్చేసారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై పోటీ చేసి గెలిచాను.తరువాత టీడీపీ పేద వాళ్ళకు అన్యాయం చేస్తోందని, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుతగలుతుందని చెప్పి పార్టీకి దూరంగా జరిగినట్లు తెలిపారు.తాను పార్టీని మోసం చేసానని టీడీపీ చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు. ఇదే విషయాన్ని స్పీకరుకు వివరించాను.ఈ విషయంలో స్పీకరు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. స్పీకరు ప్రొసీజర్ ప్రకారమే చేస్తున్నారని తాను భావిస్తున్నానన్నారు.ఈ అంశంలో న్యాయ సలహా తీసుకుంటానన్నారు.వాసుపల్లి తమ టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు ముగ్గురు స్పీకరు విచారణకు హాజరుకాలేదు, మద్దాలి గిరి విదేశాల్లో ఉన్నారు. ఆయన ఫిబ్రవరి 2న విచారణకు హాజరవుతానని స్పీకరుకు లేఖ రాసారంటున్నారు.వల్లభనేని వంశీ, కరణం బలరామ్ అనారోగ్యకారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నామని,స్పీకరుకు సమాచారం అందించారంటున్నారు. తమ విషయంలో ఆయన తీసుకునేనిర్ణయం ఎటువంటిదైనా కట్టుబడి ఉంటామని వారు తెలిపినట్లు సమాచారం.

# దమ్ముంటే చంద్రబాబు నాపై పోటీ చేయాలి

## విజయవాడ ఎంపి కేశినేని నాని

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు నాయుడికి దమ్ము, ధైర్యం ఉంటే విజయవాడ ఎంపీ స్థానం నుంచి తనపై నిలబడి గెలవాలని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేశినేని నాని సవాల్ విసిరారు. చంద్రబాబు కుప్పంలో కూడా ఓడిపోవడం ఖాయమన్నారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తోటమూల మ్యాంగో మార్కెట్‌లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ మండల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి చివరివని జోస్యం చెప్పారు. పేదల కోసం పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే, పేదలకు వ్యతిరేకంగా పాలన చేసిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. తన పుత్రరత్నం లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న ఏకైక అజెండాతో చంద్రబాబు ముందుకు పోతున్నారని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయం ఉన్న వ్యక్తినని చెప్పుకొనే చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ఇల్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. అమరావతి పేరిట ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు నష్టం తెచ్చారన్నారు. రూ.2.60 లక్షల కోట్ల మేర సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. అభ్యర్థుల డబ్బు చూసి చంద్రబాబు టికెట్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన కట్టెలేరు వంతెన నిర్మాణానికి వచ్చే నెల 3వ తేదీన శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. తిరువూరు నియోజకవర్గంలో 10వేల మెజారిటీతో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు 57 నెలలుగా మెరుగైన పాలన అందించిన వైఎస్సార్ సీపీకి మాత్రమే రాబోయే సాధారణ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. తనను వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన తర్వాత తెలుగుదేశం పార్టీ అభ్యర్థికోసం వెతుకులాట ప్రారంభించిందని స్వామిదాసు అన్నారు. తనపై జగనన్న ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పనిచేస్తానని చెప్పారు. ముందుగా అయోధ్యరామిరెడ్డి, కేశినేని నాని, స్వామిదాసు తోటమూలలో అంబేద్కర్, జగ్జీ వన్‌రామ్, వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. వినగడప పేరం టాళ్ళగుట్ట వద్ద అచ్చం పేరంటాళ్ళకు పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ఎన్ సుధారాణి, ఎంపీపీ జి. శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.






అంజంజి వినాయకు ఆలయం వద్ద సంకట హర చతుర్ధశి పూజలో పాల్గొన్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# శివయ్య సన్నిధిలో సంకటహర చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం సంకట హర చతుర్థి సందర్భంగా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.తరువాత పూర్ణాహుతి జరిపించారు.ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పూజలను ప్రధానర్చకులు కరుణాకర్ గురుకుల్, అలయ పౌరోహితులు అర్ధగిరిశర్మ, చరణ్‌శర్మ, రాఖీశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్‌హరి యాదవ్,సుదర్శనం,రెడ్డి రాజా, నాగరాజు, సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు.ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన ఉండాలి: సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ




జెడ్డంగిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ

**రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం సిఐడి ఇన్‌స్పెక్టర్ జి.వి.వి.సత్యనారాయణ అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సీ ఎస్టీ చట్టాలుపై సిఐడి పోలీసులు గిరిజన ప్రజాప్రతినిధులు,గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐడి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులపై నేటికీ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు విచారణలో దర్యాప్తు కూడా ఆలస్యం అవడానికి గల కారణాలను వివరించారు. సెక్షన్-3లో గిరిజనులు తినరాని పదార్థాలు తినిపించడం, తాగించడం, ఇంటి ముందు చెత్తవేయడం, నగ్నంగా ఊరేగింపు, పొలాలు ఆక్రమణ,గిరిజనుల ఇష్టానికి వ్యతిరేకంగా చేసే పని నేరమన్నారు. సంజ్ఞలు చేయడం, లైంగిక వేధింపులు, బడి, గుడి, వైద్యశాలలో అడ్డుకోవడం కూడా నేరమన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు రుజువైతే 6నెలలు శిక్ష, జరిమానా విధించవచ్చునన్నారు. ఐపిసి కంటే అట్రాసిటీ కేసులో శిక్ష ఎక్కువని, బెయిల్ కూడా కష్టతరమన్నారు. టోల్ ఫ్రీనెంబరు 1930కు ఫోన్ చేసి గిరిజనులు తమ సమస్యను తెలుపవచ్చునన్నారు. సెక్షన్-4పై వివరించారు. మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, జెడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి గడుఒకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావులు మాట్లాడారు.

ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.వి.వి. శ్రీనివాస్, హెచ్‌సి జి.సత్యనారాయణ, సవిరాల చంద్రుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు, మహిళా పోలీసులు, జెడ్డంగి హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, 150 మంది గిరిజనులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీలకు ప్రాధాన్యత

## పేట సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి రజనీ, హాజరైన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**చిలకలూరిపేట,జనవరి29,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటిలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా మేలు జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్త మార్కెట్ యార్డ్‌నందు సామాజిక సాధికార బస్‌యాత్ర సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో డిబిటి-నాం "డిబిటి పద్దతుల ద్వారా రాష్ట్రంలో 2,50,000 కోట్ల రూపాయిలు సంక్షేమం ప్రజలకు చేకూర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటీలకు జరిగిన మేలు చరిత్రలో నిలిచిపోతుందని తెలియచేయడానికి గర్విస్తున్నానని ఆమె తెలిపారు. సామాజిక సాధికార బస్‌యాత్ర ద్వారా రాష్ట్రంలో జరిగిన మేలును నలుగురితో పంచుకునేందుకే ఆయా వర్గాల ద్వారా ప్రజలలోకి తెలియచేసేందుకు బస్‌యాత్ర చేపట్టటం జరిగిందన్నారు. సామాజిక సాధికార బస్‌యాత్రను విజయవంతం చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

**మంత్రి వర్గంలోనూ, రాజ్యసభలోనూ బీసిలకు అత్యధిక ప్రాధాన్యత: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ :** రాష్ట్రంలో ఎస్,ఎస్టి,బిసి,మైనారిటి వర్గాలకు చేకూర్చిన లబ్ధిని, మంచిని వివరించేందుకే సామాజిక సాధికార బస్‌యాత్ర ద్వారా చేపట్టినట్లు శాసన మండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ తెలిపారు. బస్‌యాత్ర సందర్భంగా కొత్త



సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న వైసిపి నాయకులు

మార్కెట్ యార్డ్‌లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా మంత్రి వర్గంలో, రాజ్యసభ స్దానాలలో, శాసనమండలి స్దానాలలో అత్యధిగాకంగా బిసిలకు అవకాశాలు కల్పించి, వారందరిని అధికారంలో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిసిలకు, అవకాశాలు, అధికారాలు కల్పించారని, అదేవిధంగా వారికి మున్సిపల్ చైర్మన్‌లుగాను, మైయర్ లుగాను పదవులు ఇచ్చి వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషిచేశారని తెలిపారు. రాష్ట్రంలో ఆయా వర్గాలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చి వారందరికి కూడా అధికారంలో భాగస్వామ్యులను చేసి పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈరోజు సామాజిక సాధికర బస్‌యాత్ర ద్వారా బస్‌యాత్రలో కూడా ఆ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి వారి ద్వారానే ప్రజలకు తెలియచేసేందుకు ఈరోజు ప్రజలముందుకు వచ్చి ధైర్యంగా తెలియ చేసేందుకే సాధికార బస్‌యాత్ర చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో అగ్రవర్ణపేదలకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రిదేనని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటి వర్గాల ప్రజలు వైద్యంతో, విద్యలో, సంక్షేమంలో లబ్దిపొందడం ద్వారా వారి జీవన ప్రమాణ స్దితిగతులను మెరుగుపరుచుకున్నారని ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా వైసిపినుండి పోటీచేస్తున్న మల్లెల రాజేష్ నాయుడికి ప్రజలు సంపూర్ణమద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

### అసమానతలు పోవాలంటే మరోసారి వైఎస్సార్సీ ప్రభుత్వం రావాలి: విజయసాయిరెడ్డి

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర చారిత్రాత్మకమైందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. చిలకలూరిపేటలో ఆయన మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీలు మర్రిరాజశేఖర్, కుంభ రవిబాబుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.. సమాజంలో అసమానతలు పోవాలంటే మరోసారి వైకాపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు చేసిన ద్రోహంక్షమించరానిదన్న ఆయన ఆ పార్టీ చరిత్ర పుటల్లో చేరిపోయిందన్నారు. దానికి ఎపిలో భవిష్యత లేదని తెలిపారు. ఎపిని విభజన చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి తరమే కాదు, రాబోయే తరం కూడా క్షమించదని విజయసాయిరెడ్డి అన్నారు.



సోమవారం కడపలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వై.ఎస్. షర్మిల

# ఏం చేస్తారో చేసుకోండి

### నాకు పదవీ కాంక్ష లేదు
### అదే ఉంటే మా తండ్రి హయాంలోనే పొందేదాన్ని
### గతాన్ని మరిచి వైసీపీ నేతల ఆరోపణలు
### ప్రత్యేక హోదా సాధించే వరకు పోరాటం ఆగదు
### కడపలో వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

**కడప వైద్యవిభాగం, జనవరి 29 ప్రభాతవార్త:** వైఎస్ అంటే మాట మీద నిలబడే నాయకుడు, మడమ తిప్పని నాయకుడు.. ఇచ్చిన మాట కోసం, నమ్మిన వారి కోసం ఎంతవరకైనా వెళ్లే నాయకుడు వైఎస్ఆర్. నేను ఆయన బిడ్డను. నేను ఆయన రక్తమే. మాట తప్పను, పోరాటం ఆపను. ఇది నా పుట్టినిల్లు. ఇక్కడి నుంచే చెబుతున్నా ఏం చేస్తారో చేసుకోండి, ఏం పీక్కుంటారో పీక్కోండి అన్నింటికీ నేను రడీ అంటూ వైసీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా ఘటు గా పరుష పదజాలతో విమర్శించారు. కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాలను పట్టించుకోని జగనన్న వారసుడు ఎలా అవుతారు, వాస్తవాలు చెబితే నాపై ముప్పేట దాడి చేస్తున్నారు. నా సొంత వాళ్లు అనుకొని 3200 కి.మీ పాదయాత్ర చేశా. నా బిడ్డలను ఇంటిని పక్కన పెట్టి వైసీపీని నా భుజాల మీద మోశాను ఇదే వైసీపీ ఇప్పుడు నా మీద దాడి చేస్తోంది. రోజుకో విధంగా జోకర్‌ను తెప్పించి మాట్లాడడం దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. వైసీపీ నేతలు గతాన్ని మరిచి మాట్లాడడం సరికాదన్నారు. నాకు పదవీ కాంక్ష ఉంటే నా తండ్రి హయాంలోనే పదవి పొందేదాన్ని. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని కావాలి. ఇవన్నీ కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి. ఇది మనందరి బాధ్యత. ప్రతి కార్యకర్త ఒక సైనికుడివలే ఎన్నికల్లో పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

# రానున్న ఎన్నికల్లో ఆ మూడు నియోజకవర్గాలు కైవసం చేసుకుంటాం

## ఫిబ్రవరి రెండవ వారంలో అనంతపురంలో సిద్ధం సభ: మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకమైన రాయలసీమలో 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ కోల్పోయిన మూడు నియోజకవర్గాలను జరగనున్న ఎన్నికల్లో కైవసం చేసుకోనున్నామని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన ఆ మూడు నియోజకవర్గాల్లో ఇప్పటికే వైసిపి పట్టుసాధించిందని, ఎన్నికల సమయంలో పూర్తిగా వైసిపి చేజిక్కించుకుంటుందని జోస్యం చెప్పారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు అధికార వైసిపి కార్యాచరణ రూపొందించుకుని, అందుకు తగ్గట్లు వ్యూహంతో ముందుకు వెళుతున్నామన్నారు. వైసిపి నేతలు ఎన్నికలకు సిద్ధం" అనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రూపొందించిన సమరశంఖారావం రానున్న ఫిబ్రవరి రెండవ వారంలో అనంతపురంలో నిర్వహించనున్నామన్నారు. సోమవారం



తిరుపతిలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, ఉపముఖ్యమంత్రి అంజద్‌భాషా, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఉషాశ్రీచరణ్,రాయలసీమలోని 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛారిజలతో కలసి అనంతపురం సభకు ముద్రించిన సిద్దం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ రానున్ననెలలో రెండవవారంలో అనంతపురంసిద్ధం సభకు 5 లక్షలమంది పైగా జనసమీకరణ చేసి విజయవంతంగా సభ నిర్వహించేలా వ్యూహం సిద్దం చేశామన్నారు. రాయలసీమలో ప్రజలు జరిగిన మంచిని, అభివృద్దిని మరచిపోలేదని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఇంటినుండి కూడా ఫ్యాన్‌కు ఓటువేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు ఈ ఎన్నికలు ప్రజలు మంచి తీర్పునిస్తారన్నారు. ప్రతి ఇన్‌ఛార్జి కూడా తమతమ నియోజకవర్గంలో జగన్ చేసిన మంచి పనులు గురించి విస్తృతంగా ప్రచారం చేసి ఓటుబ్యాంకును కాపాడుకోవాలన్నారు. పనితీరు సరిగా లేని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల మార్పు తప్పదని, అలా అని ప్రజల నాడిపట్టుకోలేని నేతలకు మళ్ళీ టిక్కెట్లు రావన్నారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం ఏంటో ఆ ప్రాంత ప్రజలకు తెలుసునని, తానేంటో జిల్లాప్రజలకు తెలుసన్నారు.

పసలేని ఆరోపణలు పట్టించుకోనని, నేనేంటో జనంకు తెలిస్తే చాలన్నారు. ఆదిమూలం చేసిన విమర్శలు, ఆరోపణలపై ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై సమీక్షించారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాలే లక్ష్యం

### విఐపిలకు మధ్యాహ్నం 2 గంటల అనంతరం దర్శనం, బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ప్రసాదం కౌంటర్ల సమయం పెంపు: ట్రస్టు బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు



దుర్గమ్మ ఆలయ ట్రస్టుబోర్డు సమావేశ దృశ్యం



బంగారు గాజులందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పనకు ట్రస్టు బోర్డు తీర్మానించింది. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ట్రస్టుబోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు పలు సౌకర్యాలందించేలా తీర్మానాలను ఆమోదించి వాటిని మీడియాకు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు సంయుక్తంగా మాట్లాడుతూ మధ్యాహ్నం సమయంలో శ్రీ అమ్మవారికి నైవేద్యాలు సమర్పణ సమయంలో భక్తుల సంఖ్య పెద్దఎత్తున వుంటున్నందున ఆ సమాయానికి వచ్చే విఐపిలకు మధ్యాహ్నం 2 గంటల తరువాత మాత్రమే దర్శనం వుండేలా చర్యలు తీసుంటామన్నారు. ఈ విషయాన్ని విఐపిలు దేవస్థానానికి సహకరించాలని కోరారు. అలాగే బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో వున్న ప్రసాదం కౌంటర్లు ఇకపై నిరంతరాయం కొనసాగి భక్తులకు ప్రసాదాలందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇకపై ఈ కౌంటర్లను 2 షిఫ్టుల పద్దతిలో పనిచేయిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో మైకు ప్రచారం కేంద్రం వద్ద ప్రసాదం కౌంటర్లు, ఘాట్‌రోడ్డు టోల్‌గేట్ వద్ద వాహన పూజలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు, దుర్గాఘాట్లో వాష్‌రూంస్, స్త్రీలు బట్టలు మార్చుకోడానికి ఏర్పాట్లు, ఘాట్‌రోడ్డుకు చిన్నపాటి మరమత్తులు చేపట్టాడానికి నిర్ణయించామన్నారు. దసరా, భవానీ దీక్షల కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సహకరించిన వారందరికి ఈ సంద ర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామ న్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సూచనలు, సలహాలు, ఫిర్యాదులను ఇఒ, చైర్మన్‌లను కలిసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

**దుర్గమ్మకు బంగారుగాజులు విరాళం:** దుర్గమ్మకు తాడేపల్లిగూడెంకు చెందిన నాగ రాకేష్ కుటుంబ సభ్యులు 19.5 గ్రాముల బంగారు గాజులను సోమవారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఘనంగా వినాయకునికి పూజలు :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న వినాయకుడికి పండితులు వేదమంత్రాలతో సోమవారం ప్రత్యేక అర్చనలను నిర్వహించారు. అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

**31న చుండూరువెంకటరెడ్డి వర్ధంతి వేడుకలు:** ఈ నెల 31న చుండూరు వెంకట రెడ్డి చారిటీస్ వ్యవస్థాపకులు చుండూరు వెంకటరెడ్డి వర్ధంతి వేడుకలను వన్‌టౌన్‌లోని సివిరెడ్డి చారిటీస్ ప్రాంగణంలో నిర్వహిస్తామని ఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా పేదవిద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు, మహి ళలకు వస్త్రాల బహుకరణ, అన్నదానం నిర్వహి స్తామన్నారు. భక్తులు దుర్గమ్మను దర్శిం చుకుని హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కిస్తామని ఇఒ తెలిపారు.

# శివబాలకృష్ణ 'అక్రమలీల'లెన్నో!

### ఎసిబికి క్యూ కడుతున్న బాధితులు
### రూ.400 కోట్ల ఆస్తులకు అనుమతులు ఇచ్చాడని ఫిర్యాదు
### హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించినట్లు బాధితుల ఆరోపణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ లీలలు మరిన్ని వెలుగు చూడసాగాయి. శివబాలకృ ష్ణ గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి అతని బాధితులు పలువురు సోమవారం నాడు ఎసిబి డిజి సి.వి ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండి ఎతో పాటు రెరాలోనూ ఉన్నతస్థానంలో వుండడంతో అతని అక్రమాలకు అంతే లేకుండా పోయిందని బాధితులు తమ ఫిర్యాదులో వెల్లడించారు. 400 కోట్ల రూపాయ ల విలువచేసే ఆస్తులకు అడ్డగోలుగా శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని, ఇందులో 90 శాతం వరకు అడ్డగోలుగా ఇచ్చినవని వారు ఆరోపించారు. శివార్లలోని పుప్పా ల్‌గూడలో ఒక ప్రాంతంలో 33 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చాడని, ఈ విషయంలో స్థానికుల అభ్యంతరాలను శివబాలకృష్ణ ఎంతమాత్రం ప ట్టించుకోలేదని బాధితులు తెలిపారు. పుప్పాల్‌గూడ ప్రాంతంలో 33 అంతస్తుల భవనం నిర్మాణానికి ఎంచుకున్న స్థలం తక్కువగా వుండగా ఎక్కువ చూపుతూ అనుమ తులు పొందారని, ఇది కేవలం శివబాలకృష్ణ లంచాలు మేయడం వల్లే సాధ్యమయ్యిందని వారు ఆరోపించారు. ఒక్క పుప్పాల్‌గూడయే కాకుండా శివార్లలో అనేకచోట్ల త గినంత స్థలాలు లేకున్నా నిబంధనలకు విరుద్దంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించేందుకు బిల్డర్లకు శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని బాధితులు ఆరోపించా రు. ఈ విషయంలో నిబంధనలను అనేకచోట్ల తన ఇష్టానుసారం మార్చాడని, ఆఖరుకు హైకోర్టును కూడా శివబాలకృష్ణ తప్పుదోవ పట్టించాడని వారు ఆరోపించారు. ఈ విషయమై తమ వద్ద వున్న ఆధారాలను బాధితులు ఎసిబి డిజిపి సమర్పించారు. శివబాలకృష్ణ అక్రమంగా ఆస్తులు సంపాదించిన మాట వాస్తవమేనని, అయితే ఇత నికి కొందరు నేతలతో పాటు ఇంకొందరు బడా అధికారులు సహకరించి వుంటారని, వారిపైనా చర్యలు తీసుకోవాలని బాధితులు ఎసిబి డిజిని కోరారు. అక్రమాస్తులకు సంబంధించి శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అతని అక్రమాలకు సంబంధించి అన్ని విషయాలు బయటపడతాయని వారు వెల్లడించారు.

**శివబాలకృష్ణ బినామీలు, అతనికి సహకరించిన అధికారులు, నేతల వివరాలు సేకరిస్తున్న ఎసిబి**

ఇదిలా ఉండగా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణకు హెచ్‌ఎండిఎలో సహకరించిన పై అధికారులు ఎవరు...? వీరితో పాటు వెన్నుదన్నుగా వున్న రాజకీ య నేతలు ఎవరు...? అనే విషయాలపై ఎసిబి అధికారులు ఆరా తీయసాగారు. హెచ్‌ఎండిఎలో డైరక్టర్ స్థాయిలో వున్న అధికారి వంద కోట్ల రూపాయలకు పైగా అ క్రమాస్తులు సంపాదించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని, అతనికి కొందరు ఉన్నతాధికారులు సహకరించి వుంటారని, ఇదే సమయంలో మరికొందరు బలమైన నేతలు వెన్నుదన్నుగా నిలిచి వుంటారని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. వీరందరి సహకారంతోనే శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎతో పాటు రెరాలో కీలక పదవుల్లో సుధీ ర్ఘకాలం పాటు కొనసాగగలిగాడని ఎసిబి అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో శివబాలకృష్ణ అక్రమాలలో ఎవరి వాట ఎంత...? అనేది తేల్చాలని ఎసిబి అధికా రులు భావిస్తున్నారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎ డైరక్టర్‌గా రెరా కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆమోదం లభించిన ఫైళ్లపై విచారణ చేయాలని ఎసిబి అధికారులు ఇప్పటికే నిర్ణయించం తెలిసిందే. వందల కోట్ల రూపాయలకు సంబంధించిన వేలాది ఫైళ్ల ఇందులో వుండడం ఎసిబి అధికారులను ఆశ్చర్య పరిచింది. ఈ ఫైళ్ల ఆమోద ం పొందడం వెనుక వున్న పెద్దల హస్తం ఎవరిది...? అనే దానిపై ఎసిబి తాజాగా దృష్టి సారించింది.


SMFG INDIA CREDIT COMPANY LIMITED
(formerly Fullerton India Credit Company Limited)
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.

డిమాండ్ నోటీసు

...పరిధిలోని పాయకాపురం, రాధానగర్‌లో ఉన్న ASST నం.1073072405, బ్లాక్ నం.82, MPL వార్డ్ నం.57, పాత ASST నం.158021, ఇం.నం.77-82-1, ప్లాట్ నం.2102, 2103, బ్లాక్ నం.82, RS నం.6P, 8P, 10P, 11P, 12P, 45P, 46P, 48P, 81Pలో 2 ఐటమ్‌లతో కలిగి, 144 చ.గజాలు లేదా 120.60 చ.మీటర్లు విస్తీర్ణంలో నిర్మించబడిన R.C.C. భవనం ఆ ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: ఐటమ్ నం.1: 26.08.2019 తేది రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం.9905/2019 ద్వారా శ్రీమతి అల్లు నాగలక్ష్మికి చెందిన ప్లాట్, నం.2103 కలిగిన 72.0 చ.గజాల యొక్క విస్తీర్ణం, తూర్పు: మునిసిపల్ రోడ్, పడమర: ప్లాట్ నం.2118, ఉత్తరం: ప్లాట్ నం.2102 (ఐటమ్ నం.2), దక్షిణం: ప్లాట్ నం.2104, ఐటమ్ నం.2: 26.08.2019 తేది రిజిస్టర్ గిఫ్ట్ డీడ్ నం.9905/2019 ద్వారా శ్రీమతి అల్లు నాగలక్ష్మికి చెందిన 2102 నం. కలిగిన ప్లాట్ 72.0 చ.గజాల యొక్క విస్తీర్ణం, తూర్పు: మునిసిపల్ రోడ్, పడమర: ప్లాట్ నం.2119, ఉత్తరం: ప్లాట్ నం.2101, దక్షిణం: ప్లాట్ నం.2103 (ఐటమ్ నం.1).

రుణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించునది ఏమనగా డిమాండ్ నోటీస్(లు) అనుసరించి అందులో పేర్కొనబడిన దానిలోని డిమాండ్ మొత్తాన్ని, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ధర మరియు ఖర్చులు చెల్లింపు యొక్క రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలసినదిగా తెలుపడమైనది. ...

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, విజయవాడ, తేది: 30.01.2024 సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)



HeroFinCorp.
హీరో ఫిన్ కార్ప్ లిమిటెడ్
CIN : U74899DL1991PLC046774
రిజిస్టర్డ్ కార్యాలయం: 34, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
ఫోన్: 011-49487150 ఫ్యాక్స్: 011-49487150 ఇమెయిల్: litigation@herofincorp.com
వెబ్‌సైట్ : www.herofincorp.com

అనుబంధం IV-A" (నిబంధన 8(6) ఏర్పాటు చూడండి) స్థిరాస్తి విక్రయానికి విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002 యొక్క, నిబంధన 8(6) ఏర్పాటుతో చదువబడే నిబంధనల ప్రకారం స్థిరాస్తి యొక్క విక్రయానికి విక్రయ ప్రకటన ఇ-వేలం

| రుణ గ్రహీత (లు) పేరు/ హామీదారులు (లు)/చిరునామాలతో | కవర్డ్ చార్జ్‌డ్ సెక్యూరిటీ యొక్క చిరునామా వేలం క్రింద |
| --- | --- |
| 1. M/s. బాలాజీ పేపర్ ట్రేడర్స్ (రుణగ్రహీత), దాని యజమాని శ్రీమతి రాణి దరిశి ద్వారా ... | NTS No. 787, # 29-26-25 జగడం వారి వీధి, ... |

| రిజర్వ్ ధర (RP) | ధరావతు మొత్తం | ఇంక్రిమెంటల్ మొత్తం |
| --- | --- | --- |
| రూ.1,55,00,000/- | రూ.15,50,000/- | రూ.1,00,000/- |

తేది : 30.01.2024, ప్రదేశం : విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# మెగాస్టార్‌ను కలిసిన కెఎస్‌భరత్




**హైదరాబాద్:** టాలివుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్‌క్రికెటర్ కెఎస్‌భరత్‌మర్యాదపూర్వకంగా కలిసాడు. ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌నేపథ్యంలో హైదరాబాద్‌లోనే ఉన్న కెఎస్‌భరత్ చిరంజీవి నివాసానికి వెళ్లాడు. అరంగటపాటు గడిపాడు. ఈసందర్భంగా తన టెస్ట్ జెర్సీని మెగాస్టార్ చిరంజీవికి బహుమతిగా ఇచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికి నామినేట్ అయిన నేపథ్యంలో ఆయన ఇంటికి సందర్శకుల తాకిడిపెరిగింది. సినీరాజకీయ ప్రముఖులతోపాటు క్రికెటర్లు కూడా ఆయన్ను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మెగాస్టార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చాలారోజులుగా తన అభిమాన హీరో చిరంజీవి కలవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ టెస్ట్ నాలుగురోజుల్లోనే ముగియడంతో ఐదోరోజు కెఎస్‌భరత్‌కు వీలుచిక్కడంతో చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు.

# రెండో టెస్టుకు రాహుల్, జడేజాలు దూరం!




**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తోరెండో టెస్ట్‌కనఉ ముందు టీమిండియాకు బిగ్‌షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, స్టార్ బానయటర్ కెఎల్‌రాహుల్‌లు గాయాలతో జట్టుకు దూరం అయ్యారు. తొడ కండరాల గాయంతో రవీంద్రజడేజా, కుడితొడ నొప్పితో కెఎల్‌రాహుల్‌లు రెండో టెస్టుకు దూరం అయ్యారని బిసిసిఐ వెల్లడించింది. ఇద్దరినీ బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఇద్దరి స్థానాల్లో అజిత్ అగార్కర్ సారథ్యంలోని మెన్స్ సెలక్షన్‌కమిటీసర్ఫరాజ్‌ఖాన్, సౌరభ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను ఎంపికచేసింది. ప్రస్తుతం సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్ భారత్ ఏ జట్టు తరఫున ఇంగ్లండ్ ఏజట్టుతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నారు. భారత జట్టుకు ఎంపికయిన ఆవేశ్‌ఖాన్ ప్రస్తుతం రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఆతని సేవలు అవసరం అయితే భారత్‌జట్టులో చేరతాడు. జట్టులోకి వచ్చినా తుదిజట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశం లేదు. ఆతడికి రజత్‌పటీదార్‌తో పోటీ ఉంది. వాషింగ్టన్‌సుందర్ రీఎంట్రీతో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే అవుతుంది. వైజాగ్ వేదికగా శుక్రవారం రెరండో టెస్టుప్రారంభం అవుతుంది. రెండో టెస్టుకు భారత్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ధృవ్‌జురైల్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఉంటారు.

# భారత్ డేవిస్‌కప్ జట్టుకు పాక్ వీసాలు!

**న్యూఢిల్లీ:** భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాకిస్థాన్ వీసాలు జారీచేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం రోహిత్‌రాజ్‌పాల్ బృందానికి వీసాలు మంజూరుచేసింది. 60 ఏళ్ల తర్వాత టీమిండియా ఇపుడు దాయాది గడ్డపై అడుగుపెడుతోంది. ఫిబ్రవరిలో డేవిస్‌కప్ వరల్డ్‌గ్రూప్ ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కువెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్లమధ్య ఫిబ్రవరి 3,4 తేదీల్లో డేవిస్‌కప్ టైమ్యాచ్‌జరుగుతుంది. తొలిసారిగా 1964లో పాక్‌కు భారత్‌జట్టు వెళ్లింది. లాహోర్‌లోజరిగిన ఆమ్యాచ్‌లో భారత్4-0తో పాక్‌ను చిత్తుచేసింది. 2019లో కజకిస్తాన్ వేదికగా దాయాదులు తలపడిన టైమ్యాచ్‌లోఁనూ భారత్ 4-0తో విజేతగా నరిలిచింది. దాంతో 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టైమ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ను భారత్ అధికారులు కోరారు. ఐటిఎఫ్ అధికారులు అంగీకరించలేదు. ఈసారి భారత్‌ఝట్టు టైమ్యాచ్‌కోసం పాక్‌కువెళ్లాల్సి వచినచంది. ఈసారి స్టార్‌ప్లేయర్ రోహన్ బోపన్న పాక్‌కు వెళ్లడంలేదు. టీమ్‌లో రోహిత్‌రాజ్‌పాల్, యుకీ బ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్.శ్రీరాం బాలాజీ, సాకేత్‌మైనేని, నికీ కలాఇయండాపూనచ, దిగ్విజయ్ ఎస్టీ ప్రజ్వల్‌దేవ్‌లు ఉంటారు.

# తనపై దాఖలైన పరువునష్టం కేసు కొట్టివేయాలని ధోనీ పిటిషన్

**న్యూఢిల్లీ:** తనపై మాజీ బిజినెస్ భాగస్వాములు దాఖలుచేసిన పరువునష్టం దావాను కొట్టివేయాలని, విచారణ అర్హత లేదని ఢిల్లీ హైకోర్టుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ నివేదించాడు. మాజీ భాగస్వాములు మిహిర్ దివాకర్, ఆతడి భార్య సౌమ్యాదాస్ హైకోర్టులో ఈపిటిషన్ దాఖలుచేసినసంగతి తెలిసిందే. తమ పరువుకు




భంగం వాటిల్లేందుకు కారణమైన ధోనీతోపాటు కొన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు మీడియా సంస్థలపై నష్టపరిహారంతోపాటు ఎలాంటి కథనాలు ప్రచురించకుండా నిరోధించాలని పిటిషన్‌లోకోరారు. దీనితో ధోనీ తరఫున ప్రతినిధులు హైకోర్టుకు హాజరయ్యారు. తాము రాంచీ కోర్టులో వారిపై పిటిషన్ దాఖలుచేసిన తర్వాతనే ధోనీపై వారు పరువునష్టం దావా వేసారు.

తమకు ఎలాంటి నోటీసులు డాక్యుమెం ట్లు అందలేదని, హైకోర్టురిజిస్ట్రీద్వారానే కేసునమోద యినట్లు తెలిసిందన్నారు. వారి వాదనలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు మూడురోజుల్లో ధోనీ న్యాయవాదులకు పిటిషన్ దారుల తరఫున న్యాయవాది డాక్యుమెంట్లు అందించాలని ఆదేశించింది. ఈదశలో ధోనీతోపాటు మీడియా సంస్థలు పలు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వ్యతిరేకంగా ఎలాంటిమధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు వెల్లడించింది.

అయితే పిటిషన్‌దారుల పరువుకు నష్టం కలిగించేలా కంటెంట్‌ను పోస్టుచేయకుండా ఆ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశిస్తామని తెలిపింది. తర్వాత విచారణను ఏప్రిల్ 3కు వాయిదావేసింది.



# పేసర్ బుమ్రాకు ఐసిసి మందలింపు

**హైదరాబాద్:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను ఐసిసి మందలించింది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లోజరిగిన తొలిటెస్టులో బుమ్రా ఐసిసి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఆతడినిమందలించడంతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించింది. తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా సహనం కోల్పోయాడు. బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఓలీపోప్‌ను ఔట్‌చేసేందుకు తీవ్రంగాయత్నించాడు. ఈ క్రమంలోనే కాసనత సహనం కోల్పోయిన బుమ్రా ఓలీపోప్ పరుగుతీసే సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డువెళ్లాడు. దాంతో ఇద్దరూ ఒకరినొకరు ఢీకొన్నారు. ఈ ఘటనలో బుమ్రాదే తప్పిదంగా భావించిన అంపైర్లు మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసారు. ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 రూల్‌ప్రకారంబుమ్రా తప్పుచేసాడని భావించిన రిఫరీ ఆతనిపై చర్యలు తీసుకున్నాడు. బుమ్రా కూడా తన తప్పును అంగీకరించడంతో మందలింపుతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించి వదిలేసాడు. రెండేళ్లకాలంలో నాలుగు డీమెరిట్‌పాయింట్స్‌వస్తే ఒక టెస్టు లేదా రెండుపరిమిత ఓవర్ల మానయచ్ ఆడకుండా నిషేధిస్తారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆరువికెట్లు తీసాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై అద్భుత బౌలింగ్‌తో చెలరేగాడు. ఓలిపోప్‌ను 196 పరుగులవదనద ఔట్‌చేసి ఔరా అనిపించాడు. అయినా కూడా భారత్‌కు ఈమ్యాచ్‌లో ఓటమి తప్పలేదు.




# ఐపిఎల్ 17 సీజన్‌కోసం పంత్ రెడీ!

**బెంగళూరు:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇస్తానని చెపతున్నాడు. కెరీర్‌లో రాకెట్‌గా దూసుకెళుతున్న సమయంలో కారు యాక్సిడెంట్ జీవితాన్ని తల్లకిందులుచేసింది. రెండేళ్లక్రితం నాటి యాక్సిడెంట్‌ను గుర్తుచేసుకున్న పంత్ ప్రపంచంలో నా కథ ముగిసిందని జీవితంలో మొదటిసారి అనిపించిందని, నేను ఎంతో అదృష్టవంతుడిని అని ఎంతోపెద్దప్రమాదంనుంచి బతికి బయటపడ్డానని అన్నాడు. ఏదో శక్తితనను కాపాడిందని, కోలుకునేందుకు 16నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లుచెప్పారన్నాడు. రెండోజీవితం లభించినందుకు లక్కీగా ఫీలవుతున్నానన్నాడు.

ప్రమాదం జరిగిన తర్వాతనుంచి పంత్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లి శిక్షణపొందుతున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కష్టమైన వ్యాయామాలుచేసి తక్కువ సమయంలోనే ఫిట్‌గా మారాడు. ప్రస్తుతం బ్యాటింగ్‌ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్న పంత్ ఐపిఎల్ 17వ సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

# మళ్లీ పెరుగుతున్న క్రూడ్ ధరలు..

**న్యూఢిల్లీ, జనవరి 29:** ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజులుగా రేట్లలో పెరుగుదల కొనసాగుతూనే ఉంది. మూడు రోజుల కిందట అమాంతం క్రూడాయిల్ ధరలు 3శాతం మేర పెరిగిన విషయం విదితమే. అయితే దీనికి కొనసాగింపుగా సోమవారం కూడా చమురు ధరలు అంతర్జాతీయంగా ఒక శాతం మేర పెరుగుదలను నమోదుచేశాయి. ప్రధానంగా అమెరికా ఎకానమీ బలం పుంజుకోవడం, ఎర్ర సముద్రంలో పెరుగుతున్న దాడుల వల్ల ఉద్రిక్తతలు, రష్యాలోని ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి వంటి అనేక కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ క్రూడ్ చమురు రేటు 83 డాలర్ల నుంచి 84.38 డాలర్లకు పెరిగింది. ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎర్ర సముద్ర మార్గంలో హౌతీలు చేస్తున్న క్షిపణి దాడి మెర్చ్




నౌకలను వెనక్కి వెళ్లేలా చేస్తున్నాయని కొన్ని కథనాలు వెల్లడించాయి. ఇది ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణాలతో రానున్న కాలంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వీటికి తోడు చమురు ఉత్పత్తి సమైక్య ఒపెక్ తన చమురు మార్కెట్ వాటాను గత కొన్ని రోజులుగా కోల్పోతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలను పెంచే క్రమంలో కొన్ని నెలలుగా ఉత్పత్తిని తగ్గిస్తూ ముందుకు సాగడం దీనికికారణంగా నిలుస్తోంది. అలాగే నాలుగో త్రైమాసికంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి పుంజుకోవడం, చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగిగాడిలోకి రావడంవల్ల వినియోగం పెరగడం ధరల పెరుగుదలను ప్రేరేపిస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** గత వారం డీలా పడిన దేశీయ మార్కెట్లు, ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 1240.90 పాయింట్లు పెరిగి 71,941.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 385 పాయింట్లు పెరిగి 21,737.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.83.14గా ఉంది. ఐటిసి, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కీలక భూమిక పోషించింది. సోమవారం ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీ షేర్లు దాదాపు 7శాతం మేర పుంజుకున్నాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా రూ.19.56 లక్షల కోట్లు దాటింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో రిలయన్స్ షేరు 4.8శాతం వాటాను పెంచుకునేందుకు ఎల్ఐసికి ఆర్‌బిఐ అనుమతిచ్చిందన్న వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ నింపాయి. దీంతో ఇంట్రాడేలో బ్యాంకు షేర్లు రెండు శాతం మేర లాభపడ్డాయి. ఇదీ సూచీలు రాణించడానికి కారణమైంది. మార్కెట్లకు ఊతమిచ్చేలా చైనా చేపట్టిన చర్యల రణంగా చాలా వరకు ఆసియా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మరోవైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమైంది.



# క్షీణించిన భారత్ పెట్రోలియం లాభాలు



**ముంబై, జనవరి 29:** ప్రభుత్వ రంగంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసికంలో నికరలాభాలు తగ్గిపోయాయి. అయితే మార్కెట్ నిపుణుల అంచనాలు మాత్రం దాటేసింది. కంపెనీ నికరలాభం 60.03శాతం క్షీణించింది. 3397.27 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 3270న కోట్లు మాత్రమే అంచనా వేస్తే వాటిని అధిగమించి లాభాలు ఆర్జించింది. రాబడులు 11.47శాతం పెరిగి 1,15,4984.24 కోట్లుగా వెల్లడించింది. ఇతర బిజినెస్ నిపుణులు మాత్రం 1,05,220.86 కోట్లుగా అంచనావేసారు. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 51.77శాతం పడిపోయాయి. 6226.25 కోట్లుగా ఉంది. అదే సర్వేల అంచనాలుచూస్తే 5123.23 కోట్లే ఉంది. ఇక మార్జిన్ 5.39శాతం తగ్గింది. 12.53శాతం నుంచి గణనీయంగా తగ్గింది. అదే నిపుణుల అంచనాలు మాత్రం 4.9 శాతంగా ఉన్నాయి. నికరలాభాలు 60.03శాతం క్షీణించి 33897.27 కోట్లుగా ఉన్నాయని తేలింది. మార్కెట్ అంచనాలు 3270 కోట్లే ఉన్నాయి. స్థూల రిఫైనింగ్ మార్జిన్ తొమ్మిదినెలలకుగాను బ్యారెల్‌కు 14.72 డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం ఈ మార్జిన్ బ్యారెల్‌కు 20.08 డాలర్లుగా ఉంది. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు ఇన్‌ఫ్రా సెస్ వంటి వాటి ప్రభావం ఉన్నాయి. ఇక రిఫైనరీ అమ్మకాలు 5.45శాతం పెరిగాయి. 9.86 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. మార్కెట్‌లో అమ్మకాలు కూడా త్రైమాసికం వారీగా 5.99 శాతం నుంచి 12.92 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇక ఎగుమతుల విక్రయాలు 12.5శాతం ఉండేవి కాస్తా 0.28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పడిపోయాయి. కంపెనీ షేర్లు 3.88శాతం పెరిగి 492.80 వద్ద ట్రేడ్ అయ్యాయి.


# రైట్స్ ఇష్యూతో బైజూస్ 200 మిలియన్ డాలర్ల సమీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 29:** విద్యారంగానికి చెందిన స్టార్టప్ బైజూస్ ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి 200 మిలియన్ డాలర్లను రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. నిర్వహణలో లాభదాయకత రానున్న మూడునెలల్లో సాధించి తీరుతామని సంస్థ సిఇఒ రవీంద్రన్ చెపుతున్నారు. ప్రస్తుతం సంస్థలో ఉన్న అందరు ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఈ రైట్స్ ఇష్యూ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్షణ అప్పులను క్లియర్ చేసి నిర్వహణ సామర్థ్యం మరింత పెంచుకునేందుకు ఈనిధులు వినియోగిస్తామని సిఇఒ వెల్లడించారు. యూనికార్న్‌పై బ్యాంకర్లు దివాలా చర్యలు చేపట్టిన కొద్దిరోజులకే బైజూస్ ఈ నిర్ణయం ప్రకటించింది. అంతేకాకుండా ఎలాంటి లీగల్‌కార్యాచరణ అమలయినా కూడా సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి నితిన్ గోలానీ మాట్లాడుతూ తక్కువ మార్కెట్ విలువలతోనే ఈ రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లకు మంచి లాభదాయకంగా ఉండగలదని ఆయన అన్నారు. కంపెనీ వాటాదారులు ప్రస్తుత బిజినెస్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారని, కంపెనీసంపద విలువలపై వారికి అవగాహనఉందని చెపుతున్నారు. కంపెనీ మూడు నుంచి నాలుగుబిలియన్ల విలువల మదింపు ఉన్నట్లయితే మరింతగా ఇన్వెస్టర్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా రైట్స్ ఇష్యూకు కూడా మరింత స్పందనవస్తుందని చెపుతున్నారు. ఇటీవలే బ్లాక్ రాక్ సంస్థ ఈ ఎడ్‌టెక్ కంపెనీ మార్కెట్ విలువలు వందకోట్లడాలర్లుగా అంచనా వేసింది. ఒకప్పుడు 22 బిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ విలువలు ఒక్కసారిగా పడిపోయాయి. డచ్‌వెంచర్ కేపిటల్‌ప్రోసస్ బైజూస్‌విలువలను మూడు బిలియన్లకంటే ఎక్కువఉండవని అంచనా వేసింది.




# వ్యూహాత్మకంగా కొనసాగుతున్న పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు

**ముంబై, జనవరి 29:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు క్రమంగా భారతీయ మార్కెట్లకు దూరమవుతున్నారు. మార్కెట్ల గందరగోళం కొనసాగుతున్న వేళ విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ బాండ్ ఈల్డ్ పెరగడం వల్ల జనవరి నెలలో ఇప్పటి వరకు రూ.24,700 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విత్‌డ్రా చేశారు. అయితే వారు ప్రస్తుతం డెట్ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. సమీక్షలో ఉన్న కాలంలో డెట్ మార్కెట్లో రూ.17,120 కోట్లను నింపారని డిపాజిటరీలతో డేటా వెల్లడించింది. జనవరి 25 వరకు ఉన్న డేటాప్రకారం భారతీయ ఈక్విటీలలో రూ.24,734 కోట్ల నికర పెట్టుబడి పెట్టారు. దీనికి ముందు ఎఫ్‌పిఐలు మొత్తం డిసెంబరులో రూ.66,134 కోట్లు, నవంబర్‌లో రూ.9వేల కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. విపరీతంగా పెరుగు తున్న యుఎస్ బాండ్ రాబడులు క్యాష్ మార్కెట్లో ఇటీవల అమ్మకాలను ప్రేరేపించిందని కూడా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో 5శాతం నుంచి 3.8 శాతానికి పడిపోవడం వచ్చిన ర్యాలీకి తాజాగా 4.18 శాతానికి పెరిగిన రాబడులు అవరోధంగా మారింది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ముందు విదేశీ ఇన్వెస్టర్లు వడ్డీ రేట్ల దృష్టాంతంపై అనిశ్చితిపై క్లారిటీ కోసం వేచిచూసే ధోరణిని కొనసాగిస్తున్నారు. 2024 ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీ మార్కెట్లు ఆల్‌టైమ్ హై లెవెల్స్‌ను తాకినందున లాభాలను బుక్ చేసుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. డిసెంబర్‌లో డెట్ మార్కెట్‌లో రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ.14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల నికర పెట్టుబడులను ఎఫ్‌పిఐలు చేశాయని గణాంకాలు వెల్లడించాయి.



# వాణిజ్యం

## చైనా స్టాక్ మార్కెట్ నిబంధనలు మరింత కఠినం

**షాంఘై, జనవరి 29:** స్టాక్ మార్కెట్ నిబంధనలను చైనా మరింత కఠినతరం చేసింది. వరుస అమ్మకాల ఒత్తిడికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. మూడేళ్ల క్రితం నమోదైన జీవనకాల గరిష్టాల నుంచి చైనా, హాంకాంగ్ మార్కెట్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైన నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. కొత్త నిబంధనల్లో భాగంగా షార్ట్ సెల్లింగ్‌పై 'చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ (సిఎస్‌ఆర్‌సి)' పరిమితులు విధించింది. ఇవి సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. 'రెస్ట్రిక్టెడ్ స్టాక్స్'ను అప్పుగా ఇవ్వడాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎస్‌ఆర్‌సి ప్రకటించింది. దీనిపై మరిన్ని పరిమితులను మార్చి 18న వెల్లడిస్తామని తెలిపింది. షేర్ల ధరల్లో స్థిరత్వం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని గతవారం ప్రీమియర్ లీ కియాంగ్ ఆదేశించిన నేపథ్యంలోనే తాజా ప్రకటన వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడుదుడుకులు




ఎదుర్కొంటోంది. వృద్ధి రేటు దీర్ఘకాలం పాటు నెమ్మదించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఆ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థిరాస్తి రంగంలో ఇప్పుడు తీవ్రగడ్డు పరిస్థితుల్లో ఉంది. ఇదే ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా కలవరపరుస్తోంది. దీంతో ఆందోళనకు గురవుతున్న స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగుతున్నారు. ఇటీవల వెలువడ్డ పలు గణాంకాలు చైనా ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినట్లు సూచిస్తున్నాయి. 2023లోవృద్ధిరేటు ఐదు శాతంగా నమోదైంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇదిఎక్కువే. అయితే కరోనా మహమ్మారి మునుపటితో పోలిస్తే మాత్రం బాగా నెమ్మదించింది. మరోవైపు ఆ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎగుమతులు గత యేడాది భారీగా కుంగాయి. నిరుద్యోగం రికార్డు గరిష్టాలకు చేరింది. స్థానిక ప్రభుత్వాల అప్పులు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతి బిల్లు 24.4 బిలియన్ డాలర్ల నుంచి 30.7 బిలియన్ డాలర్లకు చేరినట్లు జిటిఆర్ఐ తెలిపింది. దేశీయతయారీ కేంద్రాల్లో దిగుమతి చేసుకున్న పరికరాలను అధికంగా ఉపయోగించడమే దీనికి కారణమని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14